తరగతి

10

# స్వయం-వికాసం మరియు కళారసాస్వాదన

# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్-2116/(ప్ర.క్ర.43/16) ఎస్‌డి-4 తేదీ 25.4.2016 ప్రకారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 29.12.2017 రోజు సమావేశంలో ఈ పాఠ్య పుస్తకమును 2018-19 విద్యాసంవత్సరం నుంచి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.



# స్వయం-వికాసం మరియు కళారసాస్వాదన



## పదవ తరగతి

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

FKAIIF

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2018
పునర్ముద్రణ : 2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.
ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకము నందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.

**స్వయం-వికాసం మరియు కళారసాస్వాదన విషయసమితి**

డా శిరీష్ సాఠే, అధ్యక్షులు
శ్రీమతి శీతల్ బాపట్, సభ్యులు
శ్రీ విద్యానిధి (ప్రసాద్) వనారసే, సభ్యులు
శ్రీమతి ఆభా భాగవత్, సభ్యులు
శ్రీమతి ప్రతిభా కదం, సభ్యులు
డా అజయ్‌కుమార్ లోళ్‌గే, సభ్యకార్యదర్శి

**ఆహ్వానితులు**

శ్రీమతి సాయ్‌లీ తామణే
శ్రీమతి పరిణీత బాలసుబ్రహ్మణ్యం
శ్రీమతి నీతా ముతాలీక్
శ్రీమతి నిషిగంధ శేజూళ్
డా శామలాతాయి వనారసే
శ్రీ ఇమ్తియాజ్ శేఖ్
శ్రీ సంజయ్ బుగ్టే
శ్రీ శివాజీ హాండే

**సంయోజకులు :** డా॥ అజయ్‌కుమార్ లోళ్‌గే
విశేషాధికారి కార్యానుభవం మరియు
ఇం. విశేషాధికారి కళ పాఠ్యపుస్తక సంస్థ, పుణె

**ముఖచిత్రం**
శ్రీమతి ఆభా భాగవత్

**చిత్రాలు, అలంకరణ**
శ్రీమతి మధుర పేండ్సే
శ్రీ భూషణ్ రాజే

**విశేష సహకారం**
పరిశోధన, అభివృద్ధి విభాగం
శ్యామ్‌చీ ఆయీ ఫౌండేషన్

**ప్రకాశకులు**
శ్రీ వివేక్ ఉత్తమ్ గోసావి
నియంత్రకులు,
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ,
ప్రభాదేవి, ముంబయి-25.

**అనువాదం / సమీక్ష** } శ్రీ మురళి రాజేశం కుందారం
శ్రీ శంకరయ్య బాలయ్య బొడ్డు

**అనువాద సంయోజకులు :** డా॥ శ్రీమతి తులసీ భారత్
విశేషాధికారిణి-తెలుగు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె

**అక్షరకూర్పు :** విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె

**నిర్మితి :** శ్రీ సచ్చితానంద ఆఫ్లే
ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ సచిన్ మెహతా, నిర్మితి అధికారి
శ్రీ నితిన్ వాణీ, సహాయ నిర్మితి అధికారి

**కాగితం :** 70 జి.ఎస్.ఎం. క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశం :** N/PB/2018-19/500

**ముద్రకులు :** M/S. S GRAPHIX INDIA PVT. LTD., THANE

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

**విద్యార్థి మిత్రులారా!**

పదవ తరగతిలోకి మీకందరికి స్వాగతం. 'స్వయం-వికాసం మరియు కళారసాస్వాదన' పాఠ్యపుస్తకాన్ని మీ చేతులకు అందిస్తున్నందులకు మిక్కిలి సంతోషంగా ఉన్నది.

ప్రపంచీకరణ యొక్క 21వ శతాబ్దంలో అవసరమైన జీవన కౌశల్యాలు స్వాయత్తం చేసుకొనుటకు మరియు మీ కరియర్ యొక్క విజయవంతమైన పురోభివృద్ధికై అవసరమైన మార్గదర్శనం మీకు ఈ విషయం ద్వారా లభిస్తుంది. భావి జీవితంలోని సవాళ్ళను మీరు సమర్థవంతగా ఎదుర్కొని నిలువగలరు. అలాగే స్వ-పరిచయం చేసుకొని సొంతంగా అవకాశాలను గుర్తించే సామర్థ్యం మీలో ఏర్పడుతుందని నమ్మకం కలుగుతుంది.

మానవ జీవితంలో కళల యొక్క ప్రాముఖ్యత అద్వితీయమైనదని మీకు తెలుసు. అలాగే కళలు మన జీవితం సమృద్ధం కావడానికి సహాయపడుతాయి. అందువలన కళారసాస్వాదన కూడా అంతే ప్రాముఖ్యత కలిగి ఉంది.

'స్వయం-వికాసం మరియు కళారసాస్వాదన' పాఠ్య పుస్తకం యొక్క మౌలిక ఉద్దేశం మీ దైనందిన జీవితానికి సంబంధించిన విషయాలతో అనుసంధానం కలిగివుంది. పుస్తకం మీకు నచ్చే చిత్రకథలతో ప్రారంభం చేయబడింది. చిత్రాల ద్వారా తర్వాతి అధ్యాయాలలో మీరు నేర్చుకోబోవు సందేశం ఇవ్వబడింది. ఈ పాఠ్యపుస్తకంలోని 'కొంచెం గమ్మత్తు చేద్దాం మరియు చర్చిద్దాం' వంటి అనేక కృత్యాల ద్వారా మీరీ విషయాన్ని నేర్చుకోబోతున్నారు. ఈ కృత్యాలన్ని మీరు తప్పకుండా చేయండి. ఈ కృత్యాలు మీ ఆలోచనాశక్తిని ప్రేరేపిస్తాయి.

పాఠ్యపుస్తకంలో అనేక చిన్న చిన్న ఆటలు పొందుపరచబడినవి. ఈ ఆటల నుండి మీరు చాలా నేర్చుకోగలుగుతారు. ఇచ్చిన ప్రాజెక్ట్, దానిని నెరవేర్చుటకు అవసరమైన కృత్యాలు మీరు స్వయంగా శ్రద్ధగా, జాగ్రత్తగా చేయండి. అలాగే అవసరమైనచోట మీ ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల మరియు తరగతిలోని సహాధ్యాయుల సహకారం తీసుకోండి. నేటి వేగవంతమైన సాంకేతిక యుగంలో కంప్యూటర్, స్మార్ట్ ఫోన్‌లు మీకు పరిచితమే. పాఠ్యపుస్తకాన్ని అభ్యసిస్తున్నపుడు సాంకేతిక సమాచార ప్రసార సాధనాలను తగిన రీతిలో ఉపయోగించండి. దీని ద్వారా మీ అధ్యయనం సులభమవుతుంది.

పాఠ్యపుస్తకాన్ని చదువుచున్నపుడు, అభ్యసిస్తున్నపుడు మరియు అర్థం చేసుకొంటున్నపుడు అందులో మీకు నచ్చిన భాగం మరియు అభ్యసిస్తున్నప్పుడు వచ్చే ఇబ్బందులు, సందేహాలు మాకు తప్పకుండా తెలియజేయండి.

మీకు మీ విద్యా పురోభివృద్ధికై హృదయపూర్వక శుభాకాంక్షలు.

(డా. సునీల్ మగర్)
సంచాలకులు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

పుణె
తేది : 18 మార్చి 2018, ఉగాది
భారతీయ సౌరమాన తేది : 27 ఫాల్గుణం 1939.

# స్వయం-వికాసం మరియు కళారసాస్వాదన సామర్థ్యాలు

**పదవతరగతి అంతమున విద్యార్థులలో కింది సామర్థ్యాలు వికసించాలని ఆశించడమైనది.**

| క్ర.సం. | పాఠ్యాంశాలు | సామర్థ్యాలు |
|---|---|---|
| 1. | నేనొక పౌరున్ని | 1) వివేచనాత్మక ఆలోచన : నిత్యజీవితంలో తన మరియు ఇతరుల ప్రవర్తనలను విశ్లేషించి, అవి ప్రజాస్వామ్య జీవన శైలి విలువలకు అనుగుణంగా ఉన్నాయా అను సూక్ష్మ పరీక్షచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>2) సహానుభూతి-సమాజంలో అస్థిత్వంలోనున్న పరస్పరావలంబనత్వపు స్పృహ, దానికనుగుణంగా ఇతర ప్రజల గురించి సహానుభూతి పెంపొందించుకొనుట.<br>3) స్వయం-నిర్వహణ-తన ప్రవర్తనలోని దోషాలను గుర్తించి వాటిని అధిగమించే దృష్టితో సరియైన ప్రణాళిక తయారుచేసుకొనే సామర్థ్యం పెంపొందించుకొనుట.<br>4) వైవిధ్య స్వీకరణ-తన చుట్టుప్రక్కలున్న ప్రజలలోని వైవిధ్యాన్ని స్వీకరించి, దానిప్రాముఖ్యతను తెలుసుకొని దానిని సమర్థించే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>5) నేతృత్వ సామర్థ్యం/నేతృత్వ లక్షణాలు – తనయింట్లోగాని లేదా పాఠశాలలో ప్రజాస్వామ్య జీవనశైలిని ప్రత్యక్షంగా అమలు చేయుటకు అవసరమైన మార్పులు తీసుకరావడానికి తగిన నేతృత్వలక్షణాలను పెంపొందించుకొనుట. |
| 2. | నేను మరియు మాధ్యమాలు-1 | 1) స్వీయజాగృతి /స్వయంబోధన – మాధ్యమాల పరిమాణం కిశోరావస్థలోని మార్పులు ఈ రెండింటి మూలంగా ఉద్భవించే సంభావ్యమైన ప్రమాదాల గురించి జ్ఞానాన్ని పెంపొందించుకొనుట.<br>2) భావోద్వేగాలను సరియైన విధంగా నిర్వహించుట-మాధ్యమాల వలన తన జీవితంపై కలిగే పరిణామాలను ఎదుర్కొనే కిశోరావస్థలో కలిగే భావనల మార్పులను సరియైన విధంగా నిర్వహించే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>3) వివేచానత్మక ఆలోచన – నిత్యజీవితంలోని నిర్ణయాలపై గల మాధ్యమాల ప్రభావాన్ని గుర్తించే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>4) దృఢమైన పాత్ర వహించే ఆత్మవిశ్వాసం-వ్యసనాలు, వాటితో సంభవించే ప్రమాదాలు, బాధ్యతారాహిత్య ప్రవర్తనను నివారించుటకు దృఢమైన పాత్రను పోషించుటకు అవసరమైన ఆత్మవిశ్వాసంను పెంపొందించుకొనుట.<br>5) సమస్యను పరిష్కరించుట – వ్యసనాలవంటి సమస్యలపై సరియైన ప్రత్యామ్నాయాలను ఎన్నుకొని సమస్యను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట. |
| 3. | నేను మరియు దృశ్యకళలు | 1) కళలనుగూర్చి జాగృతి – దృశ్యకళలోని వివిధ ప్రవాహాలను గూర్చి జాగృతిని పెంపొందించుకొనుట.<br>2) కళావిష్కరణ నిర్మాణం – వివిధ ప్రవాహాలలోనుంచి ఒకదానినుపయోగించి ఏదేని కళావిష్కరణను నిర్మించుసామర్థ్యం పెంపొందించుకొనుట.<br>3) భావవ్యక్తీకరణ-దృశ్యకళామాధ్యమం ద్వారా తన ఆలోచనలు, భావాలు, అనుభవాలు వ్యక్తం చేయగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>4) సృజనశీలత – ఏదైన భిన్నంగా, నూతన కళారకాల మాధ్యమాలనుండి నూతననిర్మాణం చేయగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>5) సౌందర్య దృష్టి నిర్మాణమగుట – ఒక కళావిష్కరణను పరిశీలించి అందులో తనను ఆకట్టుకొన్న అంశాలవర్ణన సొంతమాటలలో చేయగలుగు సామర్థ్యాన్ని పెంపొందించుకొనటు. |

| క్ర.సం. | పాఠ్యాంశాలు | సామర్థ్యాలు |
| --- | --- | --- |
| | | 6) ప్రత్యక్ష జీవితంలో ఉపయోగం –<br>1) మానవ జీవితంలో కళల ప్రాముఖ్యతను చెప్పగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>2) దృశ్యకళలో కరియర్ అవకాశాలకు సంబంధించి అవగాహనను పెంపొందించుకొనుట.<br>3) కళకు సంబంధించిన కొన్ని ఆలోచనలకు అర్థాన్ని చెప్పి నిజజీవితంలో వాటి వాస్తవికతను గురించి ఆలోచించే క్షమత పెంపొందించుకొనుట. |
| 4. | నేను మరియు మాధ్యమాలు-2 | 1) స్వీయజాగృతి/స్వయంబోధన – మాధ్యమాల మరియు సమాజ మాధ్యమాల పరిణామాలవలన ఉద్భవించే సంభావ్యమైన ప్రమాదాల గురించి అవగాహనను పెంపొందించుకొనుట.<br>2) భావోద్వేగాలను సరియైన విధంగా నిర్వహించుట-భిన్నలింగ లేదా సమలింగ వ్యక్తులపట్ల కలుగు ఆకర్షణ, భావనలను సరియైన విధంగా నిర్వహించే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>3) వివేచనాత్మక ఆలోచన – సమాజంలో స్త్రీపురుషుల స్థానం గూర్చి, పాత్రలగూర్చి భావనలను ఏర్పరచుకొనుటలో మాధ్యమాల ప్రభావాన్ని గుర్తించగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>4) దృఢమైన పాత్రవహించే ఆత్మవిశ్వాసం – లైంగిక వేధింపులను నిరోధించుటకు దృఢమైన పాత్రవహించుటకు అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొనుట.<br>5) సమస్యను పరిష్కరించుట – లైంగిక వేధింపులులాంటి సమస్యలపై సరియైన ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకొని సమస్యను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట. |
| 5. | నేను మరియు నా కరియర్ | 1) వివేచనాత్మక ఆలోచన – ప్రస్తుత కరియర్ భావనలను వాస్తవికంగా విశ్లేషించి సొంత నిర్వచనాన్ని తయారు చేసే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>2) సమస్యను పరిష్కరించుట – తన కరియర్ బాటలో వచ్చే ప్రశ్నలు, సమస్యలపై సరియైన మార్గాన్ని కనుగొనే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>3) లక్ష్యాన్ని నిర్ణయించుకొనుట – తన లక్ష్యాన్ని కచ్చితంగా నిర్ణయించుకొనే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>4) స్వీయ నిర్వహణ – తన లక్ష్యాన్ని చేరుకోవటంలోగల ఇబ్బందులను అధిగమించుటకు తనలో సరియైన మార్పులను తీసుకవచ్చే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>5) ప్రభావవంతమైన సంభాషణ – కరియర్‌కు సంబంధించి తల్లితండ్రుల ఆలోచనను తెలుసుకొనుట, తన ఆలోచనను స్పష్టంగా పదాలలో పొందుపరుచుట, ప్రభావవంతంగా తల్లిదండ్రులతో పంచుకోవడం లాంటి సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>6) నిర్ణయసామర్థ్యం – ఇచ్చిన ఏడు రంగాలలో మనకు నచ్చిన ఏదేని ఒక రంగాన్ని ఎన్నుకొనుటను, దానిని సమర్థించే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట. |
| 6. | నేను మరియు ప్రయోగాత్మక కళలు | 1) కళలగూర్చి జాగృతి/కళాబోధన – ప్రయోగాత్మక కళల యొక్క ప్రాథమిక అంశాలను గూర్చి అవగాహనను పెంపొందించుకొనుట.<br>2) ప్రదర్శన – వివిధరకాల ప్రయోగాత్మక కళలను, ప్రాథమిక అంశాలనుపయోగించి ప్రదర్శించే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>3) భావవ్యక్తీకరణ – తన ఆలోచనలు, భావనలు, అనుభవాలు, ప్రయోగాత్మక కళల ద్వారా వ్యక్తపరచగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>4) సృజనశీలత – ఏదైన ప్రయోగాత్మక కళలో స్వీయ సృజనశీలత ఆధారంగా నూతన ఆవిష్కరణ చేయగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>5) సౌందర్య దృష్టి నిర్మాణమగుట –<br>అ) ఏదైన కళావిష్కరణను పరిశీలించి అందులో తనను ఆకట్టుకొన్న అంశాలను సొంతమాటలలో వర్ణించే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట.<br>ఆ) ప్రయోగాత్మక కళల ప్రదర్శనలో అంశాలలోని వైవిధ్యాన్ని స్వీకరించి, దాని ప్రాముఖ్యతను తెలుసుకొని దానిని సమర్థించే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుట. |

## ఉపాధ్యాయుల కోసం

మిత్రులారా!

'స్వయం-వికాసం మరియు కళారసాస్వాదన' అను నూతన విషయాన్ని బోధించుట అతి ముఖ్యమైన మరియు సవాలుగా నిలిచే బాధ్యత. కాని అంతే ఆనందాన్ని పొందే బాధ్యత కూడా తమపై మోపబడుతున్నందులకు ప్రథమంగా మీకు అభినందనలు. తొమ్మిదవ తరగతిలో ఈ విషయం పరిచయంగావడం వలన దానిని బోధించే అనుభవం లభించినందువల్ల ఈ విషయాన్ని బోధించుటకు మీరు మరింత తయారైనారని మేము ఆశిస్తున్నాము.

**10 తరగతిలో అమరిక:**

1. 9వ తరగతిలో విద్యార్థులకు స్వీయ పరిచయం కలగడం, తన సామర్థ్యం, ఇష్టాయిష్టాలు, హద్దులు వీటి స్పృహ కల్గించే ఉద్దేశాన్ని ముందుంచుకొని అధ్యాయాలను రచించడం జరిగింది. 10వ తరగతిలో దీనికంటె ఒక అడుగు ముందుకెళ్ళి విద్యార్థులకు వారి చుట్టు ప్రక్కలున్న పరిస్థితులను గూర్చి, జాగృతి కలగడం, వారి చెవినిపడే సమాచారాన్ని సూక్ష్మపరీక్ష చేయడం, దానినుండి తనకోసం నిష్కర్షను వెలికి తీయగలగడం, ఒక పౌరునిగా సమాజంలో మెదలుచున్నపుడు ముఖ్యమైన విలువలు అర్థంచేసుకోవడం అలాగే కరియర్ పరంగా మరింత స్పష్టత కలుగుటకు లక్ష్యాన్ని నిర్దేశించుకోగలుగుట అను ఉద్దేశాలను కళ్ళముందుంచడమైనది.
2. ప్రతి వ్యక్తికి శారీరక, భావోద్వేగ, ఆలోచన, ప్రవర్తనకు సంబంధించిన ప్రవృత్తి ఉంటుంది. దానినిబట్టి వారు ఏదైన ఒక సామాజిక, రాజకీయ పరిస్థితులలో ఎలా ప్రవర్తిస్తారు, మాధ్యమాలద్వారా వచ్చే సంకేతాలు, సమాచారాలను ఎలా గ్రహిస్తారు, కరియర్ యొక్క ప్రస్తుత ప్రవాహాలవైపు ఎలా చూస్తారు అన్నది నిర్ణయమవుతుంది. వీటన్నిటి జాగృతి విద్యార్థులలో రావాలని కూడా ఈ పాఠ్యపుస్తకంయొక్క ముఖ్యమైన ఉద్దేశం.
3. 10వ తరగతిలో కళారసాస్వాదన యొక్క ప్రాధాన్యత కౌశల్యాలను అభివృద్ధి పరచడంపైనే గాకుండా దృష్టిని అభివృద్ధి చేయడంపై అధికంగా ఉంది. కళలలోని వివిధ ప్రవాహాలు, అంకాలు అర్థం చేసుకొనుట, కొన్ని సౌందర్యనిర్మాణం యొక్క తంత్రాలను అర్థంచేసుకొనుట కళలోని వైవిధ్యాన్ని అర్థం చేసుకొనుట, కళలనుగూర్చి ఆలోచనను అర్థంచేసుకొనుట, కళానిర్మాణ ప్రక్రియలోని అనందాన్ని అనుభవించుట, తన కల్పనాశక్తినుపయోగించి నూతన ఆవిష్కరణ చేయుట అనునవి ముఖ్యంగా అంతర్భూతంచేయబడినవి.

**ఈ విధంగా పాఠశాల జీవనం నుంచి బయటి ప్రపంచంలో అడుగు పెట్టే విద్యార్థులకు బయటి ప్రపంచంలో ఆత్మవిశ్వాసంతో జీవించుటకు సంసిద్ధులను చేసే ఉద్దేశంతో నిర్మించిన వారధిగా ఈ విషయాన్ని పరిగణించవచ్చును.**

**అధ్యయన - అధ్యాపన ప్రకియ:**

ఈ విషయాన్ని బోధించే పద్ధతి మరియు దాని నుంచి ఆశించిన పరిణామాలు ఇతర పాఠశాల విషయాల కంటె భిన్నంగా ఉండటంవలన ఈ పద్ధతిని బాగుగా అవగతం చేసుకొని ఆ పద్ధతిలో దానిని అమలు చేయడం అనివార్యం.

1. ఈ పుస్తకంలోని అన్ని ఆశయాలు రచనావాద పద్ధతిలో నేర్పించునవి కావడం వలన దానికై ఉపక్రమాలు, ప్రశ్నలు మరియు సూచనలు పుస్తకంలో ఇవ్వడం జరిగింది. ఏదేని అధ్యాయం బోధించే ముందు ఉపాధ్యాయులు దానిని పూర్తిగా అభ్యసించి అందులోని ఉపక్రమాల యొక్క ప్రణాళిక చేయడం అపేక్షితమైనది. అవసరమైనప్పుడు మాత్రమే ఉపాధ్యాయులు - విద్యార్థుల ముందు పుస్తకాన్ని తెరిచి పఠించవలయును.

2. ఈ విషయం యొక్క విజయం ఎలాంటి 'సమాచారం' నైనను విద్యార్థులకు చేరవేయడంపై కాకుండా విద్యార్థులు తమ గురించి ఇతరుల గురించి ఆలోచించుటకు ఉద్యుక్తులను చేయుటపై ఆధారపడి ఉంది. తరగతిలో జరిగే ప్రక్రియలు, ఉపక్రమాలు, జరిగే సంభాషణలు, జట్టు పనులు, విద్యార్థుల ఆత్మావలోకనం అనునవే విద్యార్థుల యొక్క నిజమైన విద్య. ఈ ప్రక్రియలను సాధ్యపరచడమే ఈ విషయం యొక్క ఉద్దేశం. అన్ని ఉపక్రమాలను సరియైన పద్ధతిలో తీసుకొని స్వేచ్ఛాయుత మరియు అర్థవంతమైన చర్యలు నిర్వహించుటయే ఉపాధ్యాయుల పని. ఈ విషయానికి సంబంధించి ఉపాధ్యాయుని ముఖ్య కర్తవ్యం 'సులభీకరణ' మాత్రమే.

3. ఈ విషయంలో విద్యార్థులు తమను గురించి, సొంత అభిరుచుల గురించి స్వేచ్ఛగా మాట్లాడటం ఆశించడమైనది. అందుకోసం తరగతి వాతావరణం విద్యార్థులకు అనుకూలమైనదిగా మరియు ఆటపాటలతో కూడినదిగా ఉండుట అవసరం. కావున ఉపాధ్యాయులు జాగరూకులై ఉండుట చాలా ముఖ్యం, విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి, భయం ఉన్నచో ఉపక్రమం అంతా వ్యర్థం అగును. విద్యార్థులు చెప్పిన సమస్యలు, అడ్డంకులను గాంభీర్యంగా తీసుకొని తరగతిలో వాటి విషయంలో వారిని వెక్కిరించకుండా ప్రత్యేక దృష్టి పెట్టండి.

4. పుస్తకంలోని ప్రతి ఉపక్రమానికి న్యాయం చేకూర్చి తదనంతర చర్చలు లేక జట్టుపనులు అర్థవంతమైన పద్ధతిలో నెరవేర్చే ప్రయత్నం ఉపాధ్యాయుడు చేయాలి. విషయం యొక్క ప్రధానాంశాలు అందులోని ఉపక్రమాలు, చర్చలు, జట్టు పనులలోనే ఉన్నాయని ఎప్పుడు గుర్తుంచుకోండి. ఏదేని కారణంచేత, ముఖ్యంగా పాఠ్యక్రమం పూర్తిచేయాలనే తొందరలో చర్చలు లేక జట్టు పనులను వదలిపెట్టకండి.

5. చాలా వరకు అన్ని ఉపక్రమాలపై స్వేచ్ఛాయుత చర్చలు ఆశించడమైనది. అందులో ఏదేని తప్పు లేక ఒప్పు జవాబు లేదని గ్రహించాలి. విద్యార్థులు స్వయంగా ఆలోచించడం, తార్కికమైన జవాబులివ్వడం, వారి జవాబులను వారి పద్ధతిలో సమర్థించుకోవడం వరకు మాత్రం ఆశించనైనది.

6. సాధ్యమైనంతవరకు విద్యార్థులకు ప్రశ్న లేక పరిస్థితి యొక్క అన్ని కోణాలు అర్థమగుటకు వివిధ ప్రశ్నలు అడిగి వారిని లోతుగా ఆలోచింపజేయునట్లు చేయడాన్ని ఆశించడమైనది.

**మార్కుల ప్రణాళిక :**

1. ఈ విషయం కోసం ఎటువంటి లిఖిత పరీక్ష లేదు. కాని తరగతిలోని బోధనాధ్యయన ప్రకియ యొక్క నిరంతర సమగ్ర మూల్యాంకనం మరియు నమోదు (రికార్డు) చేయడం ఆశించడమైనది.

2. విద్యార్థులు ఈ విషయం కోసం ఒక 200 పుటల నోటుపుస్తకాన్ని తీసుకొని ఏ ఉపక్రమాలు నోటు పుస్తకంలో సాధించవలసిన అవసరం ఉందో వాటిని అందులో సాధించాలి. ఎటువంటి ఇతర సాహిత్యాలను దానికోసం వాడకూడదు.

3. ప్రతి అధ్యాయం తరువాత ఒక మూల్యాంకన పట్టిక ఇవ్వబడింది. దాని ప్రకారం విద్యార్థుల యొక్క నిరంతర మూల్యాంకనం చేసి దానిని నమోదు చేసిన పుస్తకాన్ని ఉపాధ్యాయులు తమవద్ద ఉంచుకోవలెను. విద్యార్థులు నోటుపుస్తకంలో చేసిన పనిని పరీక్షించి దానికి పుస్తకంలో ఇచ్చిన ప్రకారం మార్కులు వేయాలని ఆశించడమైనది. సంవత్సరాంతంలో విద్యార్థులకు లభించిన మార్కులను కూడి దానిని బట్టి వారి శ్రేణిని నిర్ణయించాలి.

# విషయసూచిక


1. నేనొక పౌరున్ని — పేజి నం. 1

2. నేను మరియు మాధ్యమాలు-1 — పేజి నం. 18

3. నేను మరియు దృశ్యకళలు — పేజి నం. 35

4. నేను మరియు మాధ్యమాలు-2 — పేజి నం. 52

5. నేను మరియు నా కరియర్ — పేజి నం. 67

6. నేను మరియు ప్రయోగాత్మక కళలు — పేజి నం. 87


ఇంతకు ముందు మనం చూసాం – నిశా, ప్రతాప్, లోబో, రాఘవ్ మరియు సమీనాలకు స్నేహం ఉంది.
ధైర్యధర్ మరియు ధైర్యశీల వారందరికి విలువల గురించి, కళల గురించి, సంఘర్షణలను పరిష్కరించుట గురించి ఎప్పటికప్పుడు సలహాలను ఇచ్చేవారు.
ఆ బాలబాలికలందరు తమ బాధ్యతలను తామే చేపట్టాలి.
వారికి ఇప్పుడు ధైర్యధర్ మరియు ధైర్యశీల యొక్క అవసరం లేదని చెప్పి ఒకరోజు వారిద్దరు వెళ్లిపోతారు.
రాఘవ్ ఇప్పుడు ఏదేని ప్రమాదభరిత పనిని చేయుటకంటె ముందు ''దాని పరిణామాలను అనుభవించడానికి మనం సమర్థులమా'' అని ఆలోచిస్తాడు.
ఇప్పుడు సమీనాకు తన తల్లిదండ్రులతో తగవులు జరగడంలేదు. వారి ఆలోచనలను అర్థం చేసుకొని ఆమె విన్‌విన్ మార్గాన్ని కనుగొనే ప్రయత్నం చేస్తుంది.
మనం మన విలువల ప్రకారం ప్రవర్తిస్తున్నామా అని ప్రతాప్ ఎప్పుడూ పరిశీలించి చూసుకొంటూ ఉంటాడు.
ఇప్పుడు లోబోకు చిన్న-చిన్న అంశాలలో దాగియున్న కళ అర్థం కాసాగింది. అతని సౌందర్యదృష్టి మెల్ల మెల్లగా అభివృద్ధి చెందుతుంది.
చాలా ఆటకోలుగా ఉండే నిశాకూడా ఇప్పుడు ఆమె కరియర్ గురించి గంభీరంగా ఆలోచించ సాగింది.
తరువాత...



రాఘవ్ మరియు ప్రతాప్ తగవులాడుకొంటుంటారు. సమీనా తగవును తీర్చడానికి వస్తుంది.
అరే ఆగండి ఆగండి... ఏమైంది.
మాలో ఎవరికి మనదేశంపై చాలా ప్రేమ ఉంది అను విషయంపై మాకు తగవులాట నడుస్తుంది.
నేను ప్రతి ఆగస్టు 15 నాడు మరియు జనవరి 26 నాడు జెండావందనానికి వెళ్తాను.
నేను దేశభక్తులందరి పుట్టిన రోజులను జరుపుతాను
(మరల తగవులాడడం ప్రారంభిస్తారు)
ఇంతేనా? నేను వెంటనే మీ తగవును తీరుస్తాను. మీలో ఎవరు ఎప్పుడూ త్రోవలో చెత్తను వేయలేదో చెప్పండి!
త్రోవలో చెత్తను వేయుటకు దేశభక్తికి సంబంధమేమిటి?
మ్..

# 1 నేనొక పౌరున్ని



ప్రతి బాధ్యతగల పౌరుడు దేశ సామర్థ్యాన్ని పెంపొందిస్తాడు.

**ఉద్దేశాలు :**

1. బాధ్యత గల పౌరుడు ఎవరనునది సొంత మాటల్లో చెప్పగలుగుట.
2. బాధ్యతాయుత పౌరుని ప్రవర్తనను తెలుసుకోగలుగుట.
3. నియమాల అవసరం మరియు నియమాలు ఎలా తయారవుతాయో సొంత మాటల్లో చెప్పగలుగుట.
4. ప్రజాస్వామ్య జీవనశైలి విలువలు, వాటి ప్రాముఖ్యతను సొంత మాటల్లో చెప్పగలుగుట.
5. తమ చుట్టు ప్రక్కల జరిగే సంఘటనలను విశ్లేషించి ప్రజాస్వామ్యానికి ఆటంకం కలిగించే అంశాలను గుర్తించగలుగుట, ఏం చేస్తే ఆ సంఘటనలను తప్పించగలుగునో అటువంటి ఉపాయాలను వెదుకగలుగుట.
6. తమ ఇంటిలోని మరియు పాఠశాలలోని వ్యవహారాలు మరియు వాతావరణం ప్రజాస్వామ్య జీవనశైలి ననుసరించి ఉన్నదా అను దానిగురించి ఆత్మావలోకనం చేసుకోగలుగుట. లేనిచో దానికి తగిన తరుణోపాయాలను వెదుకుటకై ప్రణాళిక చేయగలుగుట.

## 1. పౌరుడు అనగా నేమి

పౌరుడు అను పదాన్ని నీవు ఎప్పుడూ వింటూ ఉండవచ్చును.

- 'భారతదేశ పౌరుడు' అని అన్నప్పుడు మీ మనసులో ఏ చిత్రం కనబడుతుంది?
- మీకు ఏయే పదాలు గుర్తుకొస్తాయి?
- భారతదేశపు బాధ్యతగల పౌరుడు ఎలా ఉండాలో అను అంశం గురించి మీ మాటల్లో రాయండి.
- మీకు సాధ్యమైతే మరియు నచ్చితే మీరు బాధ్యతాయుత పౌరుని చిత్రాన్ని కూడా గీయగలరు.

విద్యార్థులు తమ మనసులోని భావనలను పదాలలో తెలుపుటకు సహాయం చేయండి. ప్రతి ఒక్కరి భావన వేరుగా ఉండవచ్చును. దానిని ప్రోత్సహించండి. ఈ ఉపక్రమం యొక్క సందర్భం ఈ పాఠంలో మళ్ళీ వస్తుంది.

## 2. భాతరదేశంలోని ప్రజాస్వామ్యం



ప్రజాస్వామ్యం అనగానేమి? దేశాన్ని నడిపించుటకోసం మనుగడలోనున్న అనేక ప్రభుత్వ పద్ధతుల్లో ఒకటి ప్రాజాస్వామ్యం.

ప్రజాస్వామ్యం అనగా –

- ప్రజల రాజ్యం (దేశం) – ప్రజాప్రతినిధులను ప్రజలే ఎన్నుకొంటారు కాబట్టి రాజ్యం ఒక విధంగా ప్రజలదే అవుతుంది.
- ప్రజలకోసం నడిపే రాజ్యం : రాజ్యంలోని అన్ని చట్టాలు, నియమాలు కేవలం ప్రజల హితమే పరమావధిగా భావించి చేయడం జరుగుతుంది.
- ప్రజలు కలిసి నడిపే రాజ్యం : ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు కూడా ప్రజలనుంచే ఎన్నుకోబడతారు కాబట్టి ఒక రకంగా ప్రజలందరు కలిసి నడిపే రాజ్యం.

మన ప్రభుత్వ వ్యవస్థ ఇతర దేశాలలోని ప్రభుత్వ వ్యవస్థలకంటె ఎలా భిన్నమైనదో తెలుసుకొనుటకు కింది దేశాలలోని ప్రభుత్వ వ్యవస్థల గురించి సంక్షిప్త సమాచారాన్ని సేకరించి రాయండి –

- ఉత్తర కొరియా
- సౌదీ అరేబియా
- చైనా

సంక్షిప్తంగా చెప్పాలంటే ప్రజాస్వామ్యం అనగా ప్రజలయొక్క, ప్రజలకొరకు, ప్రజలచేత నడుపబడే ప్రభుత్వం అయితే ప్రతి మనిషి తను నచ్చినట్లుగా నడచుకోవలెనా?

విద్యార్థులతో కింది అంశాలపై చర్చించండి– ప్రజాస్వామ్య మరియు ఇతర దేశాలలోని ప్రభుత్వ వ్యవస్థల లాభాలు మరియు నష్టాలు.
విద్యార్థులను తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించునట్లు చూడండి. వారు ఏదేని ఒక జవాబుకు చేరువగుట్లుగా ప్రయత్నించడాన్ని విడనాడండి.

## 3. నియమాల అవసరం

### కొంచెం గమ్మత్తు చేద్దాం

ఉపాధ్యాయుడు చెప్పిన కృత్యాన్ని అమలు చేయండి.

ఒక సంచిలో కొన్ని గోళీలు/చాక్లెట్లు (విద్యార్థుల సంఖ్య కంటె తక్కువ) పెట్టండి. ఈ సంచిని తరగతి గది ఎదురుగా ఉన్న బల్లపై పెట్టండి. వారికోసం సంచిలో గోళీలు/చాక్లెట్లు ఉంచబడినవని, వాటిని అందరూ తీసుకోండని విద్యార్థులకు చెప్పండి. ఇదే సూచన ఇచ్చి తరువాత ఏం జరుగుతుందో అందులో ఎలాంటి జోక్యం చేయకుండా పరిశీలించండి.

అన్ని గోళీలు/చాక్లెట్లు అయిపోయిన తరువాత విద్యార్థులతో కింది అంశాలపై చర్చించండి :

1. ఉంచబడిన గోళీలు/చాక్లెట్లు అందరికి సమాన పాళ్ళలో లభిస్తాయా?
2. విద్యార్థుల సంఖ్యకంటె గోళీలు/చాక్లెట్లు తక్కువగా ఉన్నాయని గోళీలు/చాక్లెట్లు తీసుకొన్న విద్యార్థులకు తెలుసా?
3. ప్రతి ఒక్కరికి అందులో కొంత భాగం లభించాలని ఎవరైనా ప్రయత్నించారా?
4. అందరికంటె ఎక్కువ గోళీలు/చాక్లెట్లు లభించిన విద్యార్థుల గురించి కింది అంశాలను నమోదు చేయండి. –
   - ఆ విద్యార్థులు ఎక్కడ కూర్చొన్నారు? సంచి దగ్గర కూర్చొన్న విద్యార్థులకు ఏదైనా లాభం జరిగిందా?
   - అందులో ఎంతమంది బాలికలు ఉన్నారు, ఎంతమంది బాలురు ఉన్నారు? బాలికల సంఖ్య తక్కువగా ఉన్నచో ఎందుకు? ఎక్కువగా ఉన్నచో ఎందుకు?



5. గోళీలు/చాక్లెట్లు ఎదురుగా ఉన్న బల్లపై (బెంచ్‌పై) పెట్టడం వలన ఎదురుగా కూర్చొన్న విద్యార్థులకు దానిపై ఎక్కువ హక్కు ఉందా? లేక అందరికి సమాన హక్కు ఉందా?

## అర్థం చేసుకోండి

ఎలాంటి నియమాలు లేకుంటే బహుశా విద్యార్థులందరికి గోళీలు సమంగా లభించడం సాధ్యం కాదని మనం తెలుసుకొన్నాం. అదే విధంగా ఒకవేళ ఎలాంటి నియమాలు లేకపోతే మనదేశంలోని పౌరులందరికి సమపాళ్ళలో నీరు, విద్యుత్తు, వైద్య సేవల వంటి వనరులు దొరకడం అసాధ్యం. అందువలన ఎప్పుడైతే మనకు కొన్ని వనరులను కలిసి ఉపయోగించుకోవలసి వస్తే అప్పుడు అందుకోసం నిర్దిష్టమైన వ్యవస్థ ఉండడం చాలా అవసరం.

### 4. నియమాలు ఎలా తయారవుతాయి?

#### కొంచెం గమ్మత్తు చేద్దాం

మీరు ఇతరులతో కలిసి మూడు పడవలలో సముద్ర మార్గం గుండా సమానముగా ప్రయాణిస్తుండగా హఠాత్తుగా గాలులు వీచాయనుకోండి. మీ పడవ దారితప్పడంతో మీరు ఒక అజ్ఞాత దీవికి చేరుకొంటారు. అక్కడినుంచి బయటపడే అన్ని అవకాశాలను పరీక్షించినమీదట బయటపడడం అసాధ్యమని, మీ బృందం యొక్క భావి జీవితం అంతా ఆ దీవిపైనే గడపవలసి వస్తుందని తెలుసుకొంటారు. మరి ఐకమత్యంగా జీవించుటకు, పనిచేయుటకు మరియు ఆనందగా ఉండుటకు మీరు ఏ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు?

విద్యార్థుల జట్లను తయారుచేయండి. ప్రతి జట్టు చర్చించునట్లు ప్రోత్సహించండి. అందుకోసం 10 నిమిషాల సమయం ఇవ్వండి. చివరకు ప్రతి జట్టు ముందుకు వచ్చి తమ ప్రతిపాదన చేయాలి.



ఒక దీవిపై ఒక మనిషి చెప్పినట్లుగా నడుచుకోవలెనని నిర్ణయింపబడింది, మరొక దీవిపై ఎలాంటి నియమాల అవసరం లేదని ప్రతి ఒక్కరు ఇష్టం వచ్చినట్లుగా నడుచుకోవచ్చునని నిర్ణయింపబడింది. మూడవ దీవిపై ప్రతి ఒక్కరు ఇష్టం వచ్చినట్లుగా నడుచుకోవచ్చును కాని దానికి కొన్ని నియమాల ఏర్పాటు చేయవలెనని నిర్ణయింపబడిందనుకోండి. అయితే మూడింటిలో ఏ దీవిపై గల ప్రజలు అధిక ఆనందగా ఉండగలరని మీరు భావిస్తారు? ఎందుకు?

చర్చించండి –

1. తయారు చేయబడిన ఆ నియమాలకు ఆధారం ఏమిటి?
2. తయారు చేయబడిన నియమాలు కొన్ని విలువలపై ఆధారపడి ఉన్నాయా?
3. అన్ని జట్లలోని నియమాలలో కొంత సారూప్యత కనబడిందా?
4. ఏ జట్టులోని ప్రజలు ఎక్కువ ఆనందంగా ఉండగలరని మీరు భావిస్తున్నారు?

**అర్థం చేసుకోండి**

ఒక వ్యవస్థ ప్రభావవంతంగా నడవవలెనన్న దానికి నియమాల ఏర్పాటు అవసరమవుతుంది. ఈ నియమాల వెనుక కొన్ని విలువలను గురించి ఆలోచించవలసి వస్తుంది. విలువల గురించి మనం గత సంవత్సరం నేర్చుకొన్నాం. వ్యక్తిగత విలువలు ఎలా ఉంటాయో అదే విధంగా కొన్ని సార్వజనికమైనవిగా, అన్ని సమాజాల విలువలుగా ఉంటాయి. ఒకచోట కలిసిమెలిసి ఆనందంగా ఉండడటం కోసం ఆ విలువలు చాల ముఖ్యం.



**కొంచెం ఆలోచించండి.**

ఇంతకు ముందు ఉపక్రమంలో మొదటి విధంగా, ఒకవేళ మనకు ఇష్టం వచ్చినట్లుగా నడుచుకొనే స్వాతంత్ర్యం కావలయును కాని కొన్ని నియమాలు విధించుకోవలసి వస్తే ఆ నియమాలు ఏ విలువలపై ఆధారపడి ఉండాలి? మీ పుస్తకంలో రాయండి.

ముందుగా విభజించిన జట్లలో విద్యార్థులను కూర్చోమని చెప్పండి. కింది అంశాలపై చర్చించమని చెప్పండి.

**ఏ ఐదు విలువలపై ఆధారపడిన నియమాలను రూపొందిస్తే ప్రజలు కలిసిమెలిసి ఉండవచ్చునో, పని చేయవచ్చునో?** నోటు పుస్తకంలో రాయండి.

## 5. నియమాల వెనుకగల విలువలు.

కింది అంశాలపై చర్చించండి –

- ఇవ్వబడిన సంఘటనలలో, ఆయా వ్యక్తులు అవమానానికి గురి అయినట్లు విద్యార్థులకు అనిపిస్తుందా?
- ఒకవేళ అటువంటి అవమానం జరుగుతున్నట్లయితే ఆ వ్యక్తులు అవమాన పరచిన వారితో కలిసిమెలిసి పని చేయుదురా? ఐకమత్యంగా ఉండగలరా?
- సమాజంలో ఒకచోట కలిసి పని చేస్తున్నపుడు ప్రతి ఒక్కరితో ఆదరభావంతో నడుచుకోవలెనని విద్యార్థులకు అనిపిస్తుందా?

**కింది సంఘటనల విషయంలో మీకు ఏమనిస్తుంది?**

- నిశిగంధ యొక్క పై అధికారి ఆమెను మందలించాడు.
- మన్‌మీత్ యొక్క మిత్రుడు అతనిని అందరి ముందర అవమానించాడు.
- తల్లితండ్రులు శోయెబ్‌ను చుట్టాల ముందు చీవాట్లు పెట్టారు.
- అగ్నెస్ యొక్క మిత్రురాలు అందరిముందు ఆమెను హేళన చేసింది.

## అర్థం చేసుకోండి

సమాజంలో కలసిమెలసి సామరస్యంగా, ఆనందంగా ఉండాలంటే ప్రతి మనిషి ఇతరులను ఆదరించడం చాలా ముఖ్యం. **కావున 'ఆదరభావం' అను విలువను కాపాడటం అవసరమవుతుంది. మనకు ఒక వ్యక్తి యొక్క అభిప్రాయం నచ్చకపోయిన కూడా అతనిని ఆదరించాలి.**

**కింది వానిలో ఏ కృత్యం నుంచి ఆదరభావం వ్యక్తమవుతుంది, ఏ కృత్యం నుంచి వ్యక్తం కాదని మీకు అనిపిస్తుంది?**

- ఎదురుగా తీయగా మాటలాడుట కాని వెనుకనుంచి ఇతరుల వద్ద ఆ వ్యక్తిని నిందించుట.
- పెద్దలకు కూర్చోవడానికి స్థలం ఇవ్వకపోవడం.
- ఇద్దరు వ్యక్తులు ఎదురెదురుగా వచ్చినపుడు ఒకరు మరొకరికి దారి విడవడం.
- ఒకరి న్యూనత విషయంలో ఎగతాళి చేయడం, వేధించడం.
- ఎవరైనా మాట్లాడుతున్నపుడు అతనిని/ఆమెను మధ్యలో అడ్డగించుట.
- ఒకరి మాటను దాటవేయుట.
- ఒకరు మాట్లాడుటకు ప్రయత్నిస్తున్ననూ అతనిని నిర్లక్ష్యం చేయడం.
- మూతి వంకరగా త్రిప్పడం, మెడలు వాల్చడం, కండ్లు త్రిప్పడం.
- ఎవరైనా మీతో మట్లాడుతుండగా మొబైల్‌తో ఆడుతూ కూర్చోవడం.

విద్యార్థులతో ఒక్కొక్క వాక్యంపై చర్చించండి. ఆదరభావం అనేక కృత్యాల నుంచి వ్యక్తం అవుతుందని వారికి చెప్పండి. అదేవిధంగా అనాదరభావం కూడా అనేక కృత్యాల నుంచి వ్యక్తమవుతుంది. ఒక వ్యక్తిని అనాదరించడం వలన ఆ వ్యక్తిపై పరిణామం కలుగుతుంది. కాని దాని వలన మనపైకూడా పరిణామం కలుగువచ్చునా?

**పై ఉదాహరణల వంటి మరిన్ని ఉదాహరణలు మీరు చెప్పగలరా?**

అంశాలపై చర్చించండి –

1. ఇవ్వబడిన వనరుల అనాదరణ మననుంచి జరుగుతుందా? ఎలా?
2. ఈ వనరులను ఆదరించుటకు మనం ఏం చేయాలి?

**నిర్జీవ వస్తువులపై చూపించే ఆదరణ.**

కింది విషయాలు, అంశాలను ఆదరించడం అనగా ఏమిటో ఆలోచించండి –

- ఆహారం
- నదులు, చెరువులు, సముద్రాలు.
- బస్సులు, రైళ్ళు మొదలగు రవాణా సాధనాలు
- అడవులు, మీ చుట్టుప్రక్కల పరిసరాలు.



## అర్థం చేసుకోండి

ఒక వనరును అనాదరించడం అనగా దాని విలువ తెలుసుకొనక పోవడం, దానిని లెక్కచేయకపోవడం. వ్యక్తులను అనాదరించినచో వారిపైన మరియు మనపైనా కూడా పరిణామం కలుగుతుంది. అదేవిధంగా మన దేశంలోని వనరులు, సౌకర్యాలు ఉదా., అడవులు నీరు, నేల, విద్యుత్తు, విద్య, ఆరోగ్యం మొదలగు వాటిని అనాదరించినచో దాని పరిణామం కూడా మన జీవనంపై పడుతుంది. ఆ వనరులు చెడిపోతాయి లేక అంతమవుతాయి, అందరికి సమపాళ్ళలో లభించవు.

## కొంచెం గమ్మత్తు చేద్దాం

మీరు ఒక్కరే చేయగలిగేటటువంటి ఏదేని ఒక కృత్యాన్ని కనుగొనండి. అందులకై ఎటువంటి సజీవ మరియు నిర్జీవ అంశాల సహాయం మీరు తీసుకోకుండా ఉండాలి.

- విద్యార్థులకు వాస్తవంగా ఏదేని ఒక అటువంటి కృత్యం లభించినదా? అని అడగండి.
- ఆ కృత్యం చేయడానికి నిజంగా ఎటువంటి సజీవ మరియు నిర్జీవ అంశాల అవసరం కలుగదా?
- అటువంటి ఎన్ని కృత్యాలు లభించాయి?
- దీనినిబట్టి ఎటువంటి అభిప్రాయానికి రావచ్చును.

## కొంచెం ఆలోచించండి.

మీకు ఒకచాక్లెట్ తినాలని అనిపించినట్లయితే అందుకై మీరు ఎవరెవరి మీద ఆధారపడి ఉంటారు? ఆ చాక్లెట్లు తయారు చేయుటకోసం అవసరమయ్యే ముడిసరుకులను ఉత్పత్తి చేయు ప్రజలు, వారికి అవసరమయ్యే వనరులు, కర్మాగారంలో పనిచేయు మనుష్యులు, వస్తువులను రవాణా చేయు మనుష్యులు, వాటిని అమ్మేవారు మరియు వాటిని కొనుక్కోవడం కోసం డబ్బు సంపాదించి ఇచ్చు తల్లిదండ్రులు మొదలగునవి.



ఇటువంటి పద్ధతిలో, కింద ఇవ్వబడిన కృత్యాల కొరకు మీరు వేటిపై ఆధారపడి ఉన్నారో వాటి గురించి సూక్ష్మంగా పట్టికను తయారు చేయండి.

1. మీకు పాఠశాల సెలవుల్లో ఆటలాడాలని ఉంది.

2. మీకు పాటలు వినాలని ఉంది.

3. మీకు వానలో తడవాలని ఉంది.

**ఇవ్వబడిన చిత్రంలో ఏ అంశం లేకున్నను నడుస్తుందని మీకు అనిపిస్తుందా?**



ఇవ్వబడిన చిత్రంలోని అన్ని అంశాలు ముఖ్యమైనవేనని విద్యార్థులకు తెలుపండి. అందులో ఏ ఒక్కటి లేకున్నను ఇవ్వబడిన కృత్యం పూర్తి చేయరాదు.



## కొంచెం ఆలోచించండి.



మన వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవడం కోసం మనం సమాజంలోని వివిధ అంశాలపై ఆధారపడి ఉంటామని మీ దృష్టికి వచ్చి యుండవచ్చును. మనం బాగుగా జీవించుటకు సమాజంలోని ప్రతి అంశం యొక్క అవసరం ఉంటుంది. ఈ అవసరం మనం ఏ విధంగా తీర్చుకోవలసి ఉంటుంది?

మీరు మీ ప్రకల్పాన్ని పూర్తి చేయుటకోసం ఒక పుస్తకం యొక్క అవసరం వచ్చింది. ఆ పుస్తకం మరొక వ్యక్తివద్ద ఉంది. మీరు ఏం చేస్తారు? –

- ఆ పుస్తకాన్ని ఇవ్వమని వేడుకొంటారా?
- ఆ పుస్తకాన్ని బలవంతంగా లాక్కుంటారా?

కింది అంశాలపై చర్చించండి –

1. ఈ రెండు మార్గాల పరిణామం ఏమిటి?
2. అందులో ఏ మార్గం దీర్ఘకాలం నడుచునది, ఆనందకరమైనది, ఒత్తిడి లేనిది, ఇరుపక్షాల హితకారిణి అని మీరు భావిస్తారు?
3. ఒకవేళ అదేవిధంగా ప్రతి ఒక్కరు కావలసిన వస్తువులను లాక్కొనడం కొనసాగిస్తే ముమ్ముందు దాని పరిణామం ఏమవుతుంది?
4. సమాజంలో ఆనందగా, ఐకమత్యంగా జీవిస్తారా?

**అర్థం చేసుకోండి**

కలిసిమెలిసి సామరస్యంగా జీవించుట కొరకు 'ఒకరికొకరు సహాయం చేసుకోవడం' చాలా ముఖ్యమైనది కాబట్టి **'ప్రతివారికి సహాయం చేయడం'** అను విలువను కాపాడడం అవసరం.

**కింది విషయాల గురించి ఆలోచించండి. అటువంటి సందర్భాలలో మీకు ఏమనిపిస్తుంది?**

- ఇంటిలో ఒక్కరికి ఇష్టమైన టి.వి. చానెల్ మాత్రమే పెట్టబడుతుంది.
- ఇంటిలో తయారుచేసిన ఇష్టమైన పదార్థం ఇంటిలోని ఒక సభ్యుడే తినడం వలన మీకు అది లభించలేదు.
- గ్యాదరింగ్‌లో నిర్ణీత విద్యార్థులకు మాత్రమే ప్రదర్శనచేయు అవకాశం లభించింది.

1. విద్యార్థులకు తమ జవాబును స్పష్టీకరించమని చెప్పండి.
2. వారికి ఇవ్వబడిన విషయాలు సంభవించినచో వారికి నచ్చుతుందా?
3. నచ్చకపోతే కచ్చితంగా ఏ బాధ కలుగుతుందో చర్చించండి.

కొన్ని ప్రశ్నలు

నచ్చిన చానెల్ చూడగలుగుట, నచ్చిన పదార్థం తినడానికి లభ్యమగుట, ప్రదర్శనకై అవకాశం లభించుట అనునవన్నీ మీరు మీ హక్కులు అని భావిస్తారా? మీ హక్కులు హరించివేయబడినచో మీకు బాధ కలుగుతుందా? మీకు మీ యొక్క ఏ హక్కులు కలవని భావిస్తున్నారు? అటువంటి వ్యక్తిగత హక్కులను మీ నోటు పుస్తకంలో తయారుచేయండి.

| క్ర.సం. | హక్కు పేరు | అందులో ఏమి చేర్చబడింది |
|---|---|---|
| 1. | ఉదా. మంచి విద్యను పొందే హక్కు | అన్ని విషయాలు అర్థమగుట, బహుముఖ అభివృద్ధి జరుగుట. |
| ...... | ........................................................................ | ........................................................................ |

అందులోని ఏ హక్కులు ఇతరులవి కూడా అని మీరు భావిస్తున్నారు?

ఇప్పుడు మనం అటువంటి అందరికి సమానమైన కొన్ని హక్కుల గురించి తెలుసుకొందాం.

- భద్రత హక్కు
- విద్యాహక్కు
- ఆరోగ్యవంతమైన జీవన హక్కు
- పరిశుద్ధమైన గాలి, నీరు, ఆహారం లభించే హక్కు



**కొంచెం ఆలోచించండి.**

పై హక్కులు అందరికి లభించుట కొరకు మనపై కొన్ని బాధ్యతలు ఉన్నాయా?

ఉదా. అందరికి భద్రత హక్కు ఉన్నట్లయితే రహదారుల లేక భద్రత నియమాలను పాటించడం మన బాధ్యత. అందరికి ఆరోగ్యవంతమైన జీవితం లభించడం హక్కు అయితే వ్యసనాలకు దూరంగా ఉండటం, సరియైన ఆహారం మరియు వ్యాయామం చేయడం, సార్వజనిక స్వచ్ఛత నియమాలను పాటించడం అనునవి మన బాధ్యతలు. పరిశుభ్రమైన నీరు లభించడం హక్కు అయితే నదిలో చెత్త వేయకుండుట మన బాధ్యత.

మరొక ఉదాహరణ చూద్దాం.

ఒక డ్రైవరు సిగ్నల్‌ను పాటించాడు అను విషయం వెనుక రెండు సంభావ్యతలు ఉండవచ్చును –

1. ట్రాఫిక్ పోలీస్ ఎదురుగా నిలబడి యుండెను.
2. ఎర్ర సిగ్నల్ ఉంది. దాని అర్థం ఆగడం.

మొదటి సంభావ్యతలో డ్రైవర్ తప్పు చేసినట్లయితే శిక్షించే అధికారం గల వ్యక్తి ఎదురుగా ఉన్నాడు. రెండవ సంభావ్యతలో భద్రత అనునది అందరి హక్కు. అందువలన రహదారి నియమాలు పాటింపబడవలెనని అంతర్గత ప్రేరణ.

ఇతరుల హక్కులను భద్రంగా ఉంచుటకొరకు నిర్మాణాత్మక ప్రత్యామ్నాయాన్ని అంతర్గత ప్రేరణతో ఎన్నుకోవలెను.

**అర్థం చేసుకోండి**

ప్రజాస్వామ్యం అనునది ఒక ప్రభుత్వ పద్ధతి అని మనం ఇంతకుముందే తెలుసుకొన్నాం. ప్రజాస్వామ్యం బలోపేతమగుటకు మన జీవన శైలి కూడా ప్రజాస్వామ్య విలువల ఆధారంగా ఉండడం అవసరం.

ప్రజాస్వామ్య విలువలపై ఆధారపడిన జీవనశైలి అనగా ప్రతి వ్యక్తిపట్ల ఆదరభావం కలిగియుండడం, సహాయం చేయడం మరియు తీసుకోవడం. ప్రతి వ్యక్తికి గౌరవ మర్యాదలతో జీవించే సమాన హక్కు ఉందనే విషయం గుర్తు పెట్టుకోవడం, హక్కుతో బాటు వచ్చే బాధ్యతలను కూడా స్వీకరించడం అందుకోసం అవసరమయ్యే నిర్మాణాత్మక కృత్యం అంతర్గత ప్రేరణతో చేయడం. మీ పుస్తకంలోని ప్రతిజ్ఞను చదవండి అందులో ఏం కనిపిస్తుంది?

## 6. ప్రజాస్వామ్యానికి అడ్డంకి

ప్రతి వ్యక్తిపట్ల ఆదరభావం, సహకారం, ప్రతివ్యక్తికి సమాన హక్కులు మరియు నిర్మాణాత్మక కృత్యాలను అంతర్గత ప్రేరణతో చేయడం అను నాలుగు అంశాలకు అడ్డంకులు ఏర్పడితే వైకల్పికంగా ప్రజాస్వామ్యానికి అడ్డంకి ఏర్పడుతుంది. అందువల్ల పౌరునిగా ఈ నాలుగు అంశాలకు ఆటంకం కలుగకుండా ఉండుటకు మనం శ్రద్ధ వహించాలి.

### ప్రజాస్వామ్యానికి ఆటంకం కలిగించే అంశాలు

### 1. వ్యక్తుల మధ్య భేదభావం చూపడం.

**కాల్పనిక ప్రయోగం :**

మీకు ఒక పూర్తిగా నిర్జన దీవిపై శాశ్వతంగా నివాసమేర్పరచుకొనుటకు వెళ్ళవలసి ఉందనుకోండి. మీతోబాటు ఐదుగురిని తీసుకొనివెళ్ళే సౌకర్యం కలదు. మరి మీరు ఏయే ప్రత్యేకతలు ఉన్న మనుషులను తీసుకెళ్తారు?

ఆ ప్రత్యేకతలను ఒక పట్టికగా చేసి నీ నోటుపుస్తకంలో రాయుము.



- ప్రతి ఒక్కరు తనవంటి ప్రత్యేకతలు కలిగిన ఐదుగురిని ఎన్నుకొనినచో అందులో భిన్నత్వం ఉంటుందా?
- ఒకవేళ ప్రతి వ్యక్తికి నీకున్న కౌశల్యాలే వస్తే ప్రతి వ్యక్తి ఒకేరకమైన వృత్తి చేసినట్లయితే ప్రపంచం నడుస్తుందా?
- ఒక పని శ్రేష్ఠమైనదని మరొక పని కనిష్ఠమైదని నిర్ణయించవచ్చునా?
- మీరు ఏ పని విలువనైనా ఎలా నిర్ణయిస్తారు?

విద్యార్థుల జాబితా తయారు చేసినమీదట ఇవ్వబడిన అంశాలపై వారితో చర్చించండి.
ప్రతివ్యక్తి తన స్థానంలో ముఖ్యమైన పని చేస్తుంటాడు. ఈ వైవిధ్యం వలననే మన దేశం మరియు వైకల్పికంగా మన ప్రపంచం నడుస్తుంది.
అందువలన ప్రతి వ్యక్తికి ఆదరంగా, ఆత్మగౌరవంతో జీవించే సమాన హక్కు ఉంటుందనే స్పృహ నిరంతరం కలిగి యుండవలెను.

## 2. వివిధ జీవన పద్ధతులలో భేదభావం చూపడం.

విద్యార్థులు జాబితా తయారు చేసిన మీదట అందులోని ఎన్ని విషయాలు లేక వ్యక్తులు వారి పరిసరాలలోనివి కావు, ఇతర భూభాగం, రాజ్యాలు లేక దేశాల నుంచి వచ్చారో చర్చించండి.
ఇతర ప్రజల జీవన పద్ధతిలోని ఎన్ని అంశాలు మనకు నచ్చాయని స్వీకరించాం? మరి మన జీవనశైలియే శ్రేష్ఠమైనదని మనం చెప్పవచ్చునా?

మీకు నచ్చిన కింది విషయాల జాబితా తయారు చేయండి–

1. ఆహార పదార్థాలు–(ఇందులో తీపి, కారం అదే విధంగా అన్ని రకాల వంటకాలగురించి ఆలోచించండి)
2. సంగీతంలోని రకాలు, వాద్య రకాలు
3. దుస్తుల రకాలు
4. పండుగలు
5. సినిమాలు/నాటకాల రకాలు
6. ఆటల రకాలు
7. నటులు/నటీమణులు/గాయకులు/గాయనీమణులు
8. చిత్రకళ, శిల్పకళ

## 3. సార్వజనిక ఆస్తుల నష్టం మరియు జనసమూహ మనస్తత్వం

**వార్తలు వెదకండి :**

పాత వార్తాపత్రికల కత్తిరింపుల ద్వారా అల్లర్లు, హింసాత్మక ఆందోళనల వార్తలను తీసుకొని అందులో ఎన్ని వాహనాలు, బస్సులు ధ్వంసమైనవి, సార్వజనిక ఆస్తులకు ఎంత నష్టం వాటిల్లింది, వీటిద్వారా మన డబ్బే ఎంత వృధా అయిందో ఒక అంచనా వేయండి.

ప్రజలు అలా ఎందుకు ప్రవర్తిస్తారు? సార్వజనిక ఆస్తులకు ఎందుకు నష్టం కలిగిస్తారు? అందుకోసం మనం జనసమూహ మనస్తత్వం గురించి తెలుసుకొందాం.

- విధ్వంసం జరిగిన వార్తల నుంచి విద్యార్థులు నష్టాన్ని అంచనా వేయుటకు సహాయపడండి.
- ప్రభుత్వ సొమ్ము అనగా ప్రజల సొమ్మేనని తెలియజేయండి.
- జనసమూహ మనస్తత్వం యొక్క మరిన్ని ఉదాహరణలను వెదకుటకు విద్యార్థులకు సహాయం చేయండి.

**జనసమూహ మనస్తత్వం :**

ప్రజల మనస్సులో కొన్ని విషయాల పట్ల ఒక రకమైన అంతర్గత కోపం ఉంటుందని చాలాసార్లు మనకు కనిపిస్తుంది. అల్లర్లు లేక ఆందోళనల కారణంగా అది బయటపడుతుంది. అదే విధంగా చాలాసార్లు కొందరు వ్యక్తులు, ప్రజల మనోభావనలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తారు. వాటిని విని కూడా ప్రజలు ఒక తీవ్రమైన కృత్యం చేయవచ్చును.

అల్లర్లలో చాలామంది భాగస్వాములగుట వలన సంభవించే నష్టానికి మేము బాధ్యులం కామని ప్రతి ఒక్కరు భావిస్తారు. జన సమూహంలో తమ ముఖం, తమ గుర్తింపు సులభంగా దాగి ఉంటుంది. అందువలన ఒకరకమైన భద్రత లభిస్తుంది కావున తీవ్రస్థాయి కృత్యాలను చేయు ధైర్యం కూడా పెరుగుతుంది.

- ఈ విధంగా సార్వజనిక ఆస్తులకు నష్ట కలుగజేయడం మీకు సరియైనదనిపిస్తుందా?
- ప్రాచీన కట్టడాలు, కోటలపై ఏవో పిచ్చిరాతలు రాయడం, బస్సుల్లోని సీట్లు చీల్చడం, త్రోవలో, పరిశుభ్రమైన చోట ఉమ్మివేయడం, కాలకృత్యాలు బహిరంగ ప్రదేశంలో చేయడం వంటివన్నీ సార్వజనిక ఆస్తులకు నష్టం వాటివల్ల జేయు ఉదాహరణలు.
- మీ దృష్టికి ఇంకా ఇటువంటి ఉదాహరణలు వచ్చాయా?
- సార్వజనిక ఆస్తులకు నష్టం కలిగించుటవలన ప్రజాస్వామ్యం యొక్క ఏ ప్రాథమిక విలువకు ఆటంకం కలుగుతుంది?

## 4. సత్యం మరియు వ్యక్తిగత అభిప్రాయం

నవీన్ మరియు జార్జ్ ఇద్దరు మిత్రులు. ఒకరోజు నవీన్ భారతదేశంలోని 'అ' ఆటగాడు ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాడు అని అంటాడు. దానికి జార్జ్ అలా కాదు ఆస్ట్రేలియాలోని 'బ' ఆటగాడు ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాడు అని అంటాడు. దానికి నవీన్ బాధపడతాడు. జార్జ్‌కు భారతదేశంపై ప్రేమ లేదు, అతడు అసత్యవాది అని అతనికి అనిపిస్తుంది. అందువల్ల అతనికి జార్జ్‌తో పెద్ద తగవు అవుతుంది.

'ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాడు ఎవరు?' అను విషయంపై ప్రతి ఒక్కరికి తమ వ్యక్తిగత అభిప్రాయం వేరుగా ఉండవచ్చును. ఈ విషయంలో ఒక్కటే శాశ్వత సత్యంగా ఉండక పోవచ్చును. అత్యుత్తమ ఆటగాన్ని విశిష్ట అభిలక్షణాలతో నిర్ణయింప వచ్చును.

### 5. సమాచారాన్ని పరిశీలించక పోవడం

పవన్ యొక్క పొలానికి నిప్పంటుకొన్నది. ఆ నిప్పు ఇతరులు పెట్టారని అతనికి తెలిసింది. అతడు తనవారిని తీసుకొని వెళ్ళి ఇతరుల పొలాలను నష్టపరుస్తాడు. పోలీసులకు ఫిర్యాదువెళ్తుంది. వారి దర్యాప్తులో పవన్ యొక్క పొలానికి దావానలం వల్ల నిప్పంటుకొందని తేలుతుంది. పవన్‌కు శిక్ష పడుతుంది. మనకు లభించిన సమాచారాన్ని పరిశీలించి చూడక కేవలం ఒకేఒక సమాచారంపై విశ్వాసం ఉంచడంతో మనం ఇతరులపై అన్యాయం చేయుటకై అంతిమ నిర్ణయం తీసుకొని హింసాత్మక కృత్యం చేయడానికి అవకాశం కలుగుతుంది.

### 7. చిన్నచిన్న వ్యక్తిగత కృత్యాలు వాని విస్తృత పరిణామం.

వివిధ మాధ్యమాల ద్వారా మరియు పాఠశాలల ద్వారా చేసిన జనజాగృతి వలన టపాకాయలు కాల్చు మోతాదు మరియు దానివలన జరిగే కాలుష్యం మెల్లమెల్లగా తగ్గుతుందని తెలుస్తుంది. అనగా ప్రతి పౌరుడు తనవంతుగా చేసిన చిన్నచిన్న కృత్యాలు కూడా దేశస్థాయిలో గొప్ప పరిణామాన్ని కలిగిస్తాయి లేక కలిగింపవచ్చును.

**చిన్నచిన్న వ్యక్తిగత కృత్యాలు వాని విస్తృత పరిణామం - కొన్ని ఉదాహరణలు**



- ఎక్కడయితే విద్యుత్తు, నీరు వంటి సౌకర్యాలు అధికంగా లభిస్తాయో అక్కడ వారు వాటిని పొదుపు చేసినట్లయితే ఆ వనరులు ప్రతిఒక్కరికి కావలసిన పాళ్ళలో లభిస్తాయి.
- మనకు చాలా చౌకగా సార్వజనిక రవాణా సాధనాలు (బస్సు, ట్రేన్, మొదలగునవి) అందుబాటులో ఉంటాయి. మనం ఆ సాధనాలను అత్యధికంగా వినియోగించినట్లయితే వ్యవస్థకు అందునుంచి ఆర్థిక లాభం కలుగుతుంది. దానిద్వారా మనకు చాలామంచి సాధనాలు లభించవచ్చును.
- మనం పన్ను చెల్లిస్తాం, ఓట్లువేస్తాం. ఈ అంశాలు సైతం ప్రతిఒక్కరు ప్రామాణికంగా చేసినట్లయితే దేశం పురోభివృద్ధి చెందుటకు దోహదపడుతుంది.

### 8. బాధ్యతాయుత పౌరుడెవరు?

ఇప్పటివరకు జరిగిన చర్చానుసారం కిందివానిలో ఏ వ్యక్తిని మీరు బాధ్యతగల పౌరుడని అంటారు?

- ఓటు వేయని వ్యక్తి.
- ప్రామాణికంగా తన రోజువారి పనులు అన్ని నియమాలను పాటిస్తూ చేసే వ్యక్తి.
- తనకు దేశంపట్ల చాలా అభిమానం ఉన్నదని చెప్పును కాని దారిలో ఉమ్మివేసే వ్యక్తి.
- సిగ్నల్ పాటించని వ్యక్తి.
- ఒక సమూహానికి వ్యతిరేకంగా మరొక సమూహంలో అసంతృప్తిని పెంచి చీలిక తేవడానికి ప్రయత్నించే వ్యక్తి.
- తన వద్ద పనిచేసే ఉద్యోగులను తక్కువగా భావించే వ్యక్తి.
- అందరితో కలసిమెలసి ప్రవర్తించు వ్యక్తి.



## అర్థం చేసుకోండి

కేవలం దేశ పౌరునిగానే కాకుండా కుటుంబ సభ్యునిగా, పాఠశాల విద్యార్థిగా కూడా మనం సమాజంలోని ఒక భాగంగా ఉంటాం. అక్కడ కూడా మనం ఒకరితోనొకరం కలిసిమెలిసి ఉండవలసి వస్తుంది.

మరి ఈ అన్ని చోట్ల కూడా ప్రజాస్వామ్యం కేవలం ప్రభుత్వ వ్యవస్థవరకే పరిమితం కాకుండా అది ఒక జీవనశైలిగా ఉండాలి!

## 9. ఇంటిలోని ప్రజాస్వామ్యం

ప్రతి విద్యార్థి కింది ప్రశ్నావళిని స్వయంగా సాధించి తమ ఇంటి గురించి ఏ దృశ్యం ఎదురుగా నిలుస్తుందో దానిపై ఆలోచించండి. మీరు భావించినచో ఈ ప్రశ్నావళిని రహస్యంగా ఉంచుకోవచ్చును.

| ఇంటిలోని ప్రజాస్వామ్యం | పూర్తిగా సమ్మతం | సమ్మతం | అసమ్మతం | పూర్తిగా అసమ్మతం |
|---|---|---|---|---|
| ఒకరినొకరు అవమానపరచుకోరు. | | | | |
| పెద్ద నిర్ణయం తీసుకొంటున్నపుడు అందరి అభిప్రాయాలు తీసుకోబడును. కనీసం వినిపించుకోవడం జరుగును. | | | | |
| ఆర్థిక ప్రణాళికలో చిన్నదైనప్పటికి మీ భాగస్వామ్యం ఉంటుంది. | | | | |
| ఇంటిలోని పురుషులు కూడా వంటలో, ఇంటిపనుల్లో వీలైనంత సహాయం చేస్తారు. | | | | |
| ఇంటిలోని స్త్రీలు సైతం వీలైనంత మేరకు బయటి పనులు కూడా చేస్తారు. | | | | |
| ఇంటిలో నివసించుటకు కొన్ని నిర్ధారించుకొనిన నియమాలు మీ తల్లిదండ్రులతో బాటు అందరికి సమానంగా ఉన్నాయి. | | | | |
| ఒక విషయంపై భేదాభిప్రాయాలు ఉన్నట్లయితే సామరస్యంతో పరిష్కరింప బడతాయి. | | | | |
| మీ సోదరుల/సోదరీమణులతో మీతో ప్రవర్తించిన విధంగానే నడచుకొంటారు. బాలబాలికలందరు సమానమని భావిస్తారు. | | | | |
| ఇంటిలోని సౌకర్యాలు ఉపయోగించుకొనే హక్కు అందరికి సమానంగా ఉంటుంది. | | | | |

### కొంచెం గమ్మత్తు చేద్దాం

ఇటువంటి ప్రశ్నావళి మీ పాఠశాల గురించి తయారు చేయవచ్చునా? జట్లుగా విభజించి ప్రశ్నావళి తయారు చేయండి. మీకు మీలోగాని, మీ ఇంటిలో లేక పాఠశాల వాతావరణంలో గాని ఏవైనా మార్పులు చేయవలసిన అవసరం ఉన్నదా?

## 1. అర్థం చేసుకోండి

ప్రజాస్వామ్య జీవనశైలి యొక్క నాలుగు విలువలను బాగుగా అర్థంచేసుకోండి. (అందులో కొన్ని సమస్యలున్నట్లయితే ఉపాధ్యాయున్ని అడగండి)

## 2. గుర్తించండి.

మీరు నింపిన ప్రశ్నావళినుంచి మీలో కొన్ని మార్పులు చేసుకోవలసిన అవసరం కలుగుతుందా? ఇంటిలోని వాతావరణం లేక పాఠశాల వాతావరణంలో ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారం మార్పులు అవసరమవుతాయా?

## 3. సవాలు చేయండి.

కుటుంబంలో ఏవైనా మార్పులు తీసుకురావలసి వస్తే మీ తల్లిదండ్రులతో ప్రజాస్వామ్య సిద్ధాంతాల గురించి చర్చించండి. పాఠశాల విషయంలో మార్పులు చేయుటకోసం ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయునితో మాట్లాడండి. స్వాతంత్ర్యం మరియు బాధ్యతలను ఎలా సమ్మిళితం చేయవచ్చునో ఆలోచించండి.

## 4. అమలు చేయండి.

మీరు నిర్ణయించిన మార్పులను అమలులోనికి తీసుకరండి. ఒక ప్రయోగం విజయవంతం కాకపోతే దానిపై చర్చించి ఏకాభిప్రాయంతో అందులో మార్పులు చేయండి.

FKJEK3

## మూల్యాంకనం (ప్రాధాన్యత 15%)

| అభిలక్షణాలు | ఉత్తమం (చాలా బాగుంది) | సరియైనది (సంతృప్తికరం) | సరిగాలేదు (అసంతృప్తికరం) | మార్కులు |
| --- | --- | --- | --- | --- |
| సొంత ఇంటిలోని పరిస్థితులకు సంబంధించిన ప్రశ్నావళి. | సొంత ఇంటిలోని పరిస్థితులకు సంబంధించిన ప్రశ్నావళి ప్రామాణికంగా నింపారు. ఎక్కడయితే ప్రజాస్వామ్య జీవనశైలి పాటించబడుట లేదో దాని గురించి ఏం చేయవచ్చునో ప్రణాళిక సిద్ధం చేశారు. | ప్రశ్నావళి నింపారు కాని ఎక్కడ ప్రజాస్వామ్య జీవనశైలి పాటించబడలేదో దాని గురించి ఏమి చేయలేదు. | ప్రశ్నావళిని నింపలేదు | |
| ఇతర దేశాల ప్రభుత్వ వ్యవస్థ | ఇతర దేశాల ప్రభుత్వ వ్యవస్థ గురించి స్పష్టమైన పదాలతో వ్రాయవచ్చింది. అదేవిధంగా వాటిలోని భేదాన్ని గుర్తించవచ్చింది. | ఇతర దేశాల ప్రభుత్వ వ్యవస్థ గురించి వ్రాయవచ్చింది కాని వాటిలోని భేదాన్ని గుర్తించరాలేదు. | సమాధానాలు అసంపూర్ణ రాశారు. | |
| ప్రజాస్వామ్యానికి ఆటంకం కలిగించే అంశాలు | ప్రజాస్వామ్యానికి ఆటంకం కలిగించే అంశాలపై చర్చలో క్రియాశీల భాగస్వాములై స్పష్టమైన పదాలలో ఆలోచనలు ప్రతిపాదించారు. | చర్చలో భాగస్వాములైనారు. | అడిగిన మీదట సాధారణ శైలిలో సమాధానాలు ఇచ్చారు. | |
| తరగతి కృత్యంలో భాగస్వామ్యం | పాఠంలోని అన్ని కృత్యాలు ఉత్సాహంగా పూర్తి చేశారు. (క్రియాశీల భాగస్వామ్యం) తరగతి కృత్యాన్ని నోటు పుస్తకంలో పూర్తిచేశారు. | పాఠంలోని అన్ని కృత్యాలను పూర్తి చేశారు. | మరొక విద్యార్థి నోటుపుస్తకం చూసి కృత్యాలు పూర్తి చేశారు. | |


ఒక రోజు నిశాను వైద్యశాలలో చేర్చవలసి వచ్చింది.
ఎవరో ఆమెను ఆమె బరువు గురించి గేలిచేయడంతో ఆమె డైట్ చేయసాగింది. ఆమె సొమ్మసిల్లి పడిపోయింది.
కాని అంత తీవ్రమైన ఉపవాసం ఎందుకు చేయాలి?
నాకు వెంటనే ఆదర్శవంతమైన బాలికవలె కనిపించాలని ఉందని అన్నది-సన్నగా
బాప్‌రే! మరి ఆదర్శవంతమైన బాలుడు ఏ విధంగా కనిపిస్తాడు?
ధృఢంగా మరియు లావుగా... అదే విధంగా నిర్ణయింపబడింది.
నిర్ణయింపబడిందా? ... కాని ఎవరు నిర్ణయించారు?
ఆ.... నిజంగా .... ఎవరు నిర్ణయించారు.

# 2 నేను మరియు మాధ్యమాలు-1




ఎవరికి మాధ్యమాలపై స్వాధీనత ఉంటుందో వారికి తమ మనసుపై స్వాధీనత ఉంటుంది.

**ఉద్దేశాలు :**

1. విద్యార్థులు సమాచార మరియు ప్రసార మాధ్యమాలు అంటే ఏమిటో సొంత మాటల్లో చెప్పగలుగుట.
2. సమాచార మరియు ప్రసార మాధ్యమాల వలన జరిగే పరిణామాలను సొంత మాటల్లో చెప్పగలుగుట.
3. సమాచార మరియు ప్రసార మాధ్యమాల వలన జరిగే ఉపయోగాలను గుర్తించగలుగుట.
4. కౌమారదశ మెదడు యొక్క ప్రత్యేకతను సొంతమాటల్లో చెప్పగల్గుట.
5. వ్యసనమనగానేమి? దాని యొక్క శారీరక, భావనిక మరియు ఆర్థిక పరిణామాలు ఏమిటో సొంత మాటల్లో చెప్పగలుగుట.
6. వ్యసన బానిసత్వంతో పోరాడే కొన్ని మార్గాల గురించి తెలుసుకొనుట.

## 1. మాధ్యమాలు అనగా నేమి?

'మాధ్యమం' అను పదాన్ని మీరు ఎప్పుడూ వింటూ ఉంటారు. మీఅభిప్రాయం ప్రకారం 'మాధ్యమం' అని దేనిని అంటారు? మీ రోజువారీ జీవితంలో 'మాధ్యమం' అను పదం ఎక్కడ ఉపయోగింప బడుతుంది? కింద (ఇవ్వబడిన ప్రకారం దానియొక్క) చిత్రాకృతి ఇవ్వబడింది. కొన్ని ఉదాహరణలను మీ నోటు పుస్తకంలో తయారు చేయండి.

1. 'మాధ్యమం' అనగా ఏమిటి అనుదాని గురించి విద్యార్థులతో చర్చించండి. కింది చిత్రాకృతిని తయారు చేయండి.
2. వివిధ మాధ్యమాల వ్యాఖ్యలనుంచి ప్రారంభించి విద్యార్థుల దృష్టిని సమాచారం మరియు ప్రసార మాధ్యమాల వైపు మళ్ళించండి.

**మాధ్యమం**

**1. పదం యొక్క అర్థం**
..................................

**2. ఎక్కడ ఉపయోగింపబడుతుంది.**
ఉదా. మరాఠీ మాధ్యమ పాఠశాల
..........................................

**3. రకాలు**
ఉదా. చిత్రాలు, కవితలు, భాషలు అనునవి భావవ్యక్తీకరణ మాధ్యమాలు
..........................................

**4. మాధ్యమాల ప్రాముఖ్యత**
ఉదా. TV వలన ప్రపంచమంతటా వార్తలు మరియు దృశ్యాలు కనిపిస్తాయి.
..........................................

**5. ఇతరములు**
ఉదా. చెక్, డిమాండ్ డ్రాఫ్ట్ అనునవి ఆర్థిక వ్యవహారాల మాధ్యమం
..........................................

## అర్థం చేసుకోండి

సమాచార ప్రసార మాధ్యమాలు అనగా దేనినుంచి సమాచారం ప్రజల వరకు చేరవేయబడుతుందో అటువంటి మాధ్యమాలు. ఉదా. వార్తాపత్రికలు, మాసపత్రికలు, టి.వి., ఇంటర్‌నెట్, రేడియో, డాక్యుమెంటరీలు, గోడపత్రికలు మొదలగునవి ఈ మాధ్యమాలు ముఖ్యంగా ప్రజల వరకు సమాచారం, ఆలోచనలను చేరవేయుటకొరకు ఉపయోగింపబడును.

### మీ దగ్గరకు సమాచారం ఎలా చేరుతుంది?

1. ప్రపంచ వ్యాప్తంగా జరిగే సంఘటనలు మీకు ఎలా తెలుస్తాయి?
2. మార్కెట్లోకి వచ్చిన కొత్తకొత్త ఉత్పత్తులు, వస్తువులు మీకు ఎలా తెలుస్తాయి?
3. ప్రస్తుతం పేరెన్నికగన్న ఫ్యాషన్ మీకు ఎలా తెలుస్తుంది?
4. దేశంలోని వివిధ సుప్రసిద్ధ వ్యక్తుల ఆలోచనలు మీకు ఎలా తెలుస్తాయి?

ఇవ్వబడిన ప్రశ్నలపై విద్యార్థులతో చర్చించి సమాధానాలను నోటుపుస్తకంలో రాయమని చెప్పండి. ఏ ప్రసార మాధ్యమాలను అధికంగా ఉపయోగిస్తారను విషయంపై వారితో చర్చించండి. ఉదా. వార్తాపత్రికలు చదువుతారా?




### మాధ్యమాల గురించి కొంచెం ఆలోచిద్దాం.

సమాచార మరియు ప్రసార మాధ్యమాలు కేవలం సమాచారాన్ని అందించే పనినే చేస్తాయా?

1. వార్తా పత్రికలో వార్తలు గాకుండా ఇంకా ఏమేమి ముద్రించబడి ఉంటాయి? వార్తా పత్రికలోని సంపాదకీయంలో ఏమి ఇవ్వబడి ఉంటుంది?
2. టి.వి.లో మనోరంజన కార్యక్రమాలు గాకుండా ఇంకా ఏమేమి కార్యక్రమాలు చూపబడతాయి?
3. సినిమా ప్రారంభంలో ప్రాయోజకులు అను శీర్షిక కింద కొన్ని పేర్లు ఇవ్వబడి ఉంటాయి. వారి పని, ఆ పనియొక్క ప్రాముఖ్యత ఏమిటి?
4. మీరు ఎప్పుడైనా ఒకే వార్తను వివిధ న్యూజ్ చానెల్స్‌లో చూశారా? ఆ వార్తలు ఒకే పద్ధతిలో చూపించబడునా లేక వేరు వేరుపద్ధతుల్లో చూపించబడునా?

ఇవ్వబడిన ప్రశ్నలపై విద్యార్థులతో చర్చించి నోటుపుస్తకంలో రాయండి.

మాధ్యమాలు మనకు కేవలం సమాచారం మాత్రమే అందించకుండా విశేష సందేశాలు కూడా చేరవేస్తుంటాయనే జ్ఞానాన్ని విద్యార్థులకు కలిగించండి.

### కొంచెం గమ్మత్తు చేద్దాం

**మీరు ఎలా ఎంపిక చేస్తారు?**

1. మీ ఇంటిలో ఏ సబ్బు, పేస్టు, నూనె, క్రీం తెస్తారు?
2. మీకు ఏ రకమైన దుస్తులు ధరించడం స్టైలిష్‌గా అనిపిస్తుంది?
3. అందంగా కనిపించడానికి మీ వద్ద ఏయే వస్తువులు కచ్చితంగా ఉండాలని మీకు అనిపిస్తుంది?
4. ఒక యువకుని/యువతిలో ఏయే గుణాలు ఉండడం అవసరమని మీరు భావిస్తారు?

ఇవ్వబడిన ప్రశ్నలను అడిగి సొంత సమాధానాలను రాయమని విద్యార్థులకు చెప్పండి. ఎవరికైనా ఇష్టం ఉంటే వారు ముందుకు వచ్చి చెప్పండి.

మీ ఇష్టాలు, ఎంపికలపై ప్రకటనలు, ప్రసార మాధ్యమాల ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందేమో అను విషయంపై విద్యార్థుల దృష్టిని మళ్ళించండి.

**పై ప్రతి విషయం గురించి మీకు ఏం అర్థమయింది? వాటిని నీవు ఎక్కడ చూసావు? అవే అంశాలను ఎలా/ఎందుకు ఎంపిక చేశారు? మనం ఇలాగే ఉండాలని మీరు ఎలా నిర్ణయించుకొన్నారు?**

### మాధ్యమాల ప్రభావం



వివిధ సమాచార మరియు ప్రసార మాధ్యమాల పరిణామం మనపై తెలిసో తెలియకో పడుతుంటుంది. ప్రకటనల్లో చూపించిన వస్తువులు మనకు కావాలనిపిస్తుంది. వార్తాపత్రికల్లోని సంపాదకీయాలు, టి.వి.ల్లో చూపించిన వార్తలు మరియు ఆలోచనల వలన మనం చాలా ప్రభావితం అవుతాం. సినిమాల్లో చూపించిన నటీనటుల దుస్తులు, ప్రవర్తనలను మనం తెలిసీ తెలియక అనుకరిస్తాం. ఈ ప్రభావం పరిమితులు దాటిననూ దాని గురించి జాగరూకులం కాకపోతే మన యొక్క ముఖ్యమైన నిర్ణయాన్ని మనకు తెలియకుండానే ఇతరులకు కావలసినట్లు తీసుకొని మన జీవనం యొక్క పగ్గాలు మన చేతులనుంచి జారవిడుస్తాం.

### మనపై జరిగే మాధ్యమాల పరిణామం

#### 1. న్యూనతా భావం ఏర్పడడం

### కొంచెం గమ్మత్తు చేద్దాం

మీ అమ్మా నాన్నలను, బామ్మ తాతయ్యలను కిందిప్రశ్నలు అడగండి –

1. వారు తలవెంట్రుకలలోని చుండ్రు కొరకు ఏ శాంపూ వాడేవారు?
2. వారు ఏ కండిషనర్ వాడేవారు?
3. వారి టూత్‌పేస్ట్‌లో ఏయే అంశాలు ఉండేవి?
4. వారికి చామనఛాయ మరియు ముఖంపైగల మొటిమల గురించిన ఆత్మన్యూనత కలిగేదా?

విద్యార్థులతో చర్చించండి. ప్రక్కన ఇవ్వబడిన సమస్యలు ముఖ్యమైనవని ఇప్పుడు మీకు అనిపిస్తుందా? అనిపిస్తే ఎందుకు?

కింది నమూనా ప్రకటనను చదవండి. అందునుంచి ఏ సందేశం ఇవ్వబడుతుందో చెప్పండి –

1. ఒక అబ్బాయి సాధారణ దుస్తులు ఉపయోగించినప్పుడు అతనికి దుండగులను ఎదిరించరాదు. అతడే 'అబక' కంపనీ దుస్తులు ఉపయోగిస్తే అప్పుడు అతనిలో ధైర్యం వస్తుంది.
2. ఒక అబ్బాయి శీతలపానీయం త్రాగినప్పుడు అతనివైపు ఎవరూ చూడరు. కాని అదే అబ్బాయి 'కఖగ' శీతలపానీయం త్రాగినప్పుడు అందరు అతనికి మిత్రులౌతారు.
3. ఒక కుటుంబానికి చిన్న బండి ఉన్నప్పుడు వారి కాలనీలో ఎవరూ వారికి ప్రాముఖ్యత ఇవ్వరు. అదే కుటుంబం ఖరీదైన పెద్దబండి తీసుకున్నప్పుడు వారింటికి ప్రజలు వరుస కడతారు.

ఇవ్వబడిన ప్రకటననుంచి ఏ సందేశం మనకు చేరవేయ బడుతుంది?

ధైర్యం ఉండడం, మిత్రులను చేసుకోవడం, పరిచయాలు పెంచుకోవడం అనునవి ఏదేని ఉత్పత్తిని కొనగోలుచేసి/ఉపయోగించి సాధించ వచ్చునా? అని విద్యార్థులతో చర్చించండి.



## కొంచెం గమ్మత్తు చేద్దాం

ఈ సాధారణ వస్తువుల ప్రకటన చేస్తున్నప్పుడు వారికి ఏ అనుభవం కలిగింది? అను విషయంపై విద్యార్థులతో చర్చించండి.

విద్యార్థుల సమూహాలను తయారు చేయండి. వారికి సేఫ్టీపిన్‌లు, దువ్వెనలు కూరగాయలు, పండ్లు మొదలగు వాటి ప్రకటనలను తయారు చేయమని చెప్పండి వాటిని ప్రదర్శించండి.

### అర్థం చేసుకోండి

చాలాసార్లు ప్రకటనల మాధ్యమం ద్వారా మన జీవనం ఎంత తక్కువ స్థాయిలో ఉందో మనలో ఎలాంటి లోపాలు ఉన్నాయో అనునదే మనపై ముద్రించబడుతుంది. అందువలన అవసరం లేని వస్తువులు కూడా కొనుగోలు చేయాలనిపిస్తుంది. అదేవిధంగా ఈ అవసరం లేని వస్తువులను తయారు చేయుటకొరకు ప్రకృతిలోని చాలా వనరులు వృధా చేయబడతాయి. అవసరం లేని వస్తువులు/అంశాలు ఖరీదు చేయడం వలన దాని పరిణామం ప్రకృతిపై ఎలా పడుతుందో తెలుసుకోవడానికి ఇంటర్‌నెట్ సహాయం తీసుకోండి.

అందువలన ఏదేని కొత్త వస్తువు ఖరీదు చేస్తున్నప్పుడు తనకు తాను కింది ప్రశ్నలు వేసుకోవాలి.

1. ఈ వస్తువు మనకు నిజంగా అవసరమేనా?
2. ఈ వస్తువును ఖరీదు చేయకపోతే మనకేమయినా బాధ కలుగుతుందా?
3. ఈ ఉత్పత్తి వలన ప్రకృతికి నష్టం వాటిల్లదు కదా? అలా జరిగినట్లయితే ఈ ఉత్పత్తికి ఏదైనా ప్రత్యామ్నాయం ఉందా?
4. మనం ఈ ఉత్పత్తి ప్రకటనను చూసి దానిని ఖరీదు చేయడం లేదు కదా?

'స్టోరీ ఆఫ్ స్టఫ్' అను చలన చిత్రాన్ని విద్యార్థులకు చూపించి దానిపై చర్చించండి.

మనం ఏం చేయగలమో దాని గురించి చర్చించండి.

## కొంచెం గమ్మత్తు చేద్దాం

చర్చించండి –

1. ఇవ్వబడిన వార్తలలో ఏం వ్యత్యాసం కనిపిస్తుంది?
2. ఇవ్వబడిన వార్తల్లో ఆ విశిష్ట వార్తలు చదివిన వారిపై ఏమి పరిణామం కలుగుతుండ వచ్చును?

"ఫీసు పెంపు యొక్క పరిణామం : ఇంజనీరింగ్ శాఖలో సీట్లు ఖాళీ"

"పిల్లల దృష్టి కళలు మరియు వాణిజ్య శాఖవైపు, ఇంజనీరింగ్ నుంచి వెనుదిరిగారు"

"ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలు తగ్గాయి"

ఒకే సంఘటన గురించి ఉన్న ఈ వార్తలను పోల్చండి.

## 2. మన వరకు చేరే వార్తలు

విద్యార్థులతో చర్చించండి –

1. వార్తల్లో/సంపాదకీయాల్లో ఏదేని వ్యత్యాసం అనిపించిందా?
2. జవాబు అవును అయితే ఎలాంటి వ్యత్యాసం?
3. ఆ వ్యత్యాసం వలన చదివేవారిపై ఎలాంటి పరిణామం జరుగుతుందని భావిస్తారు?

**చేసి చూడండి.**

మూడు నుంచి నాలుగు వేరువేరు వార్తాపత్రికల్లోని ఒకే వార్తకు సంబంధించిన వార్తలు/సంపాదకీయాలు చదవండి. అందులో ఏదైన వ్యత్యాసం అనిపించినట్లయితే దానిని నమోదు చేయండి.

## అర్థం చేసుకోండి

భారతదేశంలో దూరదర్శిని మాదిరిగానే వార్తలు అందించే ఇతర యాజమాన్య వాహినులు, యాజమాన్య వార్తాపత్రికలు, మాసపత్రికలు, పక్షపత్రికలు కూడా ప్రచురింపబడుతుంటాయి. అందులో ప్రతి ఒక్కరికి తమ రాజకీయ, సామాజిక పాత్ర లేక ఆర్థిక ప్రయోజనాలు ఉండవచ్చును. వాటిని వారికి అందుబాటులోనున్న మాధ్యమాల ద్వారా ప్రస్తావిస్తారు. అందువలన మనం చాలా జాగ్రత్తగా ఉండడం అవసరం. కేవలం మాధ్యమాలలో వచ్చే సమాచారంపై విశ్వాసం ఉంచక, వాస్తవంగా ఒక వార్తను చూసి విశ్లేషించి స్వయంగా మన కోసం అన్వయించుకోవడం చేయగలగాలి.

## 3. పురుషుల ప్రతిమ (వ్యక్తిత్వం)

### కొంచెం గమ్మత్తు చేద్దాం

మీరు ఇప్పటివరకు చూసిన చలనచిత్రం ఎనిమిదవది. అందులోని కథానాయకుడు (హీరో) ఎనిమిదవవాడు. మీకు సినిమాలోని కథానాయకునివలె కావాలని మనస్పూర్తిగా అనిపిస్తుందా? మీరు ఎప్పుడైనా హీరో మాదిరిగా నడుచుకోవాలని అతనిని అనుకరించే ప్రయత్నం చేశారా? ఒక హీరో యొక్క ఏ అభినయాన్ని అనుకరించాలని మీకు అనిపిస్తుంది?

ఇవ్వబడిన అంశాలపై విద్యార్థులతో చర్చించండి. అందులో ఏ విద్యార్థులు ముందుకువచ్చి తమ అనుభవాలను చెప్పడానికి ఇష్టపడతారో వారికి అవకాశం ఇవ్వండి. విద్యార్థులను చెప్పమని అడక్కండి. తమతమ నోటుపుస్తకాల్లో విద్యార్థులు తమ అనుభవాలను రాసిన కూడా నడుస్తుంది.

చలన చిత్రంలోని కథానాయకులు సాధారణంగా కింది వాటిలో ఏమేమి చేస్తారో వాటిపై (✓) గుర్తు చెట్టండి –

1. సిగరెట్టు త్రాగడం.
2. మద్యం సేవించడం.
3. మాదక ద్రవ్యాలు సేవించండం.
4. కొట్లాటలు పెట్టుకోవడం.
5. ఆడపిల్లల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేయడం.
6. చాలావేగంగా వాహనం నడపడం.



7. ప్రాణాలకు తెగించి స్టంట్ చేయడం.

8. రహదారి నియమాలు ఉల్లంఘించడం.

9. ఖరీదైన దుస్తులు, గాగల్, గడియారాలు ధరించడం.

10. ఇతరములు (రాయండి.)

1. విద్యార్థులు తమ నోటుపుస్తకంలో గుర్తులు పెట్టిన అంశాలను రాయమని చెప్పండి.
2. హీరో ఈ అన్ని అంశాలను సినిమాలలోనే ఎందుకు చేశాడు? అని విద్యార్థులతో చర్చించండి.
3. ఇటువంటివేమీ చేయని హీరో మనకు నచ్చుతాడా? ఎందుకు?

## అర్థం చేసుకోండి

హీరోగా, కొడుకుగా మన ముందు హీరో వ్యక్తిత్వం సమర్థవంతుడుగా, అధికారం చలాయించువానిగా. నిర్భయునిగా, ఇతరుల భావనలను లెక్క చేయని వానిగా, అతని వద్ద అన్ని సమస్యలకు నివారణోపాయాలున్నవానిగా, అతడెప్పుడూ ఓటమి నెరుగనివానిగా చిత్రించబడతాడు. అటువంటి వ్యక్తిత్వం యువకులకు నచ్చుతుంది. అలా కావాలనిపిస్తుంది. ఈ వ్యక్తిత్వాన్ని తయారుచేయుటలో మాదక ద్రవ్యాలు, సిగరెట్ త్రాగడం, నియమాలను ఉల్లంగించడం, వెంటబడడం వంటి అన్ని కృత్యాలు పొందుపరచబడి ఉంటాయి. అదేవిధంగా హీరోకు కావలసినవన్నీ దొరికేటట్లుగా చలన చిత్రం నిర్మించబడుతుంది.

## కొంచెం గమ్మత్తు చేద్దాం

కింది ప్రకటనలను చదవండి–

1. 'పఫబ' బైక్స్, ఎవరికైతే భయం వేయదో వారికోసం!
2. ''టఠడ' గడియారాలు... చాలా ప్రభావం చూపుతాయి!
3. 'అబక'.. కేవలం చురుకైన పిల్లల కోసం!

మీరు చూసిన ఇటువంటి ప్రకటనల జాబితా తయారు చేయండి.

విద్యార్థులతో కింది అంశాల ఆధారంగా చర్చించండి –

1. ప్రతి ప్రకటన నుండి ఏమి సూచించే ప్రయత్నం చేయబడింది?
2. ఈ ప్రకటనలను చూసిన వారిపై ఎలాంటి ప్రభావం పడుతుంది?
3. ఈ ప్రకటనల్లో చెప్పబడిన విషయాలు నిజమైనవేనా?
4. మీకు తెలిసిన ఇంకా ఇటువంటి ఏయే ప్రకటనలు ఉన్నాయి?



**కొంచెం ఆలోచించండి.**

**మన దేశంలో అనేక మంది స్త్రీ పురుషులు కీర్తి గడించారు. వారు కేవలం సాహసోపేత సమర్థవంతులేగాక న్యాయపక్షం వహించి, ప్రజలను రక్షించు వారు కూడా. శక్తివంతులు, సమర్థవంతులైన స్త్రీ/పురుషులు కావడానికి వివిధ మాధ్యమాల ద్వారా చూపబడిన అంశాలను (పనులను) చేయడం నిజంగా అవసరమా?**

మీ అభిప్రాయం ప్రకారం ఒక ఆదర్శ స్త్రీ-పురుషునిలో ఉండే గుణవిశిష్టతల గురించి ఆలోచించి రాయండి.

## 4. స్త్రీల ప్రతిమ (వ్యక్తిత్వం)



మీరు చూసిన చలన చిత్రం, దూరదర్శినిలోని ధారావాహికలను గుర్తు తెచ్చుకోండి. అందులో కథానాయిక (హీరోయిన్) ప్రతిమ (వ్యక్తిత్వం) కింది వాటిలో నుంచి ఏ రకంగా చూపించారని మీరు భావిస్తున్నారు?

1. పాటలు పాడడం.
2. నృత్యం చేయడం.
3. నిరంతరం అందంగా కనిపించుట, ఎప్పుడు ఖరీదైన దుస్తులు, బూట్లు, ఆభరణాలు ధరించి తిరగడం.
4. కష్టాల్లో ఇరుక్కోవడం, కథానాయకుని ద్వారా కాపాడబడటం.
5. ధారావాహికల్లో ఇతర స్త్రీలకు వ్యతిరేకంగా కుట్రలు పన్నడం.
6. కుటుంబంలోని పురుషులు (తండ్రి, అన్న) చెప్పినట్లుగా నడుచుకోవడం.
7. కఠిన పరిస్థితులను ఎదిరించి కీర్తిశిఖరాలను చేరుకోవడం.
8. ఇతర వివరాలు (రాయండి).

1. అంశాలను నోటుపుస్తకంలో రాయమని విద్యార్థులకు చెప్పండి.
2. ఇంతకుముందు రాసిన కథానాయకుడు -కథానాయికల పనులను పోల్చండి. మీకు ఏమి కనిపిస్తుంది?
3. చలన చిత్రాలు మరియు ధారావాహికల్లో స్త్రీల గురించి ఏ సందేశం ఇవ్వబడుతుంది?

చర్చించండి-స్త్రీలు నిజంగా ఆ విధంగా ఉంటారా? స్త్రీల యొక్క అటువంటి వ్యక్తిత్వాన్ని చూపించండం వలన చూసేవారి మనసులో ఎలాంటి పరిణామం కలుగుతుండవచ్చును?

## అర్థం చేసుకోండి

పురాతన కాలంనుంచి నడుస్తూవస్తున్న ఆలోచనాసరళి ప్రకారం శతాబ్దాలుగా స్త్రీలను రెండవస్థానంలో మరియు అబలలుగా భావించడం జరిగింది. ఒకచోట స్త్రీకి సొంత అభిప్రాయం లేనిదానిగా మరియు ఉండకూడనిదానిగా అమెకు ఎప్పుడూ పురుషుని అండ అవసరం కలిగినదిగా మరొక చోట స్త్రీయే చాలా కుట్రలు కుతంత్రాలు చేయు వ్యక్తిత్వం కలదానిగా కనిపిస్తుంది.

## కొంచెం ఆలోచించండి.

1. సినిమాలోని కథానాయికలు చాలాసార్లు కురుచ దుస్తులు వేసుకొని నడుస్తున్నట్లుగా కనిపిస్తారు.
2. ప్రకటనల్లో స్త్రీలు ఎరుపురంగు ఛాయలో కనిపిస్తేనే వారి పెండ్లి జరుగుట సాధ్యమని చూపబడుతుంది.
3. స్త్రీల ముఖంపై, శరీరంపై కొంచెమైన మచ్చ ఉంటే అది వారికి జీవన మరణ సమస్యగా ప్రకటన చూడడం వల్ల అనిపిస్తుంది.
4. బరువు తగ్గించే ప్రకటనలు సాధ్యమైనంత వరకు స్త్రీలనే లక్ష్యంగా చేస్తాయి.

మీరు చూసిన ఇటువంటి ప్రకటనల జాబితా తయారు చేయండి.

విద్యార్థులతో కింది అంశాల ఆధారంగా చర్చించండి –

1. ఇవ్వబడిన అంశాలన్నిటి ద్వారా ప్రకటనలనుంచి ఏమి సూచింపబడును?
2. ఈ ప్రకటనలు చూచే వారిపై ఎలాంటి ప్రభావం పడుతుండవచ్చును?
3. ఈ ప్రకటనల్లో చెప్పిన విషయాలు వాస్తవమైనవేనా?
4. మీకు తెలిసిన ఇటువంటి ఇంకా ఏయే ప్రకటనలు కలవు?

## అర్థం చేసుకోండి

కథానాయికగా స్త్రీ యొక్క ప్రతిమ ఎర్రగా, అందంగా, సన్నగా, ఎత్తైనదిగా చూపించబడును. ఆమె కథానాయకునిపై ఆధారపడి ఉంటుంది. ఆమె అందంగా లేకపోయినచో ఆమెకు జీవితంలో ఏమియును లభించదు. ఆమె చాలా భావనాశీలిగా, నాజూకుగా, అనుబంధాలకు విలువనిచ్చునదిగా ఉంటేనే కథానాయకునికి ఆమె నచ్చుతుంది అనే భావన కనిపిస్తుంది. అందువలన అందంగా కనిపించడమే స్త్రీ యొక్క ముఖ్యమైన పని. ఆమె ఎలా కనిపిస్తుందో దానిపైనే ఆమె సామాజిక స్థానం, ప్రాముఖ్యత ఉంటుందని యువతులు అపార్థం చేసుకొంటారు.

## 5. అందంగా మారడం మరియు అందంగా కనిపించడం.




పైన ఇవ్వబడిన రెండు మార్గాలపై చర్చించండి.

### మాధ్యమాల పరిణామం మరియు కౌమారదశ పిల్లలు

గత సంవత్సరం కౌమారదశ మెదడు కొన్ని విషయాలలో విశిష్టత కలిగి ఉంటుందని మనం నేర్చుకొన్నాం. అందులోని ముఖ్యమైన అంశాలు కింది విధంగా ఉన్నాయి –

1. **కౌమారదశలో భావనిక మెదడు అభివృద్ధి చెందుతుంది కాని వివేకవంతంగా ఆలోచించేభాగం ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలోనే ఉంటుంది. అందువలన కౌమారదశ విద్యార్థుల భావనలు తీవ్రంగా ఉంటాయి. వారికి దగ్గరలోని లాభాలు వెంటనే మరియు పెద్దవిగా కనిపిస్తాయి. కాని దీర్ఘకాలిక నష్టాలు కనిపించవు.**
2. **అందువలన వారు ప్రమాదకర కృత్యాలు చేయుటకు సులభంగా ఉద్యుక్తులౌతారు.**
3. **వారి యొక్క స్వనియంత్రణ కేంద్రం పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వలన వారికి తమ సొంత మనసును అదుపులో ఉంచుకోరాదు. వారు భావనాలోకంలో విహరిస్తుంటారు.**

విద్యార్థుల ప్రవర్తన ద్వారా కౌమారదశ మెదడు యొక్క ప్రక్కన ఇవ్వబడిన విశిష్టతలు కనిపిస్తాయా? వారితో చర్చించండి.

కౌమారదశ బాలబాలికలకు అధిక ప్రమాదం ఎలా సంభవిస్తుందో మనం సంక్షిప్తంగా తెలుసుకొందాం.



**వ్యసనాల ప్రవృత్తి :** చలన చిత్రాలు, ధారావాహికలు, ప్రకటనల్లో చూపిన వ్యసనాల ప్రవృత్తుల వలన కౌమారదశలోని బాలబాలికలు వ్యసనాలకు బానిసలయ్యే అవకాశం పెద్ద యెత్తున కలదు. అందుకోసం మొదట మనం వ్యసనాల గురించి తెలుసుకొందాం.

## వ్యసనం/ఆసక్తి (వ్యసనాధీనత)

ఒక అలవాటుకు బానిస కావడం లేక ఆ పదార్థం సేవించనిదే జీవించలేనంతగా అలవాటు పడడం. అటువంటి పరిస్థితిని 'వ్యసనం అంటుకోవడం' అని అంటారు.

### 1. వ్యసనాసక్తి యొక్క శారీరక దుష్పరిణామాలు :

నోట్లో పొగాకును పెట్టుకోవడం, నమలడం, కాల్చిన పోగాకు పొడి, పాన్‌మసాలా, గుట్కా మరియు ధూమపానం యొక్క దుష్పరిణామాలు.



### 2. మాదక ద్రవ్యాలు శరీరంపై చూపే దుష్పరిణామాలు

మత్తును కలిగించే మందులు/మాదక ద్రవ్యాల సేవనం యొక్క పరిణామం కింది చిత్రంలో చూపబడింది. మీ నోటుపుస్తకంలో మానవ శరీర ఆకృతిని గీయండి. ఆకృతి ప్రక్కన చూపబడిన పరిణామం ఏ అవయవంపై కలుగుతుందో ఆకృతిలో చూపండి.



## 3. స్వయం వికాసమా లేక స్వయం వినాశమా?




**పైన ఇవ్వబడిన రెండు మార్గాలపై చర్చించండి.**

## 4. వ్యసనం అంటుకొనే ప్రక్రియ

- గమ్మత్తు అని వ్యసనం చేయుట. వ్యసనంపై స్వాధీనత ఉందనిపించుట.
- వ్యసనంపై ఆధారపడడం పెరుగుట
- స్వాభావికంగా ఆనందంగా ఉండగలిగే మెదడు సామర్థ్యం తగ్గుట
- ఆనందంగా ఉండుటకు వ్యసనం అవసరమనిపించుట.
- వ్యక్తి వ్యసనానికి బానిస అగుట.

ఆనందాన్ని పొందడం మానవుని స్వాభావిక ప్రవృత్తి. వ్యసనం చేయడం వలన మెదడు యొక్క ఈ స్వాభావిక ప్రవృత్తి తగ్గి మనిషికి ఆనందంగా ఉండడానికి మత్తుపదార్థాల అవసరం కలుగుతుంది. వ్యసనం అనునది ఒక రోగం.



**కొంచెం ఆలోచించండి.**

- ఇటీవల పొగాకు, సిగరెట్లు, మద్యం, మాదకద్రవ్యాల వ్యసనం స్త్రీ-పురుషుల్లో పెరుగుతుంది. ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో గత 10 సంవత్సరాలలో ఆత్మహత్యల కారణాలలో దరిద్రం, అప్పులు, వరకట్నాల బలుల కంటె వ్యసనాధీనత అను కారణం వలననే ఆత్మహత్యల ప్రమాణం పెరిగింది.
- వ్యసనపరుల వ్యసనంకొరకే ప్రతిరోజు సుమారు 60 రూపాయల ఖర్చు అనగా సంవత్సరానికి 21,900 రూపాయలు. ఈ డబ్బులు విద్యకొరకు, ఇంటి అవసరాలకొరకు లేక ఇతర మంచి పనులకొరకు ఉపయోగించ వచ్చును.
- ఒక వ్యక్తికి 14 నుంచి 18 సంవత్సరాల వయసులో మాదక ద్రవ్యాలను సేవించే అలవాటు అయితే, ఆ వ్యక్తి తరువాత వ్యసనపరుడు అగుటకు 60% అవకాశం ఉంది. మరి మరోవైపు వ్యసనముక్తి ప్రమాణం ప్రపంచంలో 5-6% ఇంత తక్కువగా ఉండడం వలన మాదక ద్రవ్యాల విషయంలో చికిత్సలకంటే నిషేధం యొగ్యమైనదిగా ఉంటుంది. అనగా మత్తుపదార్థాల మొదటిరుచి చూడకుండటమే మేలు.

### 5. 'వద్దు' అని చెప్పేకళ

వ్యసనపరులు వ్యసనాన్ని కలుగజేయు ప్రతిపాదనకు 'వద్దు' అని తిరస్కరించుట నేర్చుకోండి.

**మిత్రుల/ మిత్రురాండ్ర ఒత్తిడికి తలవంచక వద్దు అని చెప్పుట**

- కండ్లల్లో కండ్లు పెట్టి వద్దు అని చెప్పండి.
- భయపడకండి మీరు ఏమి తప్పు చేయడం లేదు.
- మీ అభిప్రాయాన్ని ఇతరులకు నచ్చజెప్పాలని చూడకండి. అది మీ బాధ్యత కాదు.
- మీరు మిత్రతను తిరస్కరించడం లేదు, కాని కేవలం ఆ కృత్యాన్ని తిరస్కరిస్తున్నాం అని చెప్పండి.
- ఒక సందర్భంలో చాలా వాదన పెరుగుతుంటే ఆ సమయంలో అక్కడి నుంచి నిష్క్రమించండి.
- మీ నిజమైన స్నేహితులు ఎప్పుడూ అర్థం చేసుకొంటారు.
- మీరు వద్దు అని చెప్పినప్పటికి మీ మిత్రులు తరచుగా బలవంతపెడితే వారి స్నేహాన్ని విడిచిపెట్టండి. మీకు అటువంటి మిత్రుల అవసరం లేదు.

## 6. వ్యసనం నివారణోపాయాలు

మీకు లేక మీ పరిచయస్థునికి వ్యసనం అంటుకొన్నచో

- వ్యసనముక్తి కేంద్రాన్ని సందర్శించండి.
- వ్యసనబానిసను ఒంటరిగా ఉంచకండి. వారికి మానసిక ఆలంబన నందించండి.
- నిపుణుల సహాయం తీసుకోండి.
- అభిరుచుల్లో మనసు కేంద్రీకరించండి.
- వ్యసనపరులైన స్నేహితుల/స్నేహితురాండ్ర మిత్రతను వీడండి.

మీ ఆరోగ్య భద్రత, జీవితం యొక్క బాధ్యత మీదే.

మీకు లేక మీకు తెలిసిన వ్యక్తికి వ్యసనం నుంచి ముక్తి లభించడం కొరకు సహాయం కావలయునా? కింది ఉచిత టెలిఫోన్ నంబరుకు ఫోన్ చేయండి.

1800-11-0031

సమయం

ఉదయం 9:30 నుంచి సాయంత్రం 6:00

(ఆదివారం సెలవు)

భారత ప్రభుత్వం తరపున ఈ సహాయ సేవ ఉచితంగా లభిస్తుంది.

**చేసి చూడండి.**

తరగతిలోని విద్యార్థులను జట్టుకు 4గురి చొప్పున జట్లుగా చేయండి. వ్యసనగ్రస్తుల లక్షణాలను, అలవాట్ల విశిష్టతలను పరస్పరం చెప్పుకోండి. అదే విధంగా ఆ వ్యసన గ్రస్తులవలన వారి మరియు వారియొక్క కుటుంబ సభ్యుల సామాజిక-ఆర్థిక పరిస్థితులపై మరియు భావనిక పరిస్థితులపై ఎలాంటి పరిణామం జరిగిందో చర్చించండి. దానిపై పోస్టరు తయారు చేయండి.

మాధ్యమాల ప్రభావాన్ని విజయవంతంగా నిర్వహించుట.

## 1. అర్థం చేసుకోండి

మీ మీద పడే మాధ్యమాల ప్రభావం విషయంలో జాగ్రత్త వహించండి. దానిని బాగుగా అర్థం చేసుకోండి.

## 2. గుర్తించండి

మీ మీద మాధ్యమాల ప్రభావం ఎంత, ఎలా పడుతుందో ఆలోచించి దానిని గుర్తించడం నేర్చుకోండి. మీకు ఎప్పుడైనా మత్తు పదార్థాల అలవాటు అయిందా? మీ మిత్రునికి/మిత్రురాలికి అటువంటి అలవాటు అంటుకొన్నదా?

## 3. సవాలు చేయండి

మీకు ఒక పదార్థం యొక్క అలవాటు అవుతున్నట్లయితే ఈ అధ్యాయంలో ఇచ్చిన మార్గాన్ని అవలంబించి చూడండి.

## 4. అమలు చేయండి.

మీరు నిశ్చయించిన మార్పును అమలులోకి తీసుకొనిరండి. విజయవంతం కాకపోతే దానిపై మళ్ళీ ఆలోచించి తల్లిదండ్రుల, నిపుణుల సహాయం తీసుకోండి.

**మూల్యాంకనం (ప్రాధాన్యత 15%)**

| అభిలక్షణాలు | ఉత్తమం (చాలా బాగుంది) | సరియైనది (సంతృప్తికరం) | సరిగాలేదు (అసంతృప్తికరం) | మార్కులు |
|---|---|---|---|---|
| కొత్త వస్తువులు ఖరీదు చేయుట | మీరు ఏ కొత్త వస్తువులు ఖరీదు చేస్తారు, అందులో ఎన్ని అనవసరమైనవో ప్రామాణికంగా జాబితా తయారు చేశారు. వాటిని తగ్గించే ప్రణాళిక తయారు చేశారు. | కేవలం జాబితా తయారు చేశారు. అనవసరపు వస్తువుల జాబితాను తయారు చేయలేదు. | జాబితా తయారు చేయలేదు. | |
| మీ ఎంపికలకు సంబంధించి వ్రాయుట | ఇవ్వబడిన ఐదు ప్రశ్నలకు జవాబులు ఆలోచించి రాశారు. | ఇవ్వబడిన ఐదు ప్రశ్నలకు జవాబులు చాలా స్థూలంగా రాశారు. | జవాబులను నకలు చేశారు/పని అసంపూర్ణంగా చేశారు | |
| వ్యసనాధీన వ్యక్తుల గురించి చర్చ | చర్చలో క్రియాశీలంగా పాల్గొన్నారు. పాఠంలోని సమాచారం ఆధారంగా చర్చించారు. | చర్చలో పాల్గొన్నారు. | పాల్గొనలేదు. | |

FKTALQ


దృశ్యకళ పీరియడ్ ముగుస్తుంది.
ఇది ఏంటి సర్.... నేను చాలా బాగుగా ఎదురుగా ఉన్నదున్నట్లుగా నమూనా చిత్రాన్ని గీసాను. లోబో కేవలం త్రిభుజం గీశాడు. అయిన ఇద్దరికి ఉత్తమం అని అభిప్రాయం (రిమార్క్) ఇచ్చారు.
ఎందుకంటె రెండు చిత్రాలు నాకు నచ్చాయి.
కాని తరగతిలో నా చిత్రమే చాలా బాగుందని అందరు అన్నారు. అతని చిత్రం సరిగా లేదు.
అరే... కళలో తప్పు ఒప్పు అని ఉండదు నీకు ఏదైనా విషయం నచ్చుతుందా లేక నచ్చదా.. అంతే!
కాని అతడు కేవలం త్రిభుజమే గీశాడు!
ఇప్పుడు నీకు చిత్రకళలోని వివిధ శైలులను/పద్ధతులను నేర్పించాల్సిందే.

# 3 నేను మరియు దృశ్యకళలు

"కళాకారులు ఎప్పుడూ అపజయం పొందరు.
తనలో కళాగుణం ఉండడమే ఒక విజయం."



**ఉద్దేశాలు :**

1. విద్యార్థులు కళల యొక్క ప్రాముఖ్యతను సొంతమాటల్లో చెప్పగలుగుట.
2. దృశ్యకళల్లోని కొన్ని ప్రవాహాల పేర్లు, అందులో పేరు గాంచిన కళాకారులు మరియు ఆ శైలి యొక్క విశిష్టతలను సొంతమాటల్లో చెప్పగలుగుట.
3. కొన్ని వైవిధ్యమైన కళారకాలను పరిచయం చేసుకొనుట మరియు వాటి మాధ్యమం ద్వారా నూతన కల్పనలు చేయుట.
4. కళల గురించి మరియు మానవ జీవనంలో దాని స్థానం గురించి ఆలోచించుట.

### కొంచెం గమ్మత్తు చేద్దాం

మీ పేరులోని మొదటి అక్షరం రాయండి. ఆ అక్షరం నుంచి ఒక జంతువు, పక్షి, ఆకారం లేక వస్తువును గీయగలుగుదురా? లేక అక్షరంలో నగిషీ నింపవచ్చునా? నమూనాకై కింది చిత్రాలను చూడండి.

విద్యార్థులకు కావలసిన అక్షరంతో ప్రారంభించనీయండి. కల్పనలకు ప్రోత్సాహాన్నివ్వండి.




గత సంవత్సరం మనం దృశ్యకళల గురించి కొంచెం తెలుసుకొన్నాం. ఈ సంవత్సరం మనం దృశ్యకళల ప్రాముఖ్యత, అందులోని వివిధ ప్రవాహాలు మరియు అందులోని కరియర్ అవకాశాల గురించి తెలుసుకొందాం.

#### కళలయొక్క ప్రాముఖ్యత

**"మీ వద్ద రెండు రూపాయలుంటే ఒక దానితో ఆహారం కొనుక్కో, మరొక దాన్ని కళలకు ఖర్చు చేయండి. ఆహారం మిమ్మల్ని జీవింపజేస్తుంది కాని ఎందుకు బ్రతకాలో అనునది కళయే నేర్పుస్తుంది.''** ఈ సుభాషితం నుంచి కళలకు మానవ జీవనంలో ఉండే అనన్య సామాన్యమైన ప్రాముఖ్యత బహిర్గతమవుతుంది.

కళ, మన జీవితాన్ని అనేక స్థాయిల్లో సమృద్ధపరుస్తుంది.

- ఏ భావనలు, ఏ ఆలోచనలు మాటల్లో చెప్పలేమో, ప్రతిపాదించలేమో, వాటిని చాలాసార్లు కళలద్వారా ప్రవేశపెట్టడం, వ్యక్తపరచడం చాలా సులభం మరియు పరిణామకారకం అవుతుంది.



- కళ యొక్క మాధ్యమం నుంచి మనం అందమైన వస్తువులు (ఉదా. అలంకరణ వస్తువులు, పూలకుండీలు), అందమైన కళాకృతులు (చిత్రాలు, శిల్పాలు), అందమైన అనుభవాలు (ఉదా.చలనచిత్రాలు) నిర్మించవచ్చును. వాటితో మన జీవనం చాలా ఆనందమయం అవుతుంది. సమృద్ధమవుతుంది.
- ఒక సామాజిక సందేశాన్ని ఇవ్వడానికి దృశ్యకళను చాలా ప్రభావవంతంగా ఉపయోగించవచ్చును. ఉదా. సాధారణ ప్రసంగాల కంటె ఒక సంవేదనశీల చలనచిత్రం లేక ఫోటోలు ప్రజల మనస్సును వెంటనే ఆకర్షిస్తాయి.
- ప్రజలను ప్రేరేపితులను చేయడానికి కూడా దృశ్యకళను చాలా ప్రభావవంతంగా ఉపయోగించవచ్చును. గొప్ప వ్యక్తులపై, సాహస కృత్యాలపై చలన చిత్రాలు, శిల్పాలు, చిత్రాలు ప్రజలకు పూర్వం నుంచి ప్రేరణ కలిగిస్తూ వస్తున్నాయి.
- పూర్వకాలంలోని కళాకృతులను అధ్యయనం చేసినట్లయితే మనకు ఆ కాలంనాటి సమాజ జీవనం అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. మనవద్దనున్న పురాతన వస్తువుల చిత్రాలు, శిల్పాలు, త్రవ్వకాలలో లభించిన పాత్రలు, ఆటవస్తువులు, శిలాశాసనాలు మొదలగు వస్తువులు ఆ పాతకాలానికి ఒక రకమైన సాక్ష్యాలుగా నిలుస్తాయి.
- కళల మాధ్యమం నుంచి ప్రజలు కలుసుకొంటారు మరియు పరస్పర ఆదరభావం పెరుగుతుంది. ఎప్పుడయితే మనం ఇతర ప్రాంతంలోని, దేశంలోని కళలను చూస్తామో, వింటామో అప్పుడు వారి సంస్కృతి గురించి, ప్రజల గురించి మన మనసులో గౌరవం, ప్రేమ, సమభావన ఏర్పడుతుంది. ఎప్పుడైతే మనం ఇతర దేశాలలోని చిత్రాలు, శిల్పాలు, సంగీతం, ఆహార పదార్థాల అనుభవం పొందుతామో అప్పుడు మనం వారితో ఒకరకమైన చుట్టరికాన్ని ఏర్పరచుకొంటాం.
- కళలను ఆస్వాదించే అభిరుచి గలవారి మనసులో తెలియకుండానే జీవనంలోని సౌందర్యాన్ని వెదికే ప్రవృత్తి నిర్మాణమవుతుంది. కళలను ఆదరించే ప్రజలు చాలా శాంతి ప్రియులు, అహింసాప్రియులు మరియు అధికంగా కలిసిపోయే గుణం కలవారుగా ఉండే అవకాశం ఉంది.
- ప్రపంచంలో అత్యుత్తమ కళ అనునది ప్రకృతిలో కనిపిస్తుందని చెప్పబడును. ప్రకృతిలో ఉన్న రంగులు, ఆకారాలు, నగిషీలు, ధ్వనులు మానవునికి ప్రేరణనిస్తూ వచ్చాయి. మానవ కళాకృతులందు ఎన్నోసార్లు వాటి తళుకును చూడడానికి దొరుకుంది. సంక్షిప్తంగా చెప్పాలంటే కళలతో మమేకమవడం ఒక రకంగా ప్రకృతితో మమేకం అవడమే అవుతుంది.



- ఎప్పుడయితే మనం ఒక కళాకృతిని నిర్మిస్తామో లేక ఒక కళాకృతిని ఆస్వాదిస్తామో అప్పుడు మనకు ఏం నచ్చుతుంది, ఏం నచ్చదు అనునది మనకు తెలియకుండానే స్పష్టమవుతుంది అనగా కళలద్వారా మనం మనల్ని చాలాబాగుగా అర్థం చేసుకోగలుగతాము.

- మానవ జీవితంలో కళలకు అనన్యసామాన్యమైన ప్రాముఖ్యత ఉంది. కళలు లేకుండా మానవ జీవనం ఒక రకంగా జంతువుల జీవనం మాదిరిగా ఉంటుంది. పరిపూర్ణమైన, సమృద్ధమైన మానవ జీవనం గడుపుటకు ఏదేని కళతో మమేకం అవడం అనునది ఎప్పటికి ఉపయుక్తమే.

**కొంచెం గుర్తు తెచ్చుకొని చూడండి!**

మీకు ఎప్పుడైనా ఒక కళాకృతి స్ఫూర్తి కలిగించిందా? పాటలు, శిల్పాలు, కథలు, కవితలు, చలన చిత్రాలు, నృత్యాలు, నాటకాలు మొదలగు వాని గురించి ఆలోచించండి. స్ఫూర్తి కలిగించినట్లయితే సంక్షిప్తంగా మీ నోటు పుస్తకంలో రాయండి.

## కొన్ని ప్రత్యేక దృశ్య కళలు

గత సంవత్సరం మనం వాడుకలోనున్న కళారకాలగురించి తెలుసుకొన్నాం. ఈ సంవత్సరం మనం కొన్ని ప్రత్యేక దృశ్యకళలను గురించి తెలుసుకొందాం.

### ఆదిమవాసుల కళలు

ఆదిమవాసుల జనసమూహాలు భారతదేశంలో మాదిరిగా ఇతర దేశలలో కూడా కనిపిస్తాయి. ఆదిమవాసుల చిత్రాలలో అధికంగా ప్రకృతిలోని అంశాలను చిత్రించడం కనిపిస్తుంది. చక్కని సులభమైన ఆకారాలను ఉపయోగించి కూడా చాలా అందమైన చిత్రాలను నిర్మించడం ఆదిమవాసుల కళల విశిష్టత. ఆస్ట్రేలియా ఖండంలోని ఆదిమవాసుల సమాజపు చిత్రకళ కూడా మహారాష్ట్రలోని వార్లీ చిత్రకళ మాదిరిగా కొన్ని నిర్దిష్ట ఆకారాలను ఉపయోగించి గీయడం కనిపిస్తుంది.





### ఆస్ట్రేలియాలోని ఆదిమవాసుల చిత్రాలు

ఆస్ట్రేలియాలోని ఆదిమవాసుల చిత్రాలు ముఖ్యంగా బిందువులను (చుక్కలను) ఉపయోగించి తయారు చేయబడుతాయి. ఈ బిందువులు ఆకారంలో చిన్నగా లేక పెద్దగా ఉండవచ్చును. బిందువులను ఉపయోగించి వివిధ ఇతర ఆకారాలను తయారు చేసినట్లుగా మనకు గోచరమగుతుంది. అగ్గిపుల్లల సహాయంతో ఈ బిందువులు ఏర్పాటు చేయబడతాయి.

### వెదకండి చూద్దాం

మీ ప్రాంతంలో ఇటువంటిదే ఒక ఆదిమవాసుల లేక జానపద కళ ప్రసిద్ధమైనదా? దానిని వెదకండి. దానిని ఆవిష్కరించెడు మరియు సంరక్షించెడు కళాకారులతో మాట్లాడండి. దాని సాంకేతికతను అర్థం చేసుకోండి. నోటుపుస్తకంలో రాయండి.

## కోళమ్ రంగవల్లి కళ



మన సాధారణ రంగవల్లి కంటె ఈ కోళమ్ రంగవల్లి కళ వేరుగా ఉంటంది. ఎన్నో సమాంతర బిందువులు (చుక్కలు) పెట్టి ఒక ఆకారాన్ని గీసి దాని చుట్టు వక్రాకార లేక సరళ రేఖలతో నగిషీలు గీస్తూ అన్ని బిందువుల చుట్టూ నగిషీలు గీసిన మీదట ఆగిపోవుట ఈ రంగవల్లి యొక్క పద్ధతి. అందునుంచి వేరువేరు రకాల రంగవల్లులు వేయ వచ్చును. ఈ రంగవల్లులు పూర్వం బియ్యం పిండిలో నీరుపోసి వేసేవారు.

### చేసి చూడండి

ఇద్దరిద్దరి చొప్పున జట్లు తయారు చేయండి. ఒక విద్యార్థి రెండోవిద్యార్థికి నిర్దిష్టమైన బిందువుల ఒక ఆకృతిని వేసి ఇవ్వాలి. రెండోవాడు ఆ ఆకృతి చుట్టూ నగిషీ నిర్మించాలి. అది అందంగా కనిపించాలి మరియు అన్ని బిందువులను ఉపయోగించాలి. తరువాత రెండోవాడు బిందువులతో ఆకృతిని వేయాలి మరియు మొదటివాడు నగిషీ గీయాలి. ఈ ఉపక్రమం నోటుపుస్తకంలో పెన్నుతో కూడా చేయవచ్చును.

## రేఖాటనం (డూడల్)







డూడల్ అనగా చేతిలో ఉన్న పెన్, పెన్సిల్, స్కెచ్‌పెన్ మొదలగు మాధ్యమాలను ఉపయోగించి ఏదేని కాగితంపై అనుకోకుండా, ఏమి ఆలోచించకుండా, వచ్చిన ఆకారాన్ని గీస్తూపోయే రేఖాకృతి. ఇది నోటుపుస్తకంలోని మూలలో, వెనుక పుటపై పుస్తకంలోని చిత్రాలపై, వార్తాపత్రికలోని వార్తలపై లేక తెల్లకాగితంపై కూడా ఉండవచ్చును. మీరు ఎప్పుడో ఒకసారి ఇటువంటి రేఖాకృతులను గీసియే ఉండవచ్చును. అలా చేస్తున్నప్పుడు మనసులోని ఒత్తిడి చాలా తేలిక పడుతుందని మీకు తెలుసా? చేసి చూడండి మరి.

ప్రతి ఒక్కరికి డూడల్ గీసే పద్ధతి వేరుగా ఉంటుంది. ఒకరు తనదైన శైలిలో చిత్రాలను గీస్తే మరొకరు దేనినో ఒకదానిని కాపీ చేస్తారు.

## ఇన్స్టాలేషన్

ఇన్స్టాలేషన్ అను కళారకంలో అందుబాటులో ఉండే త్రిమితీయ స్థలాన్ని ఉపయోగించి కావలసిన వస్తువులనుపయోగించి నిర్మాణం తయారు చేయబడుతుంది. కొందరు కళాకారులు శాశ్వతమైన నిలువెత్తు విగ్రహాలు తయారు చేస్తారు. కొందరు మన్నికలేని (చెరిగిపోయే) మాధ్యమాల నుంచి నిలువెత్తు కళాకృతులను చేస్తారు. అండీ గోల్డ్‌స్వర్ది అను బ్రిటిష్ ఇన్స్టాలేషన్





శిల్పకారుడు ఈ కళారకంలో చాలా గొప్ప పని చేశాడు. అతని అనేక నిలువెత్తు శిల్పాలు ప్రకృతిలో లభ్యమయ్యే సామాగ్రినుపయోగించి తయారు చేసినవి. కొన్ని సార్లు శిల్పాలను ప్రతిష్ఠిస్తున్నప్పుడు అవి కుప్పకూలి పోతాయి కూడా. కాని కళాప్రక్రియపై దృఢవిశ్వాసం కలిగియున్న ఈ శిల్పకారునికి 'కూలిపోడవం అనగా సమతౌల్యం సాధించడం' (Collapsing is balance) అని అనిపిస్తుంది.

## దృశ్యకళలోని కొన్ని ముఖ్య ప్రవాహాలు

మానవుడు ప్రకృతి నుంచి అదేవిధంగా అతని నిత్యజీవితంనుంచి కళాప్రేరణ పొందుతుంటాడు. అందువలన అతని పరిసరాలలో రాజకీయ, సామాజిక వాతావరణం యొక్క సంఘటనల ఛాయలు అతని కళపై కనిపిస్తాయి. అందులో నుంచే ప్రతీకళలో రకరకాల ఆలోచనలు ముందుకు వస్తాయి. ప్రయోగం చేసి చూడబడతాయి. రకరకాల శైలులు, అభివ్యక్తి పద్ధతులు, కళకు సంబంధించిన నూతన సిద్ధాంతాలు తయారవుతాయి. దీనినే కళాప్రవాహం అంటారు. దృశ్యకళలో ఇటువంటి కొన్ని ముఖ్యమైన ప్రవాహాల గురించి మనం తెలుసుకొందాం. ఇవేగాక అనేక ఇతర ప్రవాహాల వివరాలు ఇంటర్‌నెట్‌లో లభ్యమవుతున్నాయి.

మొదట విద్యార్థులను ప్రతిశైలి యొక్క చిత్రాన్ని బాగుగా చూచి దానికి సంబంధించిన పరిశీలనా వివరాలను నమోదు చేయమని చెప్పండి. ఆ తరువాత వారికి ప్రతి కళాప్రవాహం గురించి వివరించండి.

### ఇంప్రెషనిజమ్ (ప్రభావవాదం)



మోనె (Monet) – 55.3 సెం.మీ. × 64.7 సెం.మీ.
కాన్వాస్ పై గీసిన తైలవర్ణ చిత్రం



వాన్ గా (Van Gogh) – 74 సెం.మీ. × 94 సెం.మీ.
కాన్వాస్ పై గీసిన తైలవర్ణ చిత్రం



ఈ శైలి ఫ్రాన్స్‌లో 19వ శతాబ్ద ఉత్తరార్ధంలో మరియు 20వ శతాబ్ద ప్రారంభంలో ఉదయించింది. దీనికంటె ముందు చిత్రాలలో చారిత్రక, మత సంబంధ, ప్రకృతి చిత్రాలు లేక వ్యక్తుల చిత్రాలు చిత్రించబడేవి. కాని అందులో చుట్టుప్రక్కల పరిస్థితులు లేక సమాజ జీవనం యొక్క అంతర్భావం ఉండేదికాదు. అదేవిధంగా ఈ చిత్రాలు పూర్తిగా నాలుగుగోడలమధ్య ఉండి చిత్రించబడేవి కాని 19వ శతాబ్ద మధ్యకాలంలో ఇంప్రెషనిజమ్ శైలి ఆవిర్భవించిన తరువాత పరిసరాలలోని సంఘటనలను శ్రద్ధగా పరిశీలించి ఆ అంశాలు, సంఘటనల వాస్తవిక చిత్రాలు కళాకారులద్వారా చిత్రించబడుచుండేవి. అదేవిధంగా నాలుగు గోడలుదాటి, ప్రకృతిలో కూర్చొని చిత్రించే ప్రమాణం అధికమైంది. అందువలన వెలుతురు పడుతున్న సరియైన చిత్రాలను గీయడం సాధ్యమైంది. ఈ శైలిగురించి ఆలోచిస్తున్నప్పుడు చిన్న చిన్న బిందువులు మరియు రేఖలను ఉపయోగించి ప్రాథమిక రంగులు ఒకదాని తరువాత మరొకటి వేయబడును. ఎప్పుడైతే ప్రేక్షకులు ఒక విశిష్ట అంతరం నుంచి ఆ చిత్రాన్ని చూస్తారో అప్పుడు ఆ రంగులు కలిసిపోయినట్లుగా కనిపిస్తాయి. ఈ శైలి యొక్క ఒక ముఖ్యమైన అంశం అనగా చిత్రంలోని చిత్రాకృతి ఉపరితలభాగంపై శీఘ్రగతితో కదిలే వెలుతురు మరియు వాతావరణంలో మారుతున్న పరిస్థితి యొక్క చిత్రీకరణ. అదేవిధంగా సమకాలీన జీవనం గురించి తెలిపెడు మరియు కాంతి యొక్క అనేక ఛాయలను చూపే చిత్రాలు ఉంటాయి. ఈ శైలిలో చిత్రాలను గీసే కొందరు ప్రముఖ చిత్రకారులు అనగా మోనె మరియు వ్యాన్ గా (Van Gogh) లు.

## క్యూబిజం (ఘనవాదం)



పాల్ సెజాన్ (Paul Cezanne)
81 సెం.మీ. × 65 సెం.మీ.
కాన్వాస్‌పై చిత్రించిన తైలవర్ణచిత్రం



పాబ్లో పికాసో (Pablo Picasso)
126 సెం.మీ. × 73 సెం.మీ. × 41 సెం.మీ.
రంగుపులిమిన పత్రముతో తయారు చేసిన శిల్పం



పాబ్లో పికాసో (Pablo Picasso)
60 సెం.మీ. × 49 సెం.మీ.
కాన్వాస్‌పై చిత్రించిన తైలవర్ణచిత్రం.



ఘనవాదం అభివృద్ధి చెందిన కాలం సాధారణంగా 1907 నుంచి 1914 అని భావింపబడుతుంది. ఈ శైలి యొక్క ముఖ్య కేంద్రం పారిస్. క్యూబిజం 21వ శతాబ్దంలోని అత్యంత ప్రభావవంతమైన శైలులలో ఒకటిగా భావింపబడుతుంది. ఈ శైలిలో ఏ చిత్రం గీయవలసి ఉందో దానిని విశ్లేషించి దానిని వివిధ రేఖాగణిత ఆకారంలో ముక్కలుగా చేసి ఆ ముక్కలను మళ్ళీ కలిపి ఒక పూర్తి ఆకృతి తయారు చేయబడుతుంది. ఒక వస్తువు, వ్యక్తి యొక్క చిత్రాన్ని ఒకే దృష్టికోణం నుంచి చూసి చిత్రించకుండా వివిధ దృష్టికోణాల నుండి చూసి చిత్రించడంపై ఈ శైలి ప్రాధాన్యతనిస్తుంది. సృష్టిలోని ప్రత్యక్షంగా

కనిపించే త్రిమితీయ ఆకారాలయినను చిత్రంలోని సమలతంపై ఎలా పరివర్తితం చేయాలను దాని కొరకు వెలుతురు (కాంతి) మరియు చీకట్ల ఛాయలను ఆకారాలను స్పష్టించుటకు ఉపయోగించబడును. ఈ శైలియొక్క సుప్రసిద్ధ చిత్రకారుడు పాబ్లో పికాసో (Pablo Picasso) మరియు పాల్ సెజాన్ (Paul Cezanne) లు.

## సర్రియలిజం (అతివాస్తవవాదం)



సాల్వెడార్ దాలి (Salvador Dali)
24 సెం.మీ. × 33 సెం.మీ.
కాన్వాస్‌పై గీసిన తైలవర్ణ చిత్రం



జాన్ మిరో (Joan Miro)
355 సెం.మీ. × 270 సెం.మీ.
కాన్వాస్‌పై గీసిన తైలవర్ణ చిత్రం



జాన్ మిరో (Joan Miro)
10 మీటర్ల పై శిల్పం



ఈ ప్రవాహం యొక్క ప్రారంభం 1920 పూర్వార్ధంలో జరిగింది. నిత్యజీవనంలో మనం ఏ వస్తువులను, వ్యక్తులను, సంఘటనలను చూస్తామో అవి మన అంతరంగంలో తెలిసీ తెలియక కొంతవరకు ప్రతిబింబిస్తూ ఉంటాయి. మన మనసులో ఏ వస్తువులు, వ్యక్తులు, సంఘటనల యొక్క వేరే ప్రతిమ, కల్పనలు తయారవుతుంటాయో అవి వాస్తవంకంటే భిన్నంగా ఉంటాయని ఈ శైలి యొక్క ప్రాథమిక సిద్ధాంతం. ఆ అంతరంగంలోని ప్రతిమలను కాగితంపై ప్రవేశపెట్టుటకు మనసుకు స్వేచ్ఛ ఇవ్వాలని ఈ శైలి యొక్క చిత్రకారుల అభిప్రాయం. ఈ రకమైన చిత్రాలలో అనేకసార్లు వాస్తవంలోని సంఘటనలు, సందర్భ భావనలను వ్యక్తం చేయుటకొరకు చిహ్నాలు ఉపయోగించబడతాయి. ఈ శైలిలో ప్రముఖ చిత్రకారులు సాల్వెడార్ డాలీ మరియు జాన్ మిరోలు.

## అబ్‌స్ట్రాక్ట్ ఎక్స్‌ప్రెషనిజం (అమూర్త భావవ్యక్తీకరణవాదం)



విలియం డి కునింగ్ (William De Kooning)
కాన్వాస్‌పై గీసిన తైలవర్ణ చిత్రం



రోథకో (Rothko) 212 సెం.మీ. × 239 సెం.మీ.
కాన్వాస్‌పై గీసిన తైలవర్ణ చిత్రం



ఈ ప్రవాహం 1940 దశాబ్దంలో అమెరికాలోని న్యూయార్క్ పట్టణంలో ప్రారంభమైంది. ఈ శైలి కూడా పైన చెప్పబడిన అతి వాస్తవవాద శైలికి దగ్గరగా ఉంటుంది. ఒక రకంగా అతివాస్తవవాదంతో ప్రేరణ పొందింది. ఈ శైలిలో రంగులను చేతులతో విపులంగా ఉపయోగించినట్లు కనిపిస్తుంది. ఈ శైలిలో రెండు రకాల చిత్రకారులు చేర్చబడి ఉంటారు. ఒకరు అనగా మన మనసులోని ప్రతిమను కాన్వాస్‌పై వివిధ రంగుల ముఖ్యమైన గీతలతో చిత్రించువారు. అందులో ముఖ్యంగా విలియం డీ కునింగ్ **(William De Kooning)** పేరును తీసుకోబడుతుంది. రెండవవారు అనగా మార్కు రోథ్‌కో **(Rothko)** వంటి, ఎక్కువ సరళ రేఖలను గీయువారు. వారి కాన్వాస్‌పై ఒకే రకం రంగుతో చాలా భాగం రంగువేసేవారు. ఈ రెండవ రకం చిత్రకారులు చాలా ధార్మిక, ఆధ్యాత్మిక ప్రవృత్తి కలవారు కాబట్టి తమ చిత్రాలను చూచేవారికి ఆలోచన, ధ్యానం చేసే అనుభవం లభించాలని వారికి ఆకాంక్ష ఉండేది.

### కొంచెం గమ్మత్తు చేద్దాం

అభ్యసించిన అన్ని శైలుల్లో భేదాలు మరియు పోలికలు వెదకి నోటుపుస్తకంలో రాయండి. ఏదేని ఒక శైలిని ఎన్నుకొని దాని మాదిరిగా చిత్రం గీయడానికి ప్రయత్నం చేయండి.

వివిధ శైలుల్లో మరిన్ని చిత్రాలను విద్యార్థులకు ఇంటర్‌నెట్‌లో చూపించండి. వారిని వివిధ శైలులలోని భేదాలు మరియు పోలికలు వెదకడానికి ప్రయత్నించనీయండి. శైలి అనుసారం వారిని జట్టుగా చేసి ఆ శైలిలో చిత్రాలను గీయుటకు మార్గదర్శనం చేయండి.

విద్యార్థులను మొదట ప్రతి కళాకారుని చిత్రాలను పరిశీలించనివ్వండి. ఆ చిత్రకారుని ఏదో ఒక విశిష్టశైలి వారికి అర్థమవుతుందా అను విషయం గురించి వారితో చర్చించండి. తరువాత వారికి ఇచ్చిన సమాచారాన్ని చదవమని చెప్పండి.

### కొందరు భారతీయ కళాకారులు

చిత్రకళలోని వివిధ ప్రవాహాలు మరియు దాని కారణంగా కొంత మంది ప్రపంచ కళాకారుల పరిచయం మనం చేసుకొన్నాం. అదే విధంగా కొందరు భారతీయ కళాకారులను కూడా పరిచయం చేసుకొందాం.

### జెమిని రాయ్ (1887-1972)

జెమిని రాయ్ పాశ్చాత్య శైలిని వీడి భారతీయ సంప్రదాయం మరియు ప్రజాజీవనం మరియు ఆదివాసుల జీవనశైలి నుండి ప్రేరణపొంది సొంతశైలిని నిర్మాణం చేసిన ప్రథమ కళాకారుల్లో ఒకరు. అతని శిక్షణ పాశ్చాత్య చిత్రశైలిలో జరిగింది. కాని 'కాళీఘాట్' అను భారతీయ చిత్రశైలితో అతడు చాలా ప్రభావితుడయ్యాడు. పెద్ద బాదాం కాయలవంటి కండ్లు, గుండ్రని ముఖం, వంపులు తిరిగిన శరీరం ఈ శైలియొక్క విశిష్టతలు ప్రారంభంలో కాళీఘాట్ చిత్రాలు గీసే రాయ్ తరువాత సొంతశైలిని అభివృద్ధిపరిచాడు. యురోపీయ రంగులను వీడి మెల్లమెల్లగా అతడు మట్టి, విత్తనాలు, రాళ్ళు, పూలు, నీలి మొదలగు వాటినుంచి తయారు చేసిన ప్రకృతి రంగులవైపు దృష్టి సారించాడు. అతని చిత్రాలలో ముఖ్యంగా విశిష్ట రకమైన ఎరుపు, పచ్చ, బూడిత రంగు, నీలిరంగు, తెలుపు రంగులను ఉపయోగించినట్లుగా గోచరిస్తుంది. అతని



చిత్రాలలో గ్రామీణ ప్రజాజీవనంలో ఉండే సాధారణత్వాన్ని చిత్రించే ప్రయత్నం కనిపిస్తుంది. అదే విధంగా కళకూడా అత్యధిక ప్రజలకు చేరాలని, వారికి అది తమదే అనిపించాలని మరియు భారతీయ కళకు సొంతంగా ఒక గుర్తింపు ఏర్పడాలని అతని ఆలోచన అతనిని 1955లో పద్మభూషణ్ బిరుదుతో గౌరవించడం జరిగింది.

## రాంకింకర్ బైజ్ (1906-1980)



మిల్ కాల్ (మిల్ ప్రారంభం అగుటకు సంకేతం)



సంథాల్ పరివారం



దండి యాత్ర

బైజ్ బెంగాల్‌లో ఒక సుప్రసిద్ధ శిల్పకారుడు. అతని కాళాకృతి బెంగాల్‌లోని దళిత మరియు ఆదివాసుల సమాజంలోని జీవనశైలి నుండి ప్రేరితమైనట్లు కనిపిస్తుంది. అతనికి చిన్నప్పటినుండే పరిసరాలలోని స్థానిక చిత్రకారులు, శిల్ప(మూర్తి)కారుల పనిని పరిశీలించి స్వయంగా చిన్నచిన్న కళాకృతులు నిర్మించే అభిరుచి యుండెను. తరువాతి జీవనంలో అతడు తయారుచేసిన శిల్పాలు అతని విషయాల వలన మరియు శైలి వలన చాలా వైవిధ్యభరితమైనవి మరియు విశిష్టతలు కలిగినవిగా ఉండెను. ఆ కాలంలో తయారు చేయబడే శిల్పాలు ప్రముఖంగా దేవుళ్ళు మరియు రాజులవిగా ఉండేవి. కాని 1938లో అతడు సంథాల్ (ఒక ఆదిమవాసుల తెగ) రైతు పరివారం యొక్క శిల్పం తయారు చేసి ఈ సంప్రదాయం నుంచి విడివడడం ప్రారంభించాడు. కష్టజీవులైన ప్రజల జీవనంలోని సౌందర్యాన్ని తమ శిల్పాలనుంచి చూపించాలనేది అతని ప్రయత్నం.

మిల్‌కాల్ 1956లో శాంతినికేతన్ వద్ద చిత్రించిన శిల్పాలు చాలా ముఖ్యమైనవిగా భావింపబడుచున్నవి. మిల్లు ప్రారంభమయ్యే సంకేతం (కూత) విని దగ్గరలో నడిచే స్త్రీలు, వారి వెనుక పరుగెత్తుకు వచ్చే పిల్లలు ఈ శిల్పంలో కనిపిస్తారు.

స్త్రీలు నడిచేవేగం, పిల్లల పరుగు చాలా అందమైన పద్ధతిలో ఈ శిల్పంలో చూపించే ప్రయత్నం చేసినట్లుగా కనిపిస్తుంది. ఆ పరిసర ప్రాంతంలో ఎగిసే ధూళి కూడా అస్తిత్వ శిల్పంలో మనకు గోచరిస్తుంది.

ఎరుపురాయి మరియు సిమెంటు ఉపయోగించి శిల్పాలను నిర్మించే శైలి అతనిది.

## నారాయణ్ శ్రీధర్ బెంద్రే (1910-1992)



ముళ్ళు (సూచీ)



అలంకరణ



ప్రకృతి చిత్రం

నారాయణ్ శ్రీధర్ బెంద్రే ఇందోర్‌లో జన్మించాడు. ఒక ప్రకృతి చిత్రకారునిగా అతడు చాలా పేరు గడించాడు. అతని చిత్రంలో రంగుల ఉపయోగం విశిష్టమైనదిగా భావింపబడుతుంది. అతనికి భారత దేశమంతట మరియు వివిధ దేశాలలో తిరిగే కుతూహలం ఉండడం వలన అతని కళలో భారతీయ మరియు పాశ్చాత్య శైలుల విలక్షణ కలయిక కనిపిస్తుంది. అతని చిత్రాలలో మనం ఇంతకు ముందు చూచిన ప్రభావవాద, ఘనవాద శైలి ఉపయోగింపబడిందని తెలుస్తుంది. వివిధ మాధ్యమాలు మరియు శైలులను ఉపయోగించి చిత్రకళలో అనేక ప్రయోగాలు అతడు చేశాడు. ఏదేని ఒకే రకమైన శైలి లేక విషయానికి నిబద్ధుడై యుండడం అతనికి సమ్మతం కాదు. దైనందిన జీవనంలోని సంఘటనల నుండి అమూర్త విషయాల వరకు అతడు వివిధ చిత్రాలను గీశాడు. అతని చిత్రాలలో చాలాసార్లు ఒక శాంతి భావన కనిపిస్తుంది. 1992లో అతనిని పద్మభూషణ్ పురస్కారంతో గౌరవించడం జరిగింది.

## దీనానాథ్ దామోదర్ దలాల్ (1916-1971)

జనసామాన్యం నుండి మేధావుల వరకు పేరుగాంచిన దీనానాథ్ దలాల్ పుస్తకాల ముఖచిత్రాలు, కథా చిత్రాలు, వ్యంగ చిత్రాలు, క్యాలండర్లు దీపావళి సంచికల్లో చిత్రమాలికల మాధ్యమంనుంచి దృశ్యజ్ఞానాన్ని సమృద్ధం చేసే చిత్రకారునిగా అందరికి పరిచితుడే. దీనానాథ్ దలాల్ యొక్క ప్రక్కన ఇవ్వబడిన చిత్రం మనందరికి పరిచితమే.



## బి. ప్రభ (1933-2001)





బి. ప్రభ సర్. జె. జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్ ముంబయి నుంచి కళాశిక్షణ పూర్తి చేసింది. బి. ప్రభ తన పని ప్రారంభించినప్పుడు భారతదేశంలో ఎక్కువగా స్త్రీ చిత్రకారులు లేకుండిరి. అమెపై అమృతా శెర్గిల్ గారి ప్రభావం చాలా ఉండెను. ప్రభ యొక్క అధిక భాగపు చిత్రాలలో ఉదాసీన గ్రామీణ స్త్రీల పొడవాటి ఆకృతులు కనిపిస్తాయి. చాలావరకు ఒక చిత్రంలో ఒకే విశిష్టమైన రంగు ఉపయోగించే శైలి ఉండెను. ముఖ్యంగా ఆమె తైలవర్ణ చిత్రాలు గీసింది. స్త్రీల సామాజిక పరిస్థితి, వారు చేసే కష్టం, ఓర్చుకొనే బాధ, వారిలోని ధైర్యం వీటన్నింటి వర్ణన ఆమె కళలో మనకు కనిపిస్తుంది. స్త్రీల యొక్క అణచబడిన భావనలను ఆమె చిత్రించేది. ''నేను ఇంకా సంతోషంగా ఉన్న ఒక్క స్త్రీని చూడలేదు'' అని ఆమె ఒకసారి అన్నది. ప్రభగారి చిత్రాలు భారతదేశమంతట మరియు భారతదేశం బయట కూడా వివిధ ప్రదర్శనల్లో ప్రదర్శితమైనవి.

### కొంచెం ఊహకు అవకాశం

కింద నీయబడిన చిత్ర రకాలలో మూడు నియమాలు దృష్టిలో ఉంచుకోండి –

1. మీరు కృత్యం చేస్తున్నపుడు కృత్యం యొక్క ఆనందాన్ని తీసుకోండి. చిత్రం అందంగా తయారుచేయడం అను ఉద్దేశం ఇందులో లేదు. దీనిని ప్రక్రియ (ప్రొసెస్ ఆర్ట్) చిత్రం అంటారు. ఈ చిత్రాన్ని మీరు మీ సొంత ఆనందంకోసం చేస్తున్నారు. అందువలన ఎవరికి చూపించకపోయినను నడుస్తుంది.
2. చాలా ఆలోచిస్తూ కూర్చోకండి. సరళంగా ఎలా వస్తే దానిని అలా రానివ్వండి. (అందులో తప్పులేమి ఉండవు)
3. ఏమి అయినను చేస్తుండండి. చేసి చూడడం ఆపకండి.

### చేసి చూడండి

#### 1. వస్తువుల పొరలు తీయడం

అన్నింటికంటె కింద నేల, దానిపై పరచిన దుప్పటి, దానిపై పుస్తకం, దానిపై చాయకప్పు, దానిపై మరొక పుస్తకం, దానిపై బట్టల మడతలు, దానిపై వార్తా పత్రికలు, దానిపై బకెట్, దానిపై పళ్ళెం, దానిపై పిల్లి మొదలగు వాటి వంటి ఈ పొరల వాస్తవవాద చిత్రాలను సరళంగా (ఉదా. వస్త్రం ఉంటే అది కింది పడుతుంది, కాగితం చక్కగా ఉంటుంది మొ.) గీయాలని నిర్ధారించుకోండి. మీకు కాగితం అంటించి కోలాజ్ చేయాలని అనిపించినను నడుస్తుంది.

ప్రత్యక్షంగా ఏ వస్తువులు ఒకదాని మీద ఒకటి ఉండవో అటువంటివి చిత్రంలో తప్పకుండా సాధ్యం అవుతాయి.

### 2. కాళ్ళతో చిత్రం గీయుట

మీ పెన్సిల్ లేక పెన్ కాలి వ్రేళ్ళతో పట్టుకొని చిత్రం గీయండి. రెండు కాళ్ళతో పెన్సిల్ పట్టుకొని గీచి చూడండి. అదే విధంగా పెన్సిల్ నోటిలో పెట్టుకొని చిత్రాన్ని గీసి చూడండి.

### 3. చెత్త నుంచి చిత్ర నిర్మాణం

పనికిరానివిగా భావింపబడే ఏవేని ఉపయోగంలో లేని వస్తువుల నుంచి ఒక ముఖం తయారు చేయండి. వాస్తవంగా ఎప్పుడు మీకు సమయం ఉంటుందో, అభ్యాసం నుంచి కొంత విశ్రాంతి కావాలనిపించినప్పుడు. నీవు కూడా ఈ కృత్యం చేయవచ్చును.

### 4. ధూళితో చిత్రం గీయడం



కాగితాన్ని తడిపి దానిని ధూళిపై, సాలెగూడుపై లేక మట్టిపై వేయండి. కించిత్తు ఒత్తి పట్టండి. ఏ చిత్రం ముద్రితమవుతుందో చూడండి. మీ దగ్గరి పెన్సిల్, పెన్, రంగులతో అందులో కొంత బాగుచేసి ఏదేని భిన్నమైన చిత్రం తయారు చేయవచ్చునో చూడండి.



### 5. కేవలం నల్ల రంగుతో చిత్రం గీయడం

నలుపు రంగు గురించి ప్రజల మనసులో కొంత పూర్వగ్రాహ్య భావనలు ఉంటాయి. నలుపురంగు చాలా మందికి ఇష్టం ఉండదు. కాని దానిని సరియైన విధంగా ఉపయోగిస్తే నలుపు రంగు ఇతర రంగులంతనే బహుశా అంతకంటే కొంత ఎక్కువగానే అందంగా ఉండ వచ్చును. మీ కల్పనా శక్తికి కొంత ప్రోత్సాహం కలిగించండి. కేవలం నలుపురంగు మరియు దాని రేఖలను ఉపయోగించి మీరు చిత్రాలను గీయగలరా?

### 6. భౌమితిక (రేఖాగణిత) నగిషీలు - కర్తవ్య జ్యామితి

గణితపాఠ్యపుస్తకాలను ఆధారంగా చేసుకొని భౌమితిక ఆకారాలను ఎలా నిర్మించవచ్చునో అదే విధంగా వివిధ భౌమితిక ఆకారాలు మన చుట్టుప్రక్కల ఎక్కడ చూచుటకు లభించునో వాటి గురించి చర్చించండి.

చతుర్భుజాకార ఘనం




వృత్తం



## 7. కలరింగ్ థెరపీ

థెరపీ అనగా పద్ధతి. కళ అనునది ఒక రకమైన చికిత్సా పద్ధతికూడా కావచ్చును. కలరింగ్ థెరపీలో కండ్లకు ఆకర్షణీయంగా అనిపించే కొన్ని మూసలు, నగిషీలు పొందుపరచబడి ఉంటాయి. వాటి స్వరూపం క్లిష్టంగా ఉంటుంది. అటువంటి రకమైన సూక్ష్మమైన పనికి రంగులు వేయవలసి ఉంటుంది. మనసు అందులో నిమగ్నమైన తరువాత ఒత్తిడి, బాధలను మరచి పోయే భూమిక పోషిస్తాం. కింద ఇవ్వబడిన చిత్రం చూడండి. దానిని మీ మనసు పెట్టి రంగులతో నింపండి.



క్షేత్ర సందర్శనం




మన పరిసరాలలో ఉన్న చారిత్రక వస్తువుల నుంచి ఆనాటి కాలంలోని ప్రజల జీవనశైలి, సంస్కృతి మరియు కళాదృష్టిని చూడవచ్చును. దాని నుంచి కూడా మన కళానుభూతులు పరిపక్వమౌతాయి. మహారాష్ట్రలో ఔరంగాబాద్ నుంచి ఉత్తరం దిక్కున సుమారు 60 మైళ్ళ దూరంలో అజంతా పర్వత శ్రేణిలో బౌద్ధమత గుహలు తొలచబడినవి. కార్లే వద్ద బౌద్ధ గుహలు వారి శిల్పకళానైపుణ్యానికి పేరుగాంచినవి. మీ పరిసరాలలోని అటువంటి ఒక ప్రాచీన కట్టడాన్ని సందర్శించండి. మీ పరిశీలనలను నమోదు చేయండి.

మనకు ఏది నచ్చుతుంది

కళ అనునది చాలా వ్యక్తిగతమైన భావవ్యక్తీకరణ. ఒక వ్యక్తికి ఏవి మంచిగా లేక అందంగా అనిపిస్తాయో అవి మరొకరికి అలాగే అనిపించాలనడానికి లేదు. అందువలన కళ యొక్క మంచి/చెడు కళగా వర్గీకరించడం సరియైనది కాదు. ఒక కళాకృతి మనకు నచ్చకపోతే అది అందంగా లేదు అని దాని అర్థం కాదు. మనకు అది నచ్చలేదని మాత్రమే చెప్పడం సరియైనదిగా ఉంటుంది. ఎప్పుడైతే మనం ఒక కళాకృతిని చూస్తామో అప్పుడు అది మంచిది లేక చెడ్డది అని ముద్ర వేయడం మానండి. మనకు దాని గురించి మన అభిప్రాయం వ్యక్తం చేయవలసి ఉంటే అది మనకు నచ్చిందా లేక నచ్చలేదా మరియు ఎందుకు మాత్రమే చెప్పండి.

మనకు ఒక కళాకృతి ఎందుకు నచ్చుతుంది లేక ఎందుకు నచ్చలేదు అనునది చెప్పగలగడం కూడా చాల ముఖ్యం. ఒక కళాకృతిలో మనకు వాస్తవంగా ఏం నచ్చింది, ఏం నచ్చలేదు అనునది మాటల్లో వ్యక్తీకరించడం వచ్చినట్లయితే కళగురించి మనకున్న పరిజ్ఞానం పెరుగుటకు దోహదమవుతుంది. కళాకృతులలో ఉన్న సౌందర్య స్థలాలు మనం చూడడం నేర్చుకొంటాం.

చేసి చూడండి

మీకు నచ్చిన వార్తా పత్రికలలోని, మాస పత్రికలలోని, పుస్తకాలలోని చిత్రాలను చూడండి. అందులో మీకు ముఖ్యంగా ఏది నచ్చుతుందో సాధ్యమైనంత వరకు స్పష్టంగా మీ నోటు పుస్తకంలో రాసే ప్రయత్నం చేయండి. కనిష్ఠంగా 5 చిత్రాలను ఈ విధంగా విశ్లేషించండి. మీరు కింది అంశాలను ఆధారంగా చేసుకొని ఆలోచించవచ్చును. అందులో మరింత శ్రద్ధచూపండి.

1. విషయం
2. రంగుల కలయిక
3. నిర్మాణం
4. శైలి
5. ఊహ
6. వెలుగునీడల ఉపయోగం మొదలగునవి.

FL36ND

## దృశ్యకళా రంగంలో కరియర్ (జీవనోపాధి)

దృశ్య కళల్లో కరియర్ (ఉద్యోగం) చేయుటకు మార్గాలు 10వ తరగతి మరియు 12వ తరగతి తరువాత ఈ రెండు దశల నుంచి తయారవుతాయి.

10వ తరగతి తరువాత ఫౌండేషన్ లేక జి.డి. ఆర్ట్ వంటి రెండు కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చును. చాలామంది ఫౌండేషన్ అయిన తరువాత ఆర్ట్ టీచర్స్ డిప్లొమా (కళా ఉపాధ్యాయ డిప్లొమా) చేయుటకు ఇష్టపడతారు. అయితే జి.డి. ఆర్ట్ నాలుగు సంవత్సరాల కోర్సు. ఆ తరువాత అప్లైడ్ ఆర్ట్ లేక ఫైన్ ఆర్ట్‌లలో తదుపరి విద్యను పొందవచ్చును. 12వ తరగతి తరువాత కళా శిక్షణలో కూడా డిప్లొమా చేయవచ్చును.

ప్రపంచీకరణ యొక్క ఈ కాలంలో చిత్రకళ, శిల్పకళలతోపాటు ఫాషన్, ఆర్కిటెక్చర్ (వాస్తుకళ), జ్వెలరీ డిజైన్, అనిమేషన్, ఇంటీరియర్ డెకోరేషన్, ఫోటోగ్రఫి మొదలగు శాఖల్లో కూడా కరియర్ సాధ్యమగుటకు చాలా అవకాశాలు ఏర్పడినవి.

దీని గురించి అధిక వివరాలు www.mahacareermitra.in అను వెబ్‌సైట్‌పై అందుబాటులో ఉన్నాయి.

## దృశ్యకళ గురించి కొన్ని ఆలోచనలు

మానవ జీవనంలో కళల యొక్క ప్రాముఖ్యత ఎంత చెప్పినా తక్కువే. కళల గురించి అనేక మంది అనేక అభిప్రాయాలు, ఆలోచనలు వ్యక్త పరిచారు. కళల గురించి ఉన్న కింది సుభాషితాలను మీరు ఎలా అర్థం చేసుకొంటారు?

- "కళ యొక్క ఉద్దేశం నిత్య జీవనంలోని ధూళిని మన మనసులో నుంచి తొలగించడమే"
- "చిత్రం అనునది పదాలు లేకుండా చేసిన కవిత్వం"
- "జీవితం ఒక కాన్వాస్, మీరు చిత్రకారులు"
- "కళలో మనం మనకే లభిస్తాం మరియు అదే సమయంలో మనం అందులో మనమే లీనమవుతాం"
- "ప్రతి విద్యార్థిలో ఒక కళాకారుడు ఉంటాడు. సమస్య ఏమిటంటే ఆ కళాకారుడు పెద్దయిన తర్వాత ఎలా జీవిస్తాడో అనునది"

### మూల్యాంకనం (ప్రాధాన్యత 20%)

| అభిలక్షణాలు | ఉత్తమం (చాలా బాగుంది) | సరియైనది (సంతృప్తికరం) | సరిగాలేదు (అసంతృప్తికరం) | మార్కులు |
|---|---|---|---|---|
| కళావిష్కరణలోని కల్పకత | పాఠంలో ఇచ్చిన కళావిష్కరణ కల్పకతతో పూర్తిచేసి క్రియాశీల భాగస్వామ్యం నమోదు చేశారు. | పాఠంలో ఇచ్చిన కళావిష్కరణ కృత్యంగా భావించి పూర్తిచేశారు. | కృత్యంలో ఎలాంటి భాగస్వామ్యం లేదు ఆ కృత్యం కూడా అసంపూర్ణంగా చేశారు. | |
| చిత్రాలగురించి వ్రాయుట | ఎన్నుకొన్న 5 చిత్రాలను ఇవ్వబడిన 6 అంశాల ఆధారంగా విశ్లేషించి స్పష్టమైన పదాలలో రాశారు. | ఎన్నుకొన్న 5 చిత్రాలను సాధారణంగా విశ్లేషించారు. అందులో ఇవ్వబడిన 6 అంశాలను కొద్ది పాళ్ళలో చేర్చారు. | చిత్రాల ఎన్నిక మరియు విశ్లేషణ అసంపూర్ణంగా చేశారు. | |


ఐదుగురు కూడా తీవ్రంగా చర్చిస్తున్నట్లు కనిపిస్తున్నారు
ప్రతిరోజు పాఠశాలకు వస్తున్నప్పుడు హర్‌ప్రీత్‌ను కొందరు పిల్లలు రోడ్డుపై నిల్చొని ఏడిపిస్తున్నారు.
మరియు ఇంటి దగ్గర ఉన్న ఒక బాలుడు ప్రతిరోజు ఆమెను బాధపెడుతున్నాడు.
కాని ఇదంతా వారు ఇంట్లో లేక ఉపాధ్యాయులకు ఎందుకు చెప్పరు?
వారికి సిగ్గుగా అనిపించవచ్చు కాబోలు
ఏదైనా చేయాలి మరి! దీనిని ఆపవలసిందే!
దీని గురించి ఏం చేయవచ్చునో నాకు తెలుసు.... ఒక ఫోన్ చేయాలి!
ఎవరికి?
ఇలా రా చెబుతాను

# 4 నేను మరియు మాధ్యమాలు - 2




జీవితం జీవించడానికి ఉంటుంది. ప్రజలకు చూపించడానికి కాదు.

**ఉద్దేశాలు :**

1. విద్యార్థులు సామాజిక మాధ్యమాలనగా ఏమిటో సొంతమాటలలో వ్యక్తపరచగలుగుట.
2. సామాజిక మాధ్యమాల వలన కలిగే పరిణామాలను సొంత మాటలలో వ్యక్తపరచగలుగుట.
3. సామాజిక మాధ్యమాల వలన వ్యక్తిగత జీవనంపై కలుగు పరిణామాలను గుర్తించగలుగుట.
4. స్త్రీలపట్ల నిర్మాణమయ్యే నిరాదరణకు గల కారణాలు, వాటిపై నివారణోపాయాలను సొంతమాటలలో వ్యక్త పరుచగలుగుట.
5. తనను లేదా ఇతరులను వేధించుచున్నట్లయితే సహాయం అర్థించే ప్రత్యామ్నాయాలను గ్రహించుట.
6. భిన్నలింగ వ్యక్తులపట్ల తన ప్రవర్తనను విశ్లేషించగలుగుట, దానిలో మార్పు తీసుకరావడానికి ప్రణాళిక చేయగలుగుట.
7. ఆరోగ్యవంతులు వ్యసనాలు లేనివారు, చదువుపట్ల దృష్టిని కేంద్రీకరించే విద్యార్థులయొక్క అభివృద్ధి అవకాశాలు, వ్యసన పరులు లేదా మధ్యమాలకు లోబడిన వ్యక్తులకంటె చాలా అధికంగా ఉంటాయన్న అభిప్రాయానికి వచ్చుట.

కొన్ని ప్రకటనలు, సినిమాలు, ధారావాహికలలోని కొన్ని సంఘటనలవలన చాలాసార్లు మన మనసులో స్త్రీలపట్ల అనాదరణ, న్యూనతాభావం నిర్మాణం కావడం మనం చూశాం. వీటివే కొన్ని ఇతర పార్శ్వాలను గూర్చి మనం అర్థం చేసుకొందాం.

### వెదకండి చూద్దాం.

నూనెలు, మసాలాలు, బట్టలు ఉతకడం, సబ్బులు లాంటి ప్రకటనలలో పురుషులు వంటచేస్తున్నట్లు లేదా బట్టలుతుకుచున్నట్లు కనిపిస్తారు.



- కథానాయకుని ప్రాణాలు రక్షించే లేదా ఓడించే కథానాయిక గల చిత్రాలు.
- పురుషులు పిల్లల పోషణ బాధ్యతను చేపట్టునట్టి ప్రకనటలు.
- ఎక్కువ వయసుగల కథానాయిక తక్కువ వయసుగల కథానాయకుడున్నటువంటి చిత్రాలు.
- స్త్రీలు కారు, మోటారు సైకిల్ నడుపుచున్నటువంటి ప్రకటనలు.

- ఏదైన వేగవంతమైన, సాహసవంతమైన, ఒళ్ళు జలదరించునట్టిది చేయాలి, అది ఒక స్త్రీ చేస్తున్నట్లు గల ప్రకటన.



విద్యార్థులకు ఇలాంటి ప్రకటనలు వెతకానికి ఒక వారం సమయం ఇవ్వండి.
వారికి ప్రతి సమూహంలోను ఎన్ని ప్రకటనలు, సినిమాలు కనిపించాయో అడగండి.
వారికి వెతకడం సులభమయిందా, కఠినమయిందా? ఎందుకు? వారికి దీనినుంచి ఏం దృష్టికివచ్చింది?
కారు, మోటార్ సైకిల్ నడపటం, వేగవంతమైన, ఒళ్ళు జలదరించునట్టివి కొన్ని పనులు చేయడం లాంటి వన్నియు స్త్రీలకు సాధ్యపడవా?
వంటచేయడం, పిల్లలపోషణ, బట్టలుతకడం ఇవి కేవలం స్త్రీలకు చెందిన పనులేనా?

**కింది విషయాలనుండి ఏలాంటి సందేశం ఇవ్వబడుతుంది?**

1. ఒక కథానాయకుడు ఎవరైనా ఒక కథానాయికను వెంబడిస్తూ వేధిస్తుంటాడు. అతనికి శిక్షపడదు.

2. కథానాయిక ఎవరికి చెందాలి అనుదానిని గూర్చి కథానాయకుడు మరియు ప్రతినాయకుడు పరస్పరం పోట్లాడుకొంటారు.

విద్యార్థులు ఆలోచించడానికి సహాయం చేయండి.
**స్త్రీల ప్రతిమ**
**ప్రత్యక్షంగా జీవితంలో ఇలా ఉండదన్న స్పృహను విద్యార్థులలో కలిగించే ప్రయత్నం చేయండి.**
ఇలాంటి మరికొన్ని వాక్యాలు, సందర్భాలు విద్యార్థులకు తెలుసునేమో అడగండి.

**ఈవ్ టీజింగ్ :** అమ్మాయిలను వెక్కిరించడం, వేధించడం, బహిరంగస్థలాల్లో అమ్మాయిలను హింసించడం, కావాలని (ఉద్దేశపూర్వకంగా) అసౌకర్యాన్ని కలిగించడం దీనినే 'ఈవ్ టీజింగ్' అంటారు. కొంతమంది దారిలో, గుంపులో ఇలా అసభ్యకరంగా ప్రవర్తిస్తారు. అశ్లీల వాక్యాలు పలకడం, స్పర్శించడం, విమర్శించడం, బలవంతం చేయుట, అసభ్యంగా (వెకలిచేష్టలు) ప్రవర్తించుట, ఉత్తేజపూరిత సైగలు చేయుట వంటి అన్నియు దీనిలో ఉంటాయి.

#### చేసి చూడండి

5-6 మంది అమ్మాయిలు, 5-6 మంది అబ్బాయిలను ఇలా రెండు వేర్వేరు సమూహాలు చేయండి. ప్రతి సమూహం బహిరంగ ప్రదేశంలో కిందనీయబడిన వేధింపులు ఎదురయ్యే సందర్భాల నాట్యీకరణను వేర్వేరుగా చేయించండి. నాటకం అయిన తర్వాత ఉమ్మడిగా చర్చించండి. అబ్బాయిల పాత్రను అమ్మాయిలను, అమ్మాయిల పాత్రను అబ్బాయిలను వేయమని చెప్పండి.

(అమ్మాయి నడుస్తూ వస్తుంది, నలుగురైదుగురు అబ్బాయిలు గుంపుగా కూర్చొని ఉన్నారు)

1వ అబ్బాయి : (ఈల వేస్తాడు).

(అమ్మాయి తలదించుకొని ముందుకు నడుస్తుంది).

రెండవ అబ్బాయి : స్ స్, స్ స్

(ఆమె మరింత ముందుకు వెళ్ళసాగింది).

మూడవ అబ్బాయి : (కాగితం ఉండ విసిరి కొడతాడు)

(ఆమె భయపడి, గబాగబా అడుగులు వేస్తూ ముందుకు వెళ్ళసాగింది)

ఆమె ముందుకెళ్ళాక, మిత్రులందరు నవ్వుకొంటు ఒకరికొకరు చేతులు చరుచుకొంటారు.

నాటకం పూర్తయిన తర్వాత అబ్బాయిలకు, అమ్మాయిలుగా నటిస్తున్నపుడు వారికెలాంటి అనుభవం కలిగింది? వారికి ఆ అనుభవం మళ్ళీ నచ్చుతుందా? అమ్మాయిలకు కలిగే వేధింపుల గురించి వారికి ఏమనిపించింది? అని అడగండి. అబ్బాయిలుగా నటించు వారి అనుభవం ఎలా ఉంది? వారికి అబ్బాయిలుగా ఎక్కువ సమర్థవంతులుగా అనిపించిందా? అని అమ్మాయిలను అడగండి.

#### కొంచెం ఆలోచించండి.

తమ బిడ్డ దురాగతాలను ఎదుర్కొనవలసి వస్తుందనే భయంతో ఎంతోమంది తల్లిదండ్రులు తమ బిడ్డలను చదుకోవడానికి బయటకు పంపరు. ఒక్కదానిని బయటకు వెళ్ళనీయరు. బయట ఉద్యోగమూ చేయనీయరు. ఇలాంటి మనస్తత్వం వలన మరియు దానివలన నిర్మాణమయ్యే అభద్రతాభావం వలన అమ్మాయిల యొక్క ఎన్నో అవకాశాలు చేజారి పోతుంటాయి. ప్రతి ఒక్కరికి మనం సురక్షిత వాతావరణం కల్పించాలి అని మీకనిపిస్తుందా? దాని కోసం మీరేమి చేయగలరు?



#### తరగతిలోని వాతావరణం

1. తరగతిలోని వాతావరణం సమానత్వం పై ఆధారపడి ఉందా?
2. తరగతిలో అసౌకర్యం అనిపించునట్లుగా వెక్కిరించడం, వ్యాఖ్యానించడం ఎవరినుంచైనా జరుగుతుందా?

3. ఒకరి ఇబ్బందులనొకరు గ్రహించి, ఎవరికి అసౌకర్యం కలుగకుండా తగిన శ్రద్ధ తీసుకోబడుతుందా?
4. తరగతి ఉపక్రమాలలో పాల్గొనుటకు అందరికి సమానంగా అవకాశాలు లభిస్తాయా?
5. ఎవరి గురించైనా అక్షేపణీయ అంశాలు రాయడంగాని లేదా వదంతులు వ్యాపింపజేయడం జరుగుతుందా?

పై ప్రశ్నలపై 5-10 నిమిషాలు చర్చించండి .



**బాధ్యతాయుత సామాజిక ప్రవర్తన**

### 1. అసభ్యంగా మరియు అమర్యాదకరంగా వ్యవహరించు వారినుండి పరస్పరం రక్షించుకొనుట.



అనుచిత లేదా అమర్యాదకర చేష్టలనుండి జాగ్రత్తగా నుండండి. ఎవరైన మీపట్ల అసభ్యంగా ప్రవర్తించే ప్రయత్నం చేస్తున్నట్లయితే ఆ వ్యక్తికి స్పష్టంగా 'వద్దు' అని చెప్పండి. మీకు ఎవరిపైనయితే నమ్మకం ఉంటుందో వారికి దీనిగురించి చెప్పండి. మీకు తెలిసిన అబ్బాయిలు-అమ్మాయిలతో ఎవరైనా ఇలా దురాగతం చేస్తునట్లు కనిపించినట్లయితే వారిని నిరోధించండి. అలాగే దీని గురించి మీకు విశ్వసనీయమైన పెద్దవారికి చెప్పండి. అవకాశవాదులను లేదా అనుచితంగా ప్రవర్తించువారిని ఎప్పుడుకూడా సహించకండి.

### 2. మీ చుట్టుప్రక్కలనుండెడు వ్యక్తులను గౌరవించుట.

మనం చాలామంది వ్యక్తులకు ఇష్టులం కావచ్చు గానీ ఆ అందరును మనకు ఇష్టమైనవారని కాదు. అదేవిధంగా మనకు కూడా అనేకమంది వ్యక్తులు నచ్చవచ్చు కానీ ఆ అందరికి మనం కూడా నచ్చుతాము అన్నట్లు గాదు. ఇది గుర్తుంచుకొన్నట్లయితే ఒకరి భావాలను ఒకరు గౌరవించడం సాధ్యం అవుతుంది. ఏ విధంగానయితే మీకు కొన్ని ఇష్టాయిష్టాలుంటాయో అదే విధంగా ప్రతివ్యక్తికి కొన్ని అంశాలు ఎక్కువగా నచ్చవచ్చు లేదా కొన్ని నచ్చకపోవచ్చు.

మీరు ఇతరుల ఇష్టాలను గౌరవించడం నేర్చుకోండి. మీ హద్దులను తెలుసుకొని మసలండి. రద్దీని అవకాశంగా తీసుకొని చేతులతో త్రోయుట, అసభ్యంగా స్పర్శించుట, ఈలవేయుట, అశ్లీలభాషలో ఉత్తరం/లేఖలు, అసభ్య సైగలు చేయుట, గోడలపై ఎవరిగురించి అయిన అవమానకరంగా ప్రకటన/వాక్యాలు రాయడం వంటి ప్రవర్తన నిషేధం. దీనిని విడిచిపెట్టండి. ఇతరులను కూడా ఇలా చేయనీయకండి.

**గుర్తుంచుకోండి.**

సజీవులన్నింటికి జీవించడానికి ఏవోకొన్ని అంశాల అవసరముంటుంది. ఉదాహరణకు చెట్లకు యోగ్యమైన నేల, నీరు, కొన్నిసార్లు ఎరువుల అవసరముంటుంది. జంతువులకు, మనుషులకు కూడా ఇలాంటి అవసరాలే ఉంటాయి. కానీ జంతువులు మరియు మనుషుల మధ్య ముఖ్యమైన భేదం ఏమిటంటే మనిషి తను జీవించడానికి అవసరమైన అంశాలపట్ల నియమాలు పాటిస్తాడు. ఉదాహరణకు దాహం వేస్తే స్వచ్ఛమైన నీటిని పొందడానికి ప్రయత్నిస్తాడు. ఆకలివేసినపుడు చెడిపోయిన ఆహారాన్ని తినడు. అవసరమైనపుడు తనను తాను నిగ్రహించుకొని ధైర్యంగా ఉంటాడు. తాను జీవించడానికి అత్యవసరమైన అవసరాలపట్ల కొన్ని నియమాలు పాటించుట బాధ్యతాయుత వ్యక్తుల లక్షణం.

ఆకర్షణ మరియు దానినుండి నిర్మాణమయ్యే పట్టుదల

ఇతరుల హక్కులను/ఇబ్బందిని గూర్చి ఆలోచించకుండా కావలసిన వస్తువు/వ్యక్తిని లాక్కోవడం–రక్కడం.

ఆవస్తువు/వ్యక్తిని పొందడానికి ఏ మార్గాన్ని అయిన అవలంబించుటకు సిద్ధపడుట.

ఆ వస్తువు/వ్యక్తి నాకే చెందాలి. దానిపై నాకే హక్కుంది అని అనిపించడం.

ఆ వస్తువు/వ్యక్తిపట్ల ఆకర్షణ కలగడం.

ఆ వస్తువు/వ్యక్తి బాగా నచ్చడం.

ఏదేని వస్తువు/వ్యక్తి నచ్చడం, ఉదా. మాదకద్రవ్యాలు, అబ్బాయి/అమ్మాయి

బాధ్యతాయుత వ్యక్తిగా సంభవించే తిరోగమనం

**పై ఆకృతి ఆధారంగా చర్చించండి.**

**అర్థం చేసుకోండి**

మనకు కావలసిన వస్తువు లేదా వ్యక్తిని పొందడానికి ఆకర్షణ మరియు దానినుండి నిర్మాణమయ్యే పట్టుదల వలన మనం పై ఒక్కొక్కమెట్టు ఎక్కుతూ వెళతాం కానీ అదేసమయంలో ఒక బాధ్యతాయుత పౌరులుగా మెట్లుదిగుతూ తిరోగమన దిశలో పోతాం.

## 3. విశ్వసనీయ సమాచారాన్ని సంపాదించండి.



శరీరశాస్త్రం మరియు శరీర విజ్ఞానశాస్త్రంలాంటి విషయాలనుండి మనకు మన శరీరంలోని యంత్రాంగం ఎలా నడుస్తుంది? పోషక విలువలనగా నేమిటి? విటమిన్ అనగా ఏమిటి? వీటిని గూర్చి సమాచారం లభిస్తుంది. కానీ ఆ సమాచారాన్ని యోగ్యంగా అనువర్తనం (ఉపయోజనం) చేస్తేగాని మనం ఆరోగ్యంగా/ధృఢంగా ఉండలేము. ఉదా., విటామిన్‌లకు సంబంధించిన సమాచారముంది. కానీ అవి కలిగియున్న ఆహారాన్ని భుజించనట్లయితే వాటి లాభం శరీరానికి కలగదు. అలాగే మనకు వీటికి సంబంధించిన తప్పుడు లేక పాక్షిక సమాచారం లభించినట్లయితే మనకు భయం, అస్వస్థత అనిపిస్తుంది. ఉదా., కుష్టువ్యాధి ఉన్నవ్యక్తి దగ్గర కూర్చున్నట్లయితే మనకు కుష్టువ్యాధి కలుగుతుంది లేదా కొన్నిసార్లు తప్పుడు సమాచారంతో ఉత్సుకత లేదా విపరీత కుతూహలం నిర్మాణంగావచ్చు. అది శాంతించడానికి పరిణామాలనుగూర్చి ఆలోచించకుండా కృత్యం సంభవించే అవకాశం ఉంటుంది. ఉదా. ఫలానా ఒక 'అ' మందు తీసుకొన్నట్లయితే రెండు రోజులలో ఐదు కిలోల బరువు తగ్గుతుంది.

మీ విషయంలో లేదా మీకు తెలిసిన వారి విషయంలో అత్యాచారం, గృహహింస, బలవంతంచేయుట లాంటి గంభీరకృత్యాలు జరుగుచున్నట్లయితే ఊరికే కూర్చోకండి. వెంటనే **1098** నంబరుకు ఫోన్ చేయండి. ఈ నంబరు బాలల మరియు కౌమారుల సహాయకేంద్రం నంబరు. ఆపదలోనున్న మహిళలకై సహాయకేంద్రం టెలిఫోన్ నంబరు **1010/1091**

## 4. చట్టం యొక్క ఆధారం

ఏదేని ఎలక్ట్రానిక్, కంప్యూటర్ మాధ్యమాల ద్వారా ఉదా, మొబైల్, కంప్యూటర్, పెన్‌డ్రైవ్, కెమెరా మొదలైన వాటి ద్వారా చేయబడే నేరాలను సైబర్‌క్రైమ్ అని సంబోధించబడుతాయి. ఎవరైన వ్యక్తిలేదా సంస్థను గూర్చి అశ్లీల, ఆక్షేపణపూరిత అంశాలు ప్రసారం చేయడం, వ్యక్తిగత సంవేదనశీల సమాచారాన్ని దొంగిలించడం, దుర్వినియోగం చేయడం అసభ్యంగా ప్రవర్తించడం లేదా అంశాలను ప్రసారం చేయడం సైబర్ చట్టాలక్రింద నేరం. దానికై జైలుశిక్ష, జుర్మానా రెండూ విధించవచ్చు.

విద్యార్థుల సహాయానికై వారికి బాధ్యతాయుత వ్యక్తుల టెలిఫోన్ నంబర్ ఇవ్వండి.

### యోగ్యం/అయోగ్యం

కింది కౌమారదశలోని విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్నారని మీకనిపిస్తుందా?



1. మీ మిత్రునికి ఒక అమ్మాయి ఇష్టం, ఆమె ట్యూషన్‌కు వెళుతున్నపుడు ఆ అబ్బాయి అమ్మాయిని వెంబడిస్తాడు. ఆమె ప్రతిఘటించింది. ఇప్పుడతను ఆమెను అపఖ్యాతిపాలు చేస్తానని భయపెడుతున్నాడు.
2. రద్దీలో అమ్మాయిలను త్రోయడం, అశ్లీల దృష్టితో స్పర్శించడం లాంటివి కొంతమంది మీ మిత్రులకు ఇష్టం.
3. తరగతిలోని ఒక అమ్మాయిని గూర్చిగాని లేదా అబ్బాయిని గూర్చిగాని అపఖ్యాతి పాలుచేసే లేదా వారిని అవమాన పర్చు వాక్యాలు నల్లబల్లపై రాయడం.
4. ఇతర అబ్బాయిల/అమ్మాయిల ఫోటోలు వారి అనుమతి లేకుండా రహస్యంగా తీయడం.
5. పాఠశాల వదలిన తర్వాత మీ మిత్రులు ఇతర అబ్బాయిలు-అమ్మాయిలను గూర్చి వ్యాఖ్యానించడం.



ఇవ్వబడిన వాక్యాలపై చర్చించి ఏది యోగ్యమో, ఏది అయోగ్యమో, ఎందుకు అను విషయం గురించి స్పష్టం చేయమని చెప్పండి.

**ఇలాంటి సందర్భాలలో మీరేం చేస్తారు? ఆలోచించండి.**

- మీ స్నేహితుడు లేదా స్నేహితురాలిని పాఠశాల నుండి ఇంటికి వెళుతున్నపుడు కొంతమంది అబ్బాయిలు వెక్కిరిస్తారు, బాధిస్తారు.
- మీ స్నేహితుడు/స్నేహితురాలు చాలా నమ్మకంతో మీకు 'ఆ' ప్రత్యేకవ్యక్తి దరిదాపులో ఉన్నపుడు అతనికి/ఆమెకు చాలా కలవరం అనిపించి ఒత్తిడి కలుగుతుందని చెప్పెను.
- మీ మిత్రునికి గుట్కాతినడం అలవాటు అయింది. అతను గుట్కాకు బానిస అవుతున్నాడు.
- మీ మిత్రుడు అమ్మాయిలతో/స్త్రీలతో చాలా అమర్యాదకరంగా ప్రవర్తిస్తాడు. అతని ఆలోచనను ప్రవర్తనను మీరు మార్చాలను కొంటున్నారు.

పిల్లలను నాలుగు లేదా ఐదు జట్లుగా విభజించండి. ప్రక్కనున్న ఒక్కొక్క ఉదాహరణను ఒక్కొక్క జట్టుకు ఇవ్వండి. ఈ సమస్య మీ మిత్రుని విషయంలో జరిగినట్లయితే నీవు అతనికి ఎలా నచ్చచెబుతావు? 10 నిమిషాలు చర్చించండి. తరగతి ఎదురుగా ప్రదర్శన నివ్వండి. నోటుపుస్తకంలో రాయండి.

## సామాజిక మాధ్యమాలు

సమాజంలోని వివిధ సమూహాలలోని ప్రజలు ఒకరితోనొకరు కలిసి ఉండటానికి, సంభాషించుటకు, తమతమ జీవితాలలోని సంఘటనలు, సందర్భాలను ఒకరికొకరు చెప్పుకోవడానికి ఏ మాధ్యమాలనుపయోగిస్తారో వాటిని సామాజిక మాధ్యమాలని అంటారు. WhatsApp, Facebook, Twitter మొదలైనవి ప్రస్తుత కాలంలో ఉపయోగించబడే కొన్ని సామాజిక మాధ్యమాలు.






## సమాచార ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల మధ్య భేధాలు

సమాచార ప్రసార మాధ్యమాలు, WhatsApp, Facebook లాంటి సామజిక మాధ్యమాల మధ్య మీకు ఏమి బేధం కనిపిస్తుంది? మీరు ఆలోచించడానికి క్రింద కొన్ని అంశాలివ్వబడినవి –

1. ఖర్చుతో కూడినది/తక్కువ ఖర్చుతో కూడినది.
2. చాలా మందికి చేరుతుంది/చేరదు.
3. నియమాలు, నియంత్రణ, జవాబుదారీతనం.
4. ఉపయోగించుట సులభం/కఠినం.
5. ప్రభావవంతం/నిష్ఫలత్వము

## సామాజిక మాధ్యమాల నుండి లభించు సమాచారం.

కింది సందేశం WhatsApp లో చాలా పరిభ్రమిస్తుంది.

"భారతజాతీయ గీతం సర్వోన్నతమైనదని UNESCO ప్రకటించింది."

సాధ్యమైనచో విద్యార్థులకు ఈ సందేశాన్ని గూర్చి సమాచారాన్ని వెదకి దాని సత్యాసత్యాలను పరీక్షించి చూసుకొమ్మని చెప్పండి.

1. మీ అమ్మానాన్నలు మిత్రులు, మిత్రురాండ్రు WhatsApp సమాచారాన్ని పరిశీలించి చూస్తారా?
2. అసత్యసమాచారాన్ని వ్యాపింపజేయబడుచుంటే దాని పరిణామం ఏం కాగలదో చర్చించండి.

## అర్థం చేసుకోండి

**అబద్ధపు సమాచారాన్ని వ్యాపింపజేయుటవలన పరిణామాలు.**

సామాజిక మాధ్యమాలపై ఎవరి నియంత్రణ లేకపోవడంచే ఎవరేం సమాచారాన్ని చేర్చినను దానికెవరు కూడా బాధ్యులు గారు. అనేకసార్లు సమాజ కంటకులు దీనిని వినియోగించుకొంటారు. రకరకాల సమూహాలను గూర్చి, ప్రజలలో అపార్థాలను వ్యాపింపజేయడం, తన అభిప్రాయమే సత్యం అన్నట్లుగా చెప్పి వదంతులను వ్యాపింప జేయడంలాంటివి అనేక రకాలుగా జరుగుతాయి. ఒక బాధ్యతగల పౌరునిగా ఇలా చేయకుండా, ఇలాంటి సమాచారం మీకు చేరినట్లయితే దానిని బాగుగా ధృవపరచుకొని, దానిలోని సత్యం అంగీకారమయితేనే దానిపై నమ్మకముంచి ముందుకు పంపడం లేదా పంపకపోవడం దీనిని మనం తప్పకుండా పాటించాలి.

ఏదైనా సమాచారం లభించినట్లయితే దానిని పరీక్షించేపద్ధతి –

1. ఇంటర్నెట్‌లో ఆ సమాచారం ఎక్కడయినా కనిపిస్తుందేమో ముందు దానిని పరీక్షించండి.
2. ఆ సమాచారం కనిపించినట్లయితే అది ఏదైనా అధికారిక వార్తాపత్రికలో లేదా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉందేమో చూడండి.
3. సమాచారమిచ్చేవారు అధికారిక వ్యక్తులేనా? వారివద్ద దానిగురించి ఏమైనా గణాంకాలున్నాయా లేక కేవలం అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారో చూసిన తర్వాత దానిపై నమ్మకముంచండి.

### మనపై కలిగే పరిణామాలు

facebook, Twitter లేదా WhatsApp వీటి గురించి మీకేమి తెలుసు?

మీరు రోజులో ఎంత సమయాన్ని వీటన్నింటిని ఉపయోగించుటలో గడుపుతారు?

మీకు ఈ మాధ్యమాలన్నింటిని ఉపయోగించుటకు మరింత సమయం దొరికినచో బాగుండుననిపిస్తుందా? ఎందుకు?

విద్యార్థులను సమూహాలుగా చేసి, చర్చించుటకు వారికి 10 నిమిషాలు ఇవ్వండి. ప్రతి సమూహం వారి కారణాలు చెప్పాలి. కారణాలను నోట్‌బుక్‌లో రాసుకోండి.



### మనం చెప్పింది వింటున్నారు అని అనిపించడం.

సామాజిక మాధ్యమాలలో మన ఏ భావవ్యక్తీకరణకైన ప్రతిస్పందన లభిస్తుంది. మనం వ్యక్తం జేసే ప్రతి ఆలోచన, జాగ్రత్తగావిని, శ్రద్ధగా అర్థం చేసుకొంటున్నారు అను భ్రమలో మనముండవచ్చు, నిజానికి మనం చేసిన ప్రతి పని లేదా వ్యక్తం జేసిన ప్రతి ఆలోచన స్వీకరించబడుతున్నట్లు గాదు.

## నిజ జీవితం మరియు ఆన్‌లైన్ జీవితం



సామాజిక మాధ్యమాలలో ప్రతివ్యక్తి తమ జీవితంలో సంభవించు మంచి విషయాలనే జనానికి చేరవేసే ప్రయత్నం చేస్తాడు. కానీ నిజజీవితంలో సుఖదుఃఖాలు రెండూ ఉంటాయి. ఇతరులు పంపిన సమాచారాన్ని చూసి వారందరు సంతోషంగా ఉన్నారు. మన జీవితంలో మాత్రం అలాంటిదేమి జరగడంలేదని అనిపించి చాలామంది నిరాశకు లోనయే అవకాశముంటుంది.

## పరిపూర్ణత్వ భ్రమ

మన రూపము, మన జీవితం, మన బంధుత్వాలు ఎల్లప్పుడు ఉన్నతంగా, దోషరహితంగా, పరిపూర్ణంగా, ఆదర్శంగానే ఉండాలి, లేకుంటే అవి పనికిరానివన్న నమ్మకం సామాజికమాధ్యమాల వలన ఏర్పడుతుంది. అందువల్ల చిన్న విషయాలను పెద్దగా చేసి చూపడం, లేనివాటిని గూర్చి భ్రాంతికి లోనవడం మరియు వ్యక్తిగత జీవితం మాత్రం అలా లేదని ఆత్మన్యూనతాభావం కలిగి ఉండడం ఇలా అనేకసార్లు కనబడుతుంది. నిజానికి మాత్రం మన రూపం, మన జీవితం, మన బంధుత్వాలు అపరిపూర్ణంగా ఉంటాయి. అవి ఉత్తమంగా ఉండటానికి ప్రయత్నం చేయవలసి వస్తుంది.

## పరిస్థితిని గ్రహించడం

ఏదైనా పరిస్థితికి సంబంధించిన జ్ఞానం కలగడానికి అనేక అంశాలు అవసరమవుతాయి. పదాలు, శారీరక భాష, హావభావాలు, మాట్లాడేపద్ధతి మొదలగునవి. ఒక పరిశోధనను బట్టి కేవలం 7% సంభాషణ పదాలతో జరుగుతుంది. మిగిలిన 93% సంభాషణ శరీరభాష, హావభావాలు, మన స్వరం వీటినుండి జరుగుతుంది. పరిస్థితి అర్థం గానంత వరకు మనకు సమాజంలో మెదలడం మరియు వ్యవహరించడం కుదరదు. అందుకవసరమయ్యే మెదడులోని బంధాలు కేవలం ప్రత్యక్ష అనుభవాల వలననే తయారవుతాయి. సామాజిక మాధ్యమాల వంటి కల్పనా ప్రపంచంలో ఎంత సమయం గడుస్తుందో, అంతగా ప్రత్యక్ష అనుభవాల అవకాశాలు తగ్గుతూ పోతాయి. అంతే గాక జీవించడానికి అవసరమయ్యే కౌశల్యాలు అభివృద్ధి చెందవు అని దీనర్థం.

## లిఖిత పదాలను అర్థం చేసుకోవడం

### కొంచెం గమ్మత్తు చేద్దాం



చార్ట్ పేపరుతో 5-6 చీటీలు తయారు చేయండి. ప్రతిదాని ముందువైపు లైక్ గుర్తును గీయండి. వెనకవైపు ఏదేని విషయాన్ని గూర్చి ప్రతిక్రియను తెలిపే ఏవేని వాక్యాలు రాయండి. మీరు మీకు తోచినట్లుగా వాక్యాలు రాయవచ్చు.

1. చాలా బాగుంది.

2. బాగుంది. మరీ ప్రత్యేకత ఏమి లేదు.

3. పర్వాలేదు. తప్పేమిలేదు.

4. పర్వాలేదు. నాకు నచ్చింది.

5. పర్వాలేదు, నేనెక్కువ ఆశించాను కానీ ఇప్పుడేమి చేస్తాం?

6. ఉత్కృష్టంగా ఉంది.

ఒక విద్యార్థిని ఎదురుగా కూర్చోబెట్టండి. అతనికి కేవలం 'లైక్' గుర్తు గీసిన వైపు మాత్రమే కనిపిస్తుంది, కానీ ఇతరులకు మాత్రం రెండవవైపు కనిపించునట్లుగా చీటీలను తయారు చేయండి. ఇప్పుడా విద్యార్థి ఏదైన కృత్యం చేయాలి. పాటపాడటం, జోక్ చెప్పడం మొదలగునవి. ఇతర విద్యార్థులలో నుండి ఎవరైనా దానిలోని ఒక చీటీ తీసి లైక్ వైపును ఆ విద్యార్థికి చూపాలి. ఆ విద్యార్థి లైక్ అర్థం ఏమై ఉంటుందో ఆలోచించి ఇతరులకు చెప్పాలి.

**అర్థం చేసుకోండి**

ఒక లైక్ గుర్తుకు ఇన్ని రకాల అర్థాలుంటాయి. మరలాంటపుడు సామాజిక మాధ్యమాలే మనం వ్యక్తం గావడానికి, ఇతరులకు ప్రతిక్రియను తెలుపు ముఖ్యమైన సాధనమైనపుడు, దానివలన జనంతో మన వ్యక్తిగత సంభాషణ తగ్గిపోయినచో మనకు జనంపట్ల, జనానికి మనపట్ల అనేక అపార్థాలు కలుగవచ్చునని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

**ఒంటరితనం**

**పోల్చండి**



| | |
|---|---|
| 1. అ – నిత్యం వ్యాయామం చేస్తాడు. మరియు ఆడుకోవడానికి వెళతాడు. | 1. బ – చాలారాత్రి వరకు మొబైల్‌పై గేమ్‌లు ఆడుతాడు. అందువలన తొందరగా లేవలేడు. వ్యాయామం చేయడు. సైకిల్‌పై వెళ్ళినా లేదా బస్‌లో వెళ్ళినా పాటలు వింటూ మొబైల్‌తో ఆడుతుంటాడు. |

| | |
|---|---|
| 2. పాఠశాలలో అతని మిత్రులతో మాట్లాడుతాడు. భోజన విరామంలో మిత్రులు అందరు ఒకచోట కూర్చుని తింటారు. మాట్లాడు కొంటారు. | 2. భోజన విరామంలో అతను, అతని మిత్రులందరు భోంచేస్తున్నపుడు తమతమ మొబైళ్ళను చూస్తుంటారు. |
| 3. సాయంత్రం కుటుంబ సభ్యులతోను, పక్కింటి వారితోను ముచ్చటస్తాడు. | 3. రాత్రి అందరితోపాటు భోంచేయడు. ఒంటరిగా టి.వి. చూస్తూనో లేదా ఇంటర్నెట్ చూస్తూనో భోంచేస్తాడు. |
| 4. అ-సామాజిక మాధ్యమాలను పరిమితంగా ఉపయోగిస్తాడు. కానీ అతనిని ఆ చుట్టు ప్రక్కల వారందరు గుర్తుపడతారు. | 4. బ-కు ఫేస్‌బుక్‌లో 1500 మిత్రులు (ఫ్రెండ్స్) ఉన్నారు. |

**మీ దృష్టిలో ఎవరు ఎక్కువ ఒంటరి?**

**అర్థం చేసుకోండి**

సామాజిక మాధ్యమాల మూలంగా మనం చాలా మందితో కలిసిపోయామని మనకు చాలామంది మిత్రులున్నారని మనకు అనిపిస్తుంది. కానీ ఈ కలిసిపోవడమనేది మరీ పైపైననే. దీనితో అర్థవంతమయిన స్నేహం లాంటి అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. ఎంత సమయం మనం ఆన్‌లైన్‌లో గడుపుతామో మనం ఎదురెదురుగా మాట్లాడు కోవడానికి అంత తక్కువ సమయమిస్తాం. దానివలన మన మనసులోనిది చెప్పుకోదగినంత స్నేహం ఎవరితోను కలగదు.

**ఎవరెక్కువ అభివృద్ధి చెందుతారు?**

అయిదు బొమ్మలను చేయండి /తీసుకరండి. వాటికి.

1. వ్యసన పరుడు.
2. వంచనకు గురికావడంతో నిరాశకులోనై పాఠశాల వదలిన వ్యక్తి.
3. ప్రకటనలు, మాధ్యమాల ప్రభావంవల్ల చదువునుండి దృష్టి మరలిన వ్యక్తి.
4. సామాజిక మాధ్యమాల వల్ల తప్పుడు సమాచారం ప్రభావానికి లోనై అల్లర్లలో పాల్గొనేవ్యక్తి.
5. ఆరోగ్యవంతులు, పాఠశాలలో దృష్టికేంద్రీకరించు యువకుడు/యువతి.

కింది అంశాలపై సకారణంగా చర్చించండి –

1. ఎవరి భావిజీవితం ఆరోగ్యవంతంగా ఉంటుంది?
2. ఎవరి కరియర్ బాగుంటుంది?
3. ఎవరి మానసిక ఆరోగ్యం బాగుంటుంది?
4. ఇంట్లో వారితో ఎవరి సంబంధాలు బాగుంటాయి?
5. ఎవరు తమ సరదాలు – మజాలు, అభిరుచి పెంపొందించుకో గలుగుతారు?

తరగతిలో ఒక చివరి నుండి ప్రారంభించి రెండవ చివరికి పోవాలి.
ప్రతి ప్రశ్నను అడిగిన తర్వాత ఏదేని వ్యక్తిత్వానికి సంబంధించిన జవాబు ఔను అయినట్లయితే బొమ్మను ఒకడుగు ముందుకు తీసుకెళ్ళండి. లేదు అయినట్లయితే అక్కడే ఉండనీయండి. ప్రశ్నలన్నీ అయిపోయిన తర్వాత ఎవరు అందరికంటె ఎక్కువ ప్రగతిని సాధించారో చూడండి.
దీనినుండి ఏమి అర్థం అయినదో అడగండి?

మాధ్యమాల సానుకూల అంశాలు

**అర్థం చేసుకోండి**

మాధ్యమాల ప్రతికూల అంశాలను మనం చూశాం. అలాగే సానుకూల అంశాలు కూడా అత్యంత ముఖ్యమైనవి. మాధ్యమాలవల్ల మనకు పౌరాణిక, చారిత్రాత్మక, వైజ్ఞానిక సమాచారం లభిస్తుంది. శైక్షణిక సూచనలు, ఫలితాలు, ప్రబోధనాత్మక సమాచారం, ఆహ్వానాలు, దృశ్యశ్రవణ సమాచారాన్ని ఒక్కక్షణంలోనే పొందవచ్చుననేది కూడా గుర్తుంచుకోవాలి. దాంతోబాటు మాధ్యమాలవల్ల ఆలోచనలు ఇచ్చి పుచ్చుకోవడం సులభమవుతుంది. అలాగే జాతీయ ఐక్యత, సామాజిక పరివర్తనలో కూడా మాధ్యమాల పాత్ర ముఖ్యమైనది. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, పరిశ్రమలు, వ్యాపారంలాంటి రంగాలలో మాధ్యమాలుపయోగించ బడుచున్నాయి.

వీటికంటె వేరే సానుకూలమైన మాధ్యమాల ఉపయోగాలను మీ నోట్‌పుస్తకంలో రాయండి.

సామాజిక మాధ్యమాల ప్రభావన్ని సమర్థవంతంగా నిర్వహించుట.

## 1. అర్థం చేసుకోండి

మీపై సామాజిక మాధ్యమాల వల్ల కలిగే ప్రభావం గురించి జాగ్రత్త వహించండి. ఆ ప్రభావాన్ని బాగా అర్థం చేసుకోండి.

## 2. గుర్తించండి

మీరు స్వయంగా రోజులో ఎన్నిసార్లు సామాజిక మాధ్యమాలనుపయోగిస్తారో దానిపై దృష్టి పెట్టండి. మీకు మీఫోన్/ఇంటర్నెట్ ఉపయోగించక పోతే కలవరం కలుగుతుందా? దీనిని గూర్చి ఆలోచించండి.

## 3. సవాలు చేయండి.

రోజు కొంత సమయాన్ని మీకు కేటాయించుకొనుటకు నిర్ణయించుకోండి. మొబైల్, ఇంటర్నెట్‌లనుండి దూరంగా ఉండడానికి ప్రయత్నించండి. ప్రారంభంలో 10 నిమిషాలు మీ గురించి ఆలోచించడానికి, మీ ఆరోగ్యం కోసం కేటాయించడం మొదలుపెట్టి, మెల్లమెల్లగా ఈ సమయాన్ని పెంచుతూపోండి.

FLC2Q1

## 4. అమలు చేయండి.

మీరు నిర్ణయించుకొన్న మార్పులను అమల్లో పెట్టండి. సఫలీకృతులు కాలేక పోయినట్లయితే మీ తల్లిదండ్రులతో మాట్లాడండి. మీరేమి చేయుటకు ప్రయత్నిస్తున్నారో వారికి అర్థమగునట్లు చెప్పి, కొత్త ప్రణాళికలు చేయండి.

మూల్యాంకనం (ప్రాధాన్యత 15%)

| అభిలక్షణాలు | ఉత్తమం (చాలా బాగుంది) | సరియైనది (సంతృప్తికరం) | సరిగాలేదు (అసంతృప్తికరం) | మార్కులు |
|---|---|---|---|---|
| ప్రకటనలు వెతకండి. | ప్రకటనలు వెదకే ఉపక్రమంలో చురుకుగా పాల్గొని తమ నిష్కర్షను స్పష్టంగా వెలిబుచ్చారు. | పాల్గొన్నారు కానీ ఎలాంటి నిష్కర్షను వెలిబుచ్చలేదు. | ఇతర విద్యార్థుల నోటు పుస్తకాలలో చూసి జవాబులు పూర్తిచేసారు. | |
| తరగతిలోని వాతావరణం ఆత్మవిమర్శ | నిజాయితీగా ఆత్మ విమర్శ చేసుకొని, అవసరమైనచో మార్పులు చేయడానికి ప్రణాళికలు చేసారు. | ఆత్మవిమర్శ చేసుకొన్నారు కానీ ఎలాంటి మార్పులు సూచించలేదు. | ఇతర విద్యార్థుల నోటుపుస్తకాలలో చూసి జవాబులు పూర్తిచేసారు. | |
| మీరేమి చేస్తారు? | సమూహచర్చలో ఉత్సాహంగా పాల్గొని పాఠంలో చెప్పబడిన అంశాలాధారంగా ఉపాయాలను సూచించారు. | చర్చలో పాల్గొన్నారు కానీ పాఠంలోని అంశాలను ప్రణాళికలో చేర్చలేదు. | చర్చలో పాల్గొన లేదు, కేవలం ఇతరులు చెప్పినవి విన్నారు. | |


లోబో ఉత్సాహంగా పరుగెడుతు, పరుగెడుతు నిశా వద్దకు వస్తాడు.
నేను గాయకున్ని అవుతానని నిర్ణయించుకొన్నాను.
ఎలా
చూడు, నాకు పాడటం ఇష్టం, బాగాపడవచ్చు, నేను పాటలు నేర్చుకొంటున్నాను అంతేగాదు గాయకుడు అయే అవకాశాలు కూడా ఉన్నాయి. అంటే అభిరుచి, సామర్థ్యం మరియు అవకాశాలు అన్ని కలసివచ్చాయి.
ఔను, నిజమే
ప్రతి దశలోను ఇలాగే ఆలోచించవలసి వస్తుంది
చేతిలోకి తీసుకొన్నదానిని బాగాచేయాలి. మనం పెరిగినకొలదీ వేర్వేరు ప్రత్యామ్నాయాలు మనకు ఎదురవుతాయి.
కానీ, అభిరుచి, సామర్థ్యం, అవకాశాలను కూర్చుకొంటు ముందుకు సాగాలి.

# 5 నేను మరియు నా కరియర్



ప్రయత్నం చేయకపోవడమే ప్రపంచంలో ఒక అపజయం.

**ఉద్దేశాలు :**

1. కరియర్‌కు సంబంధించి కొన్ని వాడుకలోనున్న నమ్మకాలను గూర్చి పునరాలోచన చేసి తమ అభిప్రాయాన్ని తెలుపగలుగుట.
2. 'కరియర్ అనేది ఒకేసారి జరిగే సంఘటనకాకుండా నిరంతరం జరిగే ఒక ప్రక్రియ' అని సొంత మాటలలో వివరించగలుగుట.
3. అభిరుచి పరీక్ష పరిచయం. అభిరుచి పరీక్షయొక్క ప్రాముఖ్యతను సొంత మాటలలో చెప్పగలుగుట.
4. మహాకరియర్ మిత్ర పోర్టల్ యొక్క పరిచయం.
5. సొంత లక్ష్యాన్ని కచ్చితంగా నిర్ణయించుకోగలుగుట. అలాగే దానిని పదాలలో పొందుపరచడం తెలియుట, అందుకై సమయ సూచిక తయారు చేయగలుగుట.
6. తమ కరియర్ సంకల్పం గురించి తమ తల్లిదండ్రులతో నిర్మాణాత్మకంగా సంభాషించుటకు ప్రణాళికను తయారు చేసుకోగలుగుట.
7. 10వ తరగతి తర్వాత ప్రవేశ ప్రక్రియలో అవసరమయ్యే పత్రాలు, అందుబాటులోగల కొన్ని ఉపకారవేతనాల వివరాలు తెలుసుకొనుట.

గత సంవత్సరం మనం కరియర్ అంటే ఏమిటి, కరియర్‌ను ఎలా ఎన్నుకోవాలి, కరియర్ మాజిక్ ఫ్రేమ్‌వర్క్ గురించి వివరాలు తెలుసుకొన్నాం. ఈ సంవత్సరం మనం పదవ తరగతి తర్వాతగల ప్రత్యామ్నాయాలను గూర్చి అలాగే లక్ష్యాన్ని నిర్ణయించుకొనుట గూర్చి అధిక వివరాలు తెలుసుకొందాం.

### కరియర్ గురించి కొన్ని అభిప్రాయాలు

అడిగిన ప్రశ్నలను గూర్చి విద్యార్థులతో చర్చించండి. వారి అభిప్రాయాలను తెలుసుకోండి. వారిని ప్రతిప్రశ్నలు అడగండి. వారి సమాధానం 'ఔను' అయినట్లయితే ఎందుకు 'కాదు' అయినట్లయితే ఎందుకో స్పష్టం చేయమని చెప్పండి.

ప్రాథమిక చర్చానంతరం కింది ఉదాహరణలివ్వండి. ఇచ్చిన వాక్యాలకు సంబంధించి తమ అభిప్రాయాలను మార్చుకోవాలని వారికి అనిపించిందా అని అడగండి. దానిని వివరించడానికి ప్రోత్సహించండి.



1. మీ ఆర్థిక పరిస్థితి బాగున్నట్లయితేనే కరియర్‌ను నిర్మించుకోగలుగుతారు.

ఔను　　　　　　　　　　కాదు

2. మీ కరియర్ ఎంపికలో ఒకసారి పొరపాటు జరిగినట్లయితే, మళ్ళీ మీరు ఎప్పటికి కూడా సఫలీకృతులు కాలేరు.

ఔను　　　　　　　　　　కాదు

3. కేవలం విజ్ఞానశాస్త్రం లేదా గణితం తీసుకుంటేనే కరియర్ నిర్మించుకోగలుగుతారు.

ఔను　　　　　　　　　　కాదు

4. ఏ కరియర్‌లో అన్నింటికంటె ఎక్కువ డబ్బు లభిస్తుందో అలాంటి కరియర్‌నే ఎన్నుకోవాలి.

ఔను　　　　　　　　　　కాదు

5. 'ఉద్యోగం చేయడం' ఇదే కరియర్‌ను నిర్మించుకోవడానికి గల ఏకైక మార్గం.

ఔను　　　　　　　　　　కాదు

1. శాస్త్రజ్ఞులు డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం, పారిశ్రామికవేత్త ధీరుభాయ్ అంబానీ, ఒలంపిక్ పతక విజేత కుస్తీవీరుడు సుశీల్‌కుమార్, నటుడు రజనీకాంత్ ఇలాంటి ఎందరో వ్యక్తులు పేదరికం నుండే పైకి వచ్చి తమతమ రంగాలలో రాణించారు.




2. హరీపాటర్ రచయిత్రి జె.కె. రౌలింగ్ పూర్వాశ్రమంలో ఇంగ్లీష్ టీచర్‌గానుండెను. అనిల్‌కుంబ్లే, హర్షాభోగ్లేలు క్రికెట్ రంగంలోకి రాకముందు ఇంజనీర్లు, అలాగే రచయిత చేతన్ భగత్ కూడా ఇంజనీయరే. నటులు శ్రీరాం లాగు, మోహన్ ఆగాశేలు నటులు గాకముందు వైద్యరంగంలో విద్యనభ్యసించారు.



3. షెఫ్ సంజీవ్‌కుమార్, చాలామంది విలేఖరులు, ఆటగాళ్ళు, మన దేశంలోని ఆర్థికవేత్తలు, రచయితలు, కవులు, సంగీత విద్యాంసులు కళలు, లలితకళలు, మానవీయ విద్య, వాణిజ్యం లేదా కౌశల్యాధారిత విద్యనభ్యసించి తమ కరియర్‌ను నిర్మించుకొన్నారు.



4. డా॥ ప్రకాశ్ ఆమ్టేగారు వైద్యశాస్త్రంలో డిగ్రీ పొందారు. పట్టణంలో వైద్యసేవలనందించి చాలాడబ్బు సంపాదించగలిగేవాడు. కానీ ఆయన అలాచేయకుండా చంద్రపూర్‌లోని ఆదీవాసి జనసమూహానికి వైద్యసేవలు అందించడమే అధిక శ్రేయస్కరంగా భావించాడు.

5. పూర్వకాలంలో ప్రజలకు ఉద్యోగం చేయడమే అధిక సురక్షితం అనిపించేది. కానీ ఇప్పుడు అన్ని రంగాలలోను వివిధ రకాల అవకాశాలు లభ్యమవడంతో వృత్తి వ్యాపారాలు చేయడం గతంలోకంటే సులభం మరియు జనసమ్మతమైనవి. అందువల్ల వృత్తి వ్యాపారాలు చేయడమనేది కూడా కెరీర్ నిర్మించుకొనే ఒక ముఖ్యమైన మార్గం అయింది. (ఉదాహరణలివ్వండి)

**కింది ఉదాహరణలను గూర్చి ఆలోచించండి.**

1. పాయెంగ్ యాదవ్ అనే అస్సామీ వ్యక్తి ఒంటిచేత్తో 37 సంవత్సరాలు కష్టించి 1360 ఎకరాల ప్రాంతంలో చెట్లు నాటి అడవినే సృష్టించాడు.
2. సార్వజనిక ఆరోగ్యంలో డా॥ అభయ్ మరియు డా॥ రాణీ బంగ్ పరిశోధనల వల్ల గడ్చిరోలి జిల్లాలో బాలల మృత్యు ప్రమాణం తగ్గింది.
3. రాజేంద్రసింగ్ గారు ప్రజల భాగస్వామ్యంతో 4500 చిన్న ఆనకట్టలు కట్టి రాజస్థాన్‌లో భూగర్భజలమట్టాన్ని పెంచగలిగాడు.

పై ఉదాహరణలలోని వ్యక్తులు తమ కరియర్‌లో సఫలీకృతులైనారని మీకనిపిస్తుందా? వారు సఫలీకృతులు కావడానికి, కరియర్ నిర్మాణం యొక్క నిర్వచనం ఏమై ఉంటుందని, మీకనిపిస్తుంది?

కింది అంశాలపై చర్చించండి. వారిని ఆలోచించనీయండి.

1. సఫలీకృతులు కావడం అంటే ఏమిటి?
2. ఉదాహరణలలో ఇచ్చిన వ్యక్తులు సఫలీకృతు లేనా?
3. వారు వారిపనిలో చాలాడబ్బు సంపాదించగలిగారా?
4. డబ్బు సంపాదించడమే కరియర్ యొక్క ఉద్దేశంగా ఉండాలా?

## కరియర్ - సంఘటన కాదు ప్రక్రియ

మినాజ్ డిగ్రీ తీసుకొన్న తర్వాత ఆమె ఒక కంపనీలో పనికి కుదిరింది. కొత్తగా చేరే ఉద్యోగులకు కంపనిలో నడిచే పనిని నేర్పే బాధ్యత ఆమెకు అప్పగించబడినది. ఆ బాధ్యతను నెరవేరుస్తూ, నెరవేరుస్తూ తనకు బోధన అంటే ఇష్టమని, చాలా బాగ బోధించగల్గుతానని ఆమెకు అనిపించింది. అలాగే ప్రస్తుతం ట్యూషన్ తీసుకొనేవారి అవసరం చాలాఉంది. కొన్ని సంవత్సరాల తర్వాత ఆమె ఆ కంపనీ వదలి సొంత ట్యూషన్ క్లాస్ ప్రారంభించగా ఆమెకు మంచి స్పందన లభించింది.

రమేష్ వాణిజ్య శాఖలో డిగ్రీ తీసుకొని ఒక హాస్పిటల్‌లో అకౌంటెంట్‌గా చేరాడు. అకౌంట్స్ పనితో బాటు కార్యాలయ నిర్వహణలో కూడా నేర్పుతో బాటు శ్రద్ధ కలదని అతనికి పని చేయునపుడు తెలిసింది. ఉద్యోగం చేస్తూ అతను ఎమ్.బి.ఏ. డిగ్రీ పొందాడు, దాంతో హాస్పిటల్‌లో నిర్వాహకునిగా అతనికి ప్రమోషన్ లభించింది.

ఇచ్చిన ఉదాహరణల నుండి ఏమి తెలుస్తుందో అడగండి. కింది అంశాలపై చర్చించండి -

1. ప్రతి ఒక్కరు ప్రారంభంలో నిర్ణయించుకొన్న మార్గంలోనే తమ కరియర్ నిర్మించుకోగలిగారా?
2. ఇచ్చిన ఉదాహరణలలో కరియర్ మార్గం మారుటకుగల కారణాలు ఏమై ఉండొచ్చు?
3. ముగ్గురు కూడా తమ కరియర్ నిర్మించుకోగలిగారని మనం అనుకోవచ్చునా?

జోసెఫ్ ఒక రైతు. అతనికి సొంత పొలం ఉంది. ప్రస్తుతం వ్యవసాయోత్పత్తులపై ప్రక్రియ జరిపి వాటిని నిలువచేసి వాటినుండి వివిధ ఉత్పత్తుల తయారు చేయుటకు బాగా ఆదరణ గలదని జోసెఫ్‌కు తెలిసింది. దాంతో జోసెఫ్ ఫుడ్‌ప్రాసెసింగ్‌లో పై చదువు చదివి వ్యవసాయానికి అనుబంధంగా సొంత వ్యాపారాన్ని ప్రారంభించాడు.



**అర్థం చేసుకోండి**

**జీవితంలో కరియర్ అనేది ఒకేసారి జరిగే సంఘటన కాకుండా అదొక ప్రక్రియ.**

మనం ఎలాఎలా కొత్త-కొత్త విషయాలు నేర్చుకొంటామో, అనుభవాలను ఎదుర్కొంటామో అలా అలా మనకు మనగురించి, మనసామర్థ్యం, ఇష్టాయిష్టాలను గూర్చి మరింత స్పష్టంగా తెలుస్తుంది. అలాగే అందుబాటులోనున్న అవకాశాల గురించి తెలుస్తుంది. దానినిబట్టి మనం ఎప్పటికప్పుడు మన కరియర్‌కు రూపాన్నిస్తూ పోతుంటాం. అందువల్ల కరియర్‌కు సంబంధించిన నిర్ణయాలు కేవలం పదవతరగతి లేక పన్నెండవ తరగతిలోనే తీసుకోబడతాయనడానికి లేదు.

### కరియర్ మాజిక్ ఫ్రేమ్‌వర్క్-పునర్విమర్శ.

మన యిష్టాలు, సామర్థ్యం, అవకాశాలు ఈ మూడింటి కలయిక ఏ రంగంలో ఉంటుందో, అదే రంగంలో మన కరియర్ సంభవించవచ్చు. ఈ మూడింటిలో ఏ ఒక్క అంశం లేకపోయినను, అది కేవలం ఉద్యోగం, అభిరుచి లేదా కలగా మిగిలిపోతుంది.

గత ఉదాహరణలే చూద్దాం.

- ప్రారంభంలో రమేశ్ తనయిష్టం, అవకాశం, సామర్థ్యాలను గూర్చి ఆలోచించి వాణిజ్యశాఖలో డిగ్రీ పొంది అకౌంటెంట్ ఉద్యోగం స్వీకరించాడు. అంటే అతను తన కెరీర్‌ను ఎన్నుకొన్నాడు.
- కొంతకాలం తర్వాత అతనికి తన కొత్త ఇష్టం గురించి తెలిసింది. హాస్పిటల్‌లో నిర్వహణ అవకాశాలున్నాయని అతను కనుగొని దానికోసం తన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఎమ్.బి.ఏ. డిగ్రీ పొందాడు.
- రమేశ్ ఉదాహరణ నుండి మనకు కరియర్ యొక్క ప్రతీదశలోను కరియర్ మాజిక్ ఫ్రేమ్‌వర్క్ వర్తిసుందని కరియర్ ఎన్నుకోవడంలో అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని తెలుస్తుంది.

ఇదే పద్ధతిలో మినాజ్ మరియు జోసెఫ్‌ల ఉదాహరణలలో మీకు కరియర్ మాజిక్ ఫ్రేమ్ వర్క్‌ను అమర్చవచ్చా! నోట్ పుస్తకంలో రాయండి.




మన అసక్తి మరియు సామర్థ్యం తెలుసుకోవడానికి మనం కొన్ని స్వయం మూల్యాంకన ఉపక్రమాలను గతసంవత్సరం చేశాం. వానినుండి మీకు కొంత స్పష్టత కలిగిందని ఆశిస్తున్నాం. ఈ సంవత్సరం మనం దీని గురించి మరికొంత అధిక సమాచారాన్ని తెలుసుకోబోతున్నాం.

**సొంత యిష్టాలను శోధించడం**

- 9వ తరగతిలోని ఉపక్రమాలు చేసిన తర్వాత 10వ తరగతిలో తమ సొంత ఇష్టాలను గూర్చి శోధించడానికి మీరు అభిరుచి పరీక్ష సహాయం తీసుకోవచ్చు.
- మహారాష్ట్ర రాష్ట్ర మాధ్యమిక శిక్షణ మండలి ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులందరికి 'అభిరుచి పరీక్ష' నిర్వహిస్తుంది.
- 'అభిరుచి పరీక్ష' అనునది ఒక మానసికశాస్త్ర పరీక్ష. ఇది మీకు కరియర్ ఎన్నుకోవడానికి సామాన్యంగా 10వ తరగతి తర్వాత అందుబాటులోగల 7 రంగాలు అనగా **వ్యవసాయం, లలితకళలు, వాణిజ్యం, సాంకేతిక, కళ, యూనిఫాంధరించి చేయు సేవ, ఆరోగ్య విజ్ఞానం** వీనిలో తనయొక్క ఆసక్తిని గుర్తించడంలో సహాయపడతాయి.
- ఇది నిజానికి పరీక్ష కాదు, ఇందులో తనగురించి తనయొక్క ఇష్టాయిష్టాలను గూర్చి కొన్ని వాక్యాలు ఎన్నకోవాలని ఆశించడమైనది.
- అభిరుచి పరీక్షకు మార్కులు లేకుండా, అందులో ఏ సమాధానం కూడా తప్పు లేక ఒప్పు అని ఉండదు.
- ఈ అభిరుచి పరీక్ష నివేదిక మీరు www.mahacareermitra.in ఈ వెబ్‌సైట్‌లో చూడవచ్చు. అలాగే మీ 10వ తరగతి ఫలితాల సమయంలో కూడా దాని ప్రతి ఒకటి లభించవచ్చు.
- అభిరుచి పరీక్ష కేవలం మార్గదర్శకంగా పనిచేస్తుంది. ఏ శాఖను ఎన్నకోవాలో అను అంతిమ నిర్ణయం విద్యార్థులకే ఉంటుంది.

## కరియర్ యొక్క ఏడు రంగాలు.

మీకు ఏరంగాల్లో ఆసక్తి ఉందో అభిరుచి పరీక్ష నివేదికనుబట్టి తప్పకుండా ఒక అంచనాకు వస్తారు. కరియర్ యొక్క ఏడు రంగాలను గూర్చి మనం మరింత అధిక సమాచారాన్ని తెలుసుకొందాం. 10వ తరగతి తర్వాత ప్రత్యామ్నాయాలు కింద ఇవ్వబడినవి.

### వ్యవసాయ రంగం

సర్టిఫికెట్ కోర్స్ (MSBVE మరియు ఇతర)
డిప్లొమాకోర్సులు
హెచ్ఎస్విఇ (మాధ్యమికోన్నత వృత్తివిద్య)
పాలిటెక్నిక్ (10వ తరగతి తర్వాత డిప్లొమాకోర్సులు)
హెచ్.ఎస్.సి.సైన్స్ (మాధ్యమికోన్నత ప్రమాణపత్రం)

### లలితకళా రంగం

సర్టిఫికెట్ కోర్స్ (ఎమ్ఎస్బివిఇ మరియు ఇతర)
హెచ్ఎస్విఇ (మాధ్యమికోన్నత వృత్తివిద్య)
ITI కోర్స్ (పారిశ్రామిక శిక్షణ సంస్థ)
పాలిటెక్నిక్ (10వ తరగతి తర్వాత డిప్లొమాకోర్సులు)
ఫౌండేషన్ డిప్లొమాకోర్స్

### సాంకేతిక రంగం

సర్టిఫికెట్ కోర్స్ (ఎమ్ఎస్బివిఇ మరియు ఇతర)
హెచ్ఎస్విఇ (మాధ్యమికోన్నత వృత్తివిద్య)
ITI కోర్స్ (పారిశ్రామిక శిక్షణ సంస్థ)
పాలిటెక్నిక్ (10వ తరగతి తర్వాత డిప్లొమాకోర్సులు)
హెచ్.ఎస్.సి.సైన్స్ (మాధ్యమికోన్నత ప్రమాణపత్రం)

### ఆరోగ్య విజ్ఞాన రంగం

సర్టిఫికెట్ కోర్స్ (ఎమ్ఎస్బివిఇ మరియు ఇతర)
హెచ్ఎస్విఇ (మాధ్యమికోన్నత వృత్తివిద్య)
ITI కోర్స్ (పారిశ్రామిక శిక్షణ సంస్థ)
పాలిటెక్నిక్ (10వ తరగతి తర్వాత డిప్లొమాకోర్సులు)
హెచ్.ఎస్.సి.సైన్స్ (మాధ్యమికోన్నత ప్రమాణపత్రం)

### వాణిజ్య రంగం

సర్టిఫికెట్ కోర్స్ (ఎమ్ఎస్బివిఇ మరియు ఇతర)
హెచ్ఎస్విఇ (మాధ్యమికోన్నత వృత్తివిద్య)
హెచ్.ఎస్.సి.కామర్స్ (మాధ్యమికోన్నత ప్రమాణపత్రం)

### కళా రంగం

సర్టిఫికెట్ కోర్స్ (ఎమ్ఎస్బివిఇ మరియు ఇతర)
హెచ్ఎస్విఇ (మాధ్యమికోన్నత వృత్తివిద్య)
హెచ్.ఎస్.సి. ఆర్ట్స్ (మాధ్యమికోన్నత ప్రమాణపత్రం)

### యూనిఫాం ధరించి చేయు సేవారంగం

12వ తరగతి తర్వాత / డిగ్రీతర్వాత

### తన సామార్థ్యాన్ని గుర్తించడం

- 9వ తరగతి 'స్వయం-వికాసం కళారసాస్వాదన' అను పుస్తకంలో 8వ అధ్యాయం కరియర్‌లో మీకు మీ సామర్థ్యాన్ని గుర్తించుటకు కొన్ని ఉపక్రమాలు ఇవ్వబడినవి.
- దాంతోబాటు గత 3సంవత్సరాల మీ గుణపత్రం (Marksheet)లో విషయానుగతంగా విశ్లేషణ చేసినచో ఏ విషయంలో నిరంతరం ప్రగతి జరిగిందో దానిని గుర్తించడంలో సహాయపడవచ్చు.
- పై రెండు ఉపక్రమాలతో మీ సామర్థ్యాల గూర్చి మీకొక అంచనా ఏర్పడుతుంది..

### కరియర్‌యొక్క భాగం

ఇప్పుడు ఒకసారి మనకు ఆసక్తిగల రంగం నిర్ణయించుకొన్నాక, ఆ రంగంలోని ఇతర ఉపరంగాలు మరియు వాటిలోగల అవకాశాలను గూర్చి మనం మరింత సమాచారాన్ని తెలుసుకొందాం.

### మహాకరియర్ మిత్ర పోర్టల్

'మహాకరియర్ మిత్ర పోర్టల్' విద్యార్థులకు కరియర్ పరంగా మార్గదర్శనం లభించాలన్న ఉద్దేశంతో స్థాపించబడింది. ఈ వెబ్‌సైట్‌లో మీజిల్లాలో, తాలూకాలో అందుబాటులోగల వివిధ కరియర్‌ల రంగాలు, ఉపరంగాలు, వాటిలో డిగ్రీని ప్రదానం చేయు కాలేజీల గురించి సమాచారం ఇవ్వబడింది. అలాగే ప్రతి రంగంలోని గౌరవనీయ వ్యక్తులు, ఆ రంగం గురించి ఇచ్చిన సమాచారాన్ని కూడా మీరు చూడవచ్చు.

www.mahacareermitra.in ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

### కొంచెం గమ్మత్తు చేద్దాం

అ : ఈ దారి ఎటు వెళుతుంది?

బ : దారి ఎటూవెళ్ళదు, మీరు ఎక్కడికి వెళ్ళాలి?

అ : అలా ఏం నిర్ణయించుకోలేదు:

బ : మరి ఏదారి అయిన ఎన్నుకోండి. మునిగిపోయేది ఏముంది?

### అర్థం చేసుకోండి

మనం ఏం సాధించాలో, అది కరియర్‌కు సంబంధించినది గావచ్చు లేదా జీవితంలోని ఇతర ముఖ్యమైన అంశాల గురించి కావచ్చు ఎంతవరకు నిర్ణయించుకోలేమో అంతవరకు దానికోసం మనం ప్రత్యేకంగా ఎలాంటి కృత్యం చేయలేము. కాబట్టి మనం ఏం సాధించాలనుకొన్నామో దానిని అన్నింటికంటె ముందు స్పష్టంగా నిర్ణయించుకోవాలి. దీనినే లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం అంటారు.

## లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం



కింది ఉదాహరణలను చూడండి. కింద ఇచ్చిన వాటిలో ఎవరెవరి లక్ష్యం నెరవేరవచ్చు అని మీకనిపిస్తుంది?

1. **చాలాచాలా గొప్పవాడు కావాలని** రఫీక్ లక్ష్యం. కానీ అలా అంటే ఏమిటో అతనికి తెలీదు?
2. **చాలా** చెట్లు **నాటాలని** పీటర్ లక్ష్యం. ఆ విధంగా ఆతను రోజు ఒక చెట్టు నాటుతాడు కానీ తన లక్ష్యం ఎన్నడు నెరవేరుతుందో అతనికి అర్థంగాదు.
3. **ప్రపంచలోని** అన్ని సమస్యలు పరిష్కరించాలని రాధిక లక్ష్యం.
4. **రెండు** నెలల్లో ఉత్తమ ఆటగానిగా ఎదగాలని జస్మీత్ లక్ష్యం.
5. **ఎప్పటికైన** సంగీతం నేర్చుకోవాలనేది డెల్నాజ్ లక్ష్యం.

ఇచ్చిన ప్రతీవ్యక్తిని గూర్చి ఆలోచించమని చెప్పండి. ప్రతివారి లక్ష్యం నెరవేరడం సులభమా, కష్టమా అడిగి వాటి కారణాలు కూడా అడగండి. కింది అంశాలను గూర్చి చర్చించండి–

1. రఫీక్ లక్ష్యం ఎప్పుడు నెరవేరుతుంది? అతని వయసు లేదా బరువుబాగా పెరిగితే నెరవేరుతుందా?
2. పీటర్ లక్ష్యం నెరవేరటాన్ని ఎలా లెక్కించడం?
3. రాధిక లక్ష్యం నిజంగానే నెరవేరుతుందా?
4. జస్మీత్ లక్ష్యం నెరవేర్చుట ఆచరణ సాధ్యమేనా?
5. డెల్నాజ్ లక్ష్యం నెరవేరుటకు గల ఇబ్బంది ఏమిటి?

ప్రతి లక్ష్యం యొక్క వాక్యంపై చర్చించండి. ప్రతి వాక్యం SMART గా ఉందా పరీక్షించిచూడండి. లేనట్లయితే దాంట్లో ఏం లోపముందో గుర్తించి ఆ విధంగా లక్ష్యం వాక్యాన్ని మార్చండి.
లక్ష్యం వాక్యం నుండి కచ్చితంగా ఎమిటి? ఎప్పుడు? ఎన్ని ఇవి స్పష్టమవుతున్నాయా పరీక్షించండి.

**పై ఉదాహరణలలో కేవలం ఆయా వ్యక్తుల యొక్క కోరికలు వ్యక్తం చేయబడ్డాయి. అవి లక్ష్యంగా మారనంతవరకు కార్యరూపం దాల్చడం కష్టం.** తన లక్ష్యాన్ని నెరవేర్చుకోదలచుకొన్నట్లయితే ముందుగా వాటిని సరియైన పద్ధతిలో అక్షరబద్ధం చేయడం రావాలి. కాగితంపై పొందుపరచడం రావాలి. కోరకలను ఎలా లక్ష్యంగా మార్చుకోవాలో మనం చూద్దాం.

**S** **1. Specific**

కచ్చితంగా మనకసలు ఏమి సాధించాల్సి ఉందో స్పష్టమైన పదాలతో పొందుపరచండి. 'ఏదైనా', 'గొప్ప', 'అద్భుతమైన', మొదలైన పదాలను సాధ్యమయినంత వరకు ఉపయోగించకండి.

**M** **2. Measureable**

లెక్కింపదగినటువంటివి – మనం ఏం సాధించాలని అనుకొంటున్నామో అది మనం లెక్కించగలిగినట్లయితేనె అది నెరవేరిందా లేదా అని మనకు అర్థమవుతుంది. 'చాలా', 'ఎక్కువ', 'అందరు', 'మంచిది' ఇలాంటి పదాలను సాధ్యమైనంతవరకు ఉపయోగించకండి. 'పరీక్షలో బాగా మార్కులు పొందాలి', అనేకంటె 'పరీక్షలో 70% పైన మార్కులు' పొందాలి అనుకోవడం అధిక యోగ్యమైన లక్ష్యం అవుతుంది.

**A** **3. Achievable**

సాధ్యమగునటువంటి ఏ లక్ష్యాన్ని మనం నిర్దేశించుకొంటామో నిజంగానే అది సాధ్యమయే పనేనా అని ఆలోచించండి. ప్రపంచంలోని అన్ని దుఃఖాలను దూరం చేయడం అసాధ్యమైన లక్ష్యం అవుతుంది. దీనికంటె ఇద్దరికి చదవడం, రాయడం నేర్పడం అనునది సాధ్యమగునటువంటి లక్ష్యం అవుతుంది.

**R** **4. Realistic**

ఆచరణాత్మక – రెండునెలల్లో ఉత్తమ ఆటగాడుగా తయారవడం ఆచరణయోగ్యంకాదు. ఉత్తమ ఆటగాడు కావడానికి సంవత్సరాల తరబడి శ్రమించవలసి వస్తుంది.

**T** **5. Time bound**

సమయ పరిమితిగల – ఏదైనా లక్ష్యాన్ని మనం ఎప్పటిలోగా చేరుకోవాలో అనుదానికి మనం ఎంతవరకు సమయ పరిమితి నిశ్చయించలేమో అంతవరకు ఆ లక్ష్యాన్ని చేరుకోవడం మనకు సాధ్యంగాదు. ఒకవేళ మనపై ఏవిధమైన సమయ పరిమితి లేనట్లయితే మనం పనిచేయడం మొదలు పెట్టలేం.

క్లుప్తంగా మన లక్ష్యం SMART గా ఉండాలి.

## అర్థం చేసుకోండి

కింద ఇచ్చిన లక్ష్యాల వాక్యాలలో తప్పులున్నాయో వెతికి మీనోట్ పుస్తకంలో రాయండి. ఉన్నట్లయితే ఆ వాక్యాన్ని సరియైన రూపంలో ఎలా రాయవచ్చో అనునది కూడా ఆలోచించి సరియైన లక్ష్యాల వాక్యాలు రాయండి.

1. బాగా మార్కులు సాధించాలని రెమో లక్ష్యం.
2. సఫలీకృత వ్యక్తి కావాలని మనీషా లక్ష్యం.
3. కారు కొనగోలు చేయాలని రాకేష్ లక్ష్యం.
4. పదకొండవ తరగతిలో 60% మార్కులు సాధించి 'అబక' కాలేజ్‌లో అడ్మిషన్ పొందాలని పర్వీన్ లక్ష్యం.




### సొంత కరియర్ ప్రణాళిక



మీ ఇంట్లో ఒక పెద్ద వివాహకార్యముందని అనుకోండి. అయితే వివాహం అయ్యేరోజే అన్ని ఏర్పాట్లు చేయబడతాయా? ఒక ఆటగానికి ఒలింపిక్‌లో పతకం గెలవాలని ఉంది, అయితే కేవలం పోటీరోజున మాత్రమే మైదానంలో పరుగెత్తితే అతను తన లక్ష్యాన్ని సాధించగలుగుతాడా? అన్ని ప్రశ్నలకు సమాధానం 'కాదు' అనే వుతుంది. ఏదైనా విషయం సాధించదలచుకొంటే దాని ముందస్తు తయారీ చేయడం అత్యంత అవసరం. దానినిబట్టి నేటి నుండి ఏమేమి చేయాలో నిర్ణయించడం అత్యంత అవసరం. మరి మన కరియర్ గురించి ఇలాంటి స్పష్టతకలిగి ఉండటం అత్యంత ముఖ్యం. మాదిరి పట్టిక ఈ స్పష్టత తీసుకురావడంలో మీకు సహాయపడుతుంది.

మాదిరి పట్టిక విధంగా విద్యార్థులకు వారి సొంత పట్టిక తయారు చేయుమని చెప్పండి.

పట్టికలో అత్యధిక కచ్చితత్వం తీసుకరావడానికి సహాయం చేయండి.




| సంవత్సరాలు | నేను ఏమికావచ్చును | నేను ఏమి చేస్తుండొచ్చును | నాదగ్గర ఏముంటుండొచ్చు |
|---|---|---|---|
| 10 సం॥ తర్వాత | నేనొక సఫలీకృత రైతును అయివుంటాను. | నేను నా సొంత పొలాన్ని సాగుచేస్తుండొచ్చు. | • సొంత పొలం<br>• సొంత ఇల్లు<br>• సొంత ట్రాక్టర్ |
| 5 సం॥ తర్వాత | నేను 'అబక' కాలేజ్ నుండి బి.ఎస్.సి. వ్యవసాయం డిగ్రీని పొంది ఉండవచ్చు. | అనుభవాన్ని పొందడడానికి నేను ఎవరైనా సఫలీకృతుడైన రైతుతో కలిసి పని చేస్తుండొచ్చు. | • నా డిగ్రీ<br>• ఉత్తమమైన వ్యవసాయం చేయు కౌశల్యం. |
| 3 సం॥ తర్వాత | నేను పన్నెండవ తరగతి పరీక్షలలో 'క' మార్కులు సాధించి 'అబక' కాలేజిలో ప్రవేశం పొంది ఉంటాను. | నేను బి.ఎస్.సి. వ్యవసాయశాఖ డిగ్రీకోర్స్ పూర్తి చేస్తుండొచ్చు. అప్పుడు కొత్తకొత్త విషయాలు నేర్చు కొంటుండొచ్చు. | • బాగా చదువు కోవాలన్నతపన<br>• ఈ విద్యను ఎలా ఉపయోగించాలో అను దానిగురించి స్పష్టత.<br>• వివిధ పథకాలను గూర్చి నేను సమాచారం సేకరించి ఉంటాను. |
| 1 సం॥ తర్వాత | నేను పదవతరగతి పరీక్షలలో 'బ' శాతం కంటె ఎక్కువ మార్కులు పొంది పదకొండవ తరగతికై 'కఖగ' కాలేజిలో ప్రవేశం పొంది ఉంటాను. | నేను పదకొండవ తరగతి 'కఖగ' కాలేజిలో చదువుతూ ఉండొచ్చు. పన్నెండవ తరగతిలో 'క' శాతంకంటె ఎక్కువ మార్కులు సాధించుటకై ప్రయత్నం చేస్తూ ఉండవచ్చు. | • బాగా చదువు కోవాలన్న తపన<br>• ముందు ముందు ఏం చేయాలి అను విషయం గురించి నేను సమాచారం సేకరించి ఉంటాను.<br>• సంబంధించిన వ్యక్తులను కలిసి ఉంటాను. |

## నా లక్ష్యం

మనం 10 సంవత్సరాలు ముందుకెళ్ళి ఏం చేయాలన్నది స్పష్టం అయిన తర్వాత పదవ తరగతి లేదా తర్వాత మూడు/ఆరు నెలలకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానిపై మనం ప్రణాళికలు చేయవచ్చు.

ఇచ్చిన నమూనా ప్రకారం లక్ష్యం వాక్యాలు తయారు చేయడంలో సహాయం చేయండి.

ప్రతి విద్యార్థి యొక్క లక్ష్యాన్ని బట్టి వాక్యరచనలో బేధం ఉండవచ్చునని గుర్తుంచుకోండి.

## లక్ష్యం

కచ్చితంగా ఏం కావాలి? నాకు .............. కావాలి, అని ఉంది.

ఉదా. నాకు పదవరతగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని ఉంది.

ఎన్ని కావాలి? నాకు ................ కావాలి.

ఉదా: నాకు పదవతరగతి పరీక్షలో కనీసం 70 శాతం మార్కులు లభించాలని ఉంది.

ఎప్పటివరకు ? నాకు ఇది ............ వరకు సాధ్యంచేయాలని ఉంది.

ఉదా: నాకు రాబోవు 6 నెలల్లో సాధించ వలసి ఉటుంది.

ప్రణాళిక

మీ లక్ష్యాల వాక్యాలు రాయడం అయింది. దానికోసం నేటినుండి ఏం చాయాల్సి ఉంటుందో దాని ప్రణాళికను తయారు చేయడం అవసరం. కిందనిచ్చిన నమూనా పట్టిక ప్రకారం మీరుకూడా మీ ప్రణాళికను చేయవచ్చు.

ఇచ్చిన నమూనా ప్రకారం ప్రణాళికను తయారు చేయుటకు విద్యార్థులకు సహాయం చేయండి.

ప్రతీ విద్యార్థి యొక్క లక్ష్యాన్ని బట్టి వారి ప్రణాళికలో బేధం ఉండవచ్చునని గుర్తుంచుకోండి.

| ఈ రోజు నేనెక్కడున్నాను? | నాకు ఆరునెలల్లో/సంవత్సరంలో ఎక్కడికి వెళ్ళవలసి ఉంటుంది? | దానికై నేను ఏమి చేయవలసి ఉంటుంది? |
|---|---|---|
| ఈ రోజు నాకు 60 శాతం మార్కులు లభిస్తున్నాయి. | నాకు పదవతరగతి పరీక్షలలో కనీసం 70 శాతం మార్కులు సంపాదించాలని ఉంది. | • అభ్యసించే సమయాన్ని పెంచవలసి ఉంటుంది.<br>• అర్థంగాని విషయాలను మళ్ళీ ఉపాధ్యాయులను అడిగి అర్థం చేసుకోవలసి ఉంటుంది.<br>• వ్యాసరచనలో తక్కువ మార్కులు వస్తున్నాయి. రాయుటను అభ్యాసం చేయవలసి ఉంటుంది.. |

సమయ ప్రణాళిక

**"ప్రతీ వ్యక్తికి ఒక రోజుకు 24 గంటలే ఉంటాయి. అందులో వారేమి చేయాలన్నది నిర్ణయించుకొన్నపుడే వారియొక్క కీర్తి శిఖరం ఎత్తు నిర్ణయింపబడుతుంది."**

పదవ తరగతిలో మొత్తమ్మీద పాఠశాల చదువు, అభ్యాసపరీక్షలు మొదలైనవాటి వ్యాప్తిని చూస్తే ఎప్పుడు మన సమయానికి కొరత ఉంటుందనేది నిజం. మనం కోరుకొన్న లక్ష్యాన్ని అందుకోవాలంటే సమయప్రణాళిక తయారు చేసుకోవడం అత్యంత ముఖ్యం. కింది సమయప్రణాళిక తయారు చేయుటకు ఒక పద్ధతి ఇవ్వబడింది. ఇలా అనేక పద్ధతులుండవచ్చు.

రోజులో మీరు నిద్రపోయే సమయాన్ని వదలి, మిగతా సమయాన్ని అర్ధ-అర్ధగంట చొప్పున భాగాలు చేయండి.

ఏ విషయానికి ఎరుపురంగు వేయాలో దేనికి పసుపు రంగో ఇది అర్థంకావడానికి విద్యార్థులకు మీ సహాయం అవసరమవుతుంది.

అలాగే ఏదైన కృత్యానికి పట్టే సమయాన్ని తగ్గించడానికి ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు ఏమైె ఉంటాయన్నది ఆలోచించుటకు విద్యార్థులకు సహాయం చేయండి.

- రెండు–మూడు రోజులు మీరు ప్రతి అరగంటలో ఏమి చేస్తున్నారో నమోదు చేయండి.
- దీనినిబట్టి సాధారణ అంచనా వస్తుంది మీకు.
- ఏ అంశాలు లక్ష్యాన్ని ఏ మాత్రం సంబంధించినవి కావో, వాటికి ఎరుపురంగు వేయండి. ఉదా. TV చూడటం, దీనికి 70 శాతం మార్కులు సంపాదించడానికి ఏమాత్రం సంబంధంలేదు. అందువల్ల ఆ కృత్యానికి **ఎరుపురంగు** వేయండి.
- ఏ విషయానికి మీ లక్ష్యంతో సంబంధం లేదో కానీ సహాయకారిగా ఉండవచ్చో అలాంటి వాటికి **పసుపురంగు** వేయండి. ఉదా. పాఠశాలకు వచ్చిపోవు సమయం. దీనికి లక్ష్యంతో నేరుగా సంబంధం లేకపోయినప్పటికి అది లక్ష్యాన్ని చేరుకోవడానికి సహాయకారి అవుతుంది.
- ఏ విషయానికి మీ లక్ష్యంతో సంబంధం కలదో వాటికి ఆకుపచ్చరంగు వేయండి. ఉదా. గణితాభ్యాసానికి కేటాయించిన సమయం.
- అన్నింటికంటె ముందు ఎరుపు రంగు వేయబడిన విషయాలలో వెచ్చించే సమయాన్ని తగ్గించే ప్రయత్నం చేయండి. ఆ తర్వాత పసుపురంగు వేసిన కృత్యాలు చేసే సమయాన్ని తగ్గించవచ్చా చూడండి. లేదా రెండు కృత్యాలు ఒకేసారి చేయవచ్చునో ఆలోచించండి. ఉదా. చదివిన కథలను పాఠశాలకు వెళుతూ వెళుతూ మనసులోనే మననం చేసుకొనుట.

| **సమయం** | సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|---|
| 6.00 నుండి 6.30 | | | | | | | |
| 6.30 నుండి 7.00 | | | | | | | |
| 7.00 నుండి 7.30 | | | | | | | |
| 7.30 నుండి 8.00 | | | | | | | |
| 8.00 నుండి 8.30 | | | | | | | |
| 8.30 నుండి 9.00 | | | | | | | |
| 9.00 నుండి 9.30 | | | | | | | |
| 9.30 నుండి 10.00 | | | | | | | |
| 10.00 నుండి 10.30 | | | | | | | |
| 10.30 నుండి 11.00 | | | | | | | |

## కొంచెం గమ్మత్తు చేద్దాం

### విజన్ బోర్డ్

మీ లక్ష్యాన్ని గుర్తుంచుకొని దాని ప్రకారం ఒక విజన్‌బోర్డ్ తయారు చేయండి. మీ లక్ష్యాన్ని కాగితంపై రాసి ఇంట్లోని ఏ గోడపైనన్న అంటించండి. దాని చుట్టు ప్రక్కల ఆ లక్ష్యానికి సంబంధించిన ఫోటోలు, సుభాషితాలు, ఆ రంగంలో సఫలీకృతులైన వ్యక్తుల చిత్రాలు మొదలైనటువంటివి పెట్టండి. మీకు నిరంతరం ప్రేరణ కలిగించడం, మీ లక్ష్యం గురించి స్పష్టత ఏర్పరచడం విజన్ బోర్డ్ ఉద్దేశం.

## కరియర్ మార్గంలోని ఇబ్బందులు.

### 1. తల్లిదండ్రులతో సంభాషణ

మితాలికి రాబోవు కాలంలో క్రీడారంగంలో కరియర్ నిర్మించుకోవాలని ఉంది. కానీ మితాలి తల్లిదండ్రులు ఆమె నర్సింగ్ కోర్సు చేస్తే మంచిది అని భావిస్తున్నారు. మితాలి వారికి తన వైఖరిని వివరించి ఒప్పించ లేక పోయింది. ఇంట్లో రోజు పోట్లాట జరుగుతుంది. దినదినం పోట్లాటతో విసుగుచెందిన మితాలికి చదువుకోవడమే వద్దనిపిస్తుంది.

చాలాసార్లు మనం మన తల్లిదండ్రులను మన అభిప్రాయాలను చెప్పి ఒప్పించనూలేము. స్పష్టంగా చెప్పనూ లేము. అందువల్ల మన వైఖరి వారికర్థంకాదు, వారికి మనం ఎన్నకొన్న దానిపై నమ్మకం ఉండదు. అందుకై కింది వాటిని చేయవచ్చు –

విద్యార్థులలో ఎవరికైన ఈ విధమైన అనుభవం వస్తుంటుందా? వచ్చిందా అని అడగండి.

ఎవరికైనా మాట్లాడాలన్న కోరిక ఉన్నట్లయితే అతను/ఆమె ముందుకు వచ్చి చెప్పండి.

**వినండి :**

మీ తల్లిదండ్రుల అభిప్రాయాలను ఒక్కసారిగా కొట్టి వేయకండి. వారి ఆందోళనను గ్రహించండి. చాలామంది తల్లిదండ్రుల ఆందోళన కింది విధంగా ఉంటుంది –

1. మీరు ధన సంపాదన ఎలా చేస్తారు?
2. మీ రంగంలో ముమ్ముందు ఎలాంటి అవకాశాలు (స్కోప్) ఉన్నాయి?
3. మీరు ఎంపిక చేసుకొన్న కరియర్‌ను భరించడం మీవల్ల సాధ్యమవుతుందా?
4. కోర్స్ ఫీజు ఎంత ఉంటుండవచ్చు?

ఈ ప్రశ్నలకు మీకు మీరు మరియు తల్లిదండ్రులకు సంతృప్తికరంగా సమాధానలు ఇచ్చుకోగలిగినట్లయితే చాలామంది తల్లిదండ్రులు తమ వ్యతిరేకతను వెనక్కి తీసుకొనే అవకాశముంది.

**సమాచారాన్ని సేకరించండి :**

మీకు ఆసక్తిగల రంగాలకు సంబంధించి పేపర్లలో వచ్చే సమాచారం, TVలో వచ్చే ముఖాముఖి, ఇంటర్నెట్‌లోని సమాచారం మొదలైనవి మీ తల్లిదండ్రులకు చూపండి. మీరు ముమ్ముందు ఏం చేయాలని భావిస్తున్నారో వానిని నేర్పే కాలేజీలు ఎక్కడ ఉన్నాయి? వాటిఫీజు ఎంత ఉంటుంది? ఈ ప్రశ్నలకు సమాధానాలివ్వడానికి సిద్ధంకండి.



**ప్రజలతో మాట్లాడండి :**

మీరు ఎంపిక చేసుకొన్న కోర్స్ చేసేవారు లేదా దానినిపూర్తి చేసి కరియర్‌గా మలచుకొన్న ఇతరులతో మీ తల్లిదండ్రులను వెంటబెట్టు కొనివెళ్ళి కలవండి. వారి మాటలను వినండి.

## 2. ఆర్థిక ఇబ్బందులు

చాలాసార్లు ఆర్థిక ఇబ్బందుల మూలంగా మనకు కావలసిన తీరులో కరియర్ నిర్మించుకోలేము. అలాంటప్పుడు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉపకార వేతనాల ప్రత్యామ్నాయాన్ని మనం ఎన్నుకోవచ్చు. కొన్ని ఉపకార వేతనాల గురించి కింద సమాచారం ఇవ్వబడింది. కానీ కిందనీయబడిన సమాచారంలో మార్పులు జరుగవచ్చు. అలాంటపుడు నూతనీకరణ చేయబడిన సమాచారాన్ని తెలుసుకోండి.

1. పాఠశాల మెరిట్ విద్యార్థులకోసం 'ఎన్‌సిఈఆర్‌టి' ఉపకార వేతనం.
   అధిక వివరాలకై www.ncert.nic.in ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.
2. ఎస్‌ఐఎ యూత్ స్కాలర్‌షిప్
   అధిక వివరాలకై www.sia-youth-scholarships.html ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.
3. కిషోర్ వైజ్ఞానిక ప్రోత్సాహన్ యోజన
   అధిక వివరాలకై http://kvpy.iisc.ernet.in ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.
4. మహింద్ర అఖిల్ భారతీయ మెరిట్ స్కాలర్‌షిప్
   అధిక వివరాలకై www.kcmet.org ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.
5. టెక్నికల్ కోర్స్ విద్యార్థులకోసం ఉపకార వేతనం
   అధిక వివరాలకై www.aicte-india.org ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.
6. పదవతరగతి తర్వాత మెరిట్ స్కాలర్‌షిప్
   అధిక వివరాలకై తమతమ కాలేజీల్లో సంప్రదించండి.
7. జిఐఐఎస్ వారి సి.వి. రామన్ ఉపకార వేతనం.
   అధిక వివరాలకై www.giisscholarship.org ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.
8. రాజర్షి ఛత్రపతి షాహుమహారాజ్ శిక్షణ్ శుల్క్ ప్రతిపూర్తి యోజన
   https://dtemaharashtra.gov.in
   https://mahaeschol.maharashtra.gov.in
9. డా. పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ వసతిగృహ నిర్వాహ భత్తా యోజన
   https://mahaeschol.maharashtra.gov.in
10. టెక్నికల్ కోర్సులలోని అమ్మాయిలకు ప్రగతి స్కాలర్‌షిప్
    అధిక వివరాలకై www.aicte-india.org ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.
11. ఇండియన్ ఆయిల్ స్పోర్ట్స్ స్కాలర్‌షిప్
    అధిక వివరాలకై www.iocl.com ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.
12. వృత్తి విద్యాకోర్సులకు అల్పసంఖ్యాకులకు ప్రత్యేకస్కాలర్‌షిప్
    https://dtemaharashtra.gov.in
13. మహారాష్ట్రలోని అల్ప సంఖ్యాక విద్యార్థులకు కేంద్రప్రభుత్వ స్కాలర్‌షిప్
    అధిక వివరాలకై www.momascholarship.gov.in ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

14. అల్పసంఖ్యాక అమ్మాయిలకోసం మౌలానా అజాద్ జాతీయ ఉపకారవేతనం.

అధిక వివరాలకై www.maef.nic.in ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

15. పదవతరగతి తర్వాత దివ్యాంగులకు ఉపకారవేతనం.

అధిక వివరాలకై జిల్లా పరిషద్‌లోని సమాజ్ కళ్యాణ్ విభాగమును సంప్రదించండి.

16. మాజీసైనికుల మెరిట్ పిల్లలకు ఉపకారవేతనం.

అధిక వివరాలకై జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి కార్యాలయమును సంప్రదించండి.

17. మాజీ సైనికుల నిరాధార పిల్లలకు ఉపకారవేతనం.

అధిక వివరాలకై జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి కార్యాలయమును సంప్రదించండి.

18. ఇతరత్రా వెతకండి.

## 3. 11వ తరగతి ప్రవేశప్రక్రియలో ఇబ్బందులు

చాలాసార్లు మంచి మార్కులు వచ్చికూడా సరైన పత్రాలు లేకపోవడంచేత ప్రవేశం తీసుకొంటున్నపుడు ఇబ్బందులు కలుగుతాయి. అందుకై పదవ తరగతి పరీక్షలు అయి అవగానే ఒక ప్రవేశ ప్రకియ ఫైల్ సొంతంగా తయారు చేసుకోవడం ప్రారంభించండి వాటిలో –

**ఓపెన్ కాస్ట్‌వారికి**

ఒరిజినల్ మార్క్స్‌లిస్ట్ (10వ తరగతి లేదా సమాన అర్హత)

ఒరిజినల్ లివింగ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్

**చట్టబద్ధమైన రిజర్వేషన్‌లు**

(SC/ST/VJ-A/NT-B/NT-C/NT-D/OBC/SBC)

ఒరిజినల్ మార్క్స్‌లిస్ట్ (10వ తరగతి లేదా సమాన అర్హత)

ఒరిజినల్ లివింగ్ సర్టిఫికెట్

ఒరిజినల్ కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్

**ప్రత్యేక రిజర్వేషన్‌లు**

అ) క్రీడలు

బ) కళ మరియు సాంస్కృతికం

క) 1 అక్టోబర్ 2016 మరియు ఆ తర్వాత పుణె మరియు పింప్రి-చించ్‌వడ్ మహానగరపాలిక ప్రాంతాలకు బదిలీ అయివచ్చిన రాష్ట్ర/కేంద్రప్రభుత్వ/ప్రైవేట్ రంగలోని ఉద్యోగుల పిల్లలు.

డ) ప్రస్తుత-మాజీ సైనికుల పిల్లలు

ఇ) స్వాతంత్ర్య సైనికుల పిల్లలు

ఫ) దివ్యాంగ విద్యార్థులు

గ) ప్రాజెక్ట్ ప్రభావిత ప్రమాణపత్రం

హ) భూకంప ప్రభావిత ప్రమాణపత్రం

ఒరిజినల్ మార్క్స్‌లిస్ట్ (10వ తరగతి లేదా సమాన అర్హత)

ఒరిజినల్ లివింగ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్

ప్రత్యేక రిజర్వేషన్ ప్రమాణపత్రం

**కొన్ని ఇతర అవసరమైన పత్రాలు**

ఆదాయ ప్రమాణపత్రం

స్థిర నివాస ప్రమాణపత్రం, ఆధార్‌కార్డ్

వాలిడిటి ప్రమాణపత్రం

నాన్‌క్రీమీలేయర్ ప్రమాణపత్రం

నివాస ధృవీకరణ పత్రం

జాతీయతా ప్రమాణపత్రం

(నూతనీకరణ సమాచారంను సంబంధిత ప్రవేశ ప్రక్రియ కేంద్రం పాఠశాల/కాలేజీనుండి పొందండి)

## మూల్యాంకనం (ప్రాధాన్యత 15%)

| అభిలక్షణాలు | ఉత్తమం (చాలా బాగుంది) | సరియైనది (సంతృప్తికరం) | సరిగాలేదు (అసంతృప్తికరం) | మార్కులు |
|---|---|---|---|---|
| SMART లక్ష్యం వాక్యం | ఇచ్చిన అయిదు అభిలక్షణాల ఆధారంగా 1, 3, 5, 10 సంవత్సరాల తర్వాతవి లక్ష్యాల వాక్యాలు కచ్చితత్వంతో తయారు చేశారు. | 1, 3, 5, 10 సంవత్సరాల తర్వాతవి లక్ష్యాల వాక్యాలు తయారు చేసారు, కానీ అభిలక్షణాలను గూర్చి లోతుగా ఆలోచించలేదు. | ఏమంత ఆలోచన చేయకుండా ఉజ్జాయింపుగా లక్ష్యాల వాక్యాలు పూర్తిచేసారు. | |
| లక్ష్యాల వాక్యాల ప్రకారం కృత్యం | లక్ష్యాల వాక్యాల ప్రకారం కృత్యాల ప్రణాళిక తయారు చేసి దానిని బట్టి కృత్యాలు చేస్తూ వాటిని నమోదు చేస్తుంటారు. | లక్ష్యాల వాక్యాల ప్రకారం కృత్యాల ప్రణాళిక తయారు చేసారు కానీ దానిని బట్టి కృత్యాలను నమోదు చేయలేదు. | కృత్యాల ప్రణాళిక తయారు చేయనేలేదు. | |
| తరగతి కృత్యంలో పాల్గొనుట | పాఠంలోని అన్ని కృత్యాలను, ఉత్సాహంగా పూర్తి చేసారు. (చురుకుగా పాల్గొనుట) అన్ని తరగతి కృత్యాలను నోటు పుస్తకంలో పూర్తిచేసారు. | పాఠంలోని అన్ని కృత్యాలను పూర్తి చేసారు. | ఇంకోవిద్యార్థి నోటుపుస్తకంలో చూసి కృత్యాలు పూర్తి చేసారు. | |


ప్రతాప్ మరియు నిషాలు పాటలు పాడటం అభ్యాసం చేస్తుంటారు. రాఘవ అది విని లోపలికి వస్తాడు.
ఎంటిది? మీరు స్నేహసమ్మేళనంలో ఈ పాటలు పాడతారా?
దీంట్లో చెడు ఏముంది? ఎందుకు పాడవద్దు?
అరే అది మరోరాష్ట్రంలోని పాట.. మహారాష్ట్రలోని ఎదైన జానపదగీతం ఎందుకు పాడరు? మీకు మహారాష్ట్రమంటే అభిమానం లేదా?
అభిమానముంది రాఘవ... కానీ కళకు 'తన', 'పర' అని ముద్రవేసి వాటిని ముక్కలు చేస్తే మనం మన జీవితంలోని ఎంతో అందమైన అనుభవాలను కోల్పోతాం.
ఔను గదా.. ఇతర రాష్ట్రాలలోని సంగీతంతో కలిసి పోవడం అంటే ఒక రకంగా అక్కడి ప్రజలతో, వారి జీవితాలతో మమేకం కావడం.
నీవు అనేది నేను ఒప్పుకొంటాను. కాని దానర్థం మన సంగీతంలో ఏదో లోపం ఉందనట్లు అవుతుంది గదా.
అసలే కాదు.... ఇతరుల కళలతో కలిసి పోయినచో మనకు మన కళ మరింత అధికంగా తెలుస్తుంది. మనం సమృద్ధులం అవుతాం.
మనం కేవలం... భారతదేశంలోనిదే గాకుండా ఇతర దేశాల సంగీతంతో కూడా మమేకం కావాలి.. అని నేనంటాను! ఏం ... ఒప్పుకొంటారు కదా?

# 6 నేను మరియు ప్రయోగాత్మక కళలు



"ఎక్కడ పదాలు ఆగుతాయో అక్కడినుండి కళ ప్రారంభం అవుతుంది."

**ఉద్దేశాలు :**

1. నాటకమును మనోరంజనాత్మకంగా చేయునట్టి కొన్ని అంశాల పేర్లు విద్యార్థులకు తెలియుట వాటి ప్రాముఖ్యాన్ని సొంత మాటలలో ప్రతిపాదించగలుగుట.
2. మానవేతర పాత్రలు నాటకంలో ఎలా రక్తి కట్టించవచ్చో దీనిగురించి సొంత కల్పనా శక్తినుపయోగించే అవకాశం లభించుట.
3. ఒకే సంభాషణ వివిధ సందర్భాలలో, వివిధ సమయాలలో జరుగచ్చునని గ్రహించి, అలాంటివి ఊహించే అలవాటు చేసుకొనుట.
4. వ్యాఖ్యాన కళ, కొన్ని జానపద నృత్యాల పరిచయం కలుగుట.
5. మానవ జీవితంలో నృత్యం యొక్క ప్రాముఖ్యతను సొంత మాటలలో చెప్పగలుగుట.
6. స్థలం, కాలం, ఉత్సాహం ఈ మూడు అంశాలను నృత్యంలో ఉపయోగించగలుగుటను అభ్యసించుట.
7. భారతీయ భూభాగాల విధంగా ప్రస్తుతం వాడుకలోనున్న వాయిద్యాల పరిచయమగుట, వాటిలోని వైవిధ్యాన్ని అర్థం చేసుకొనుట.
8. మనకు నచ్చిన సంగీతం, అసలు ఎందుకు నచ్చిందో దాని విశ్లేషణను సొంతపదాలలో వెలిబుచ్చగలుగుట.

గత సంవత్సరం మనం ప్రయోగాత్మక కళలను గూర్చి కొంచెం తెలుసుకొన్నాం. ఈ సంవత్సరం మనం వాటి గురించి మరింత విస్తృతంగా తెలుసుకొందాం.

### నాటకం

**కొంచెం గుర్తు చేసుకొని చూడండి!**

1) కింది కథను నాటకంగా రూపాంతరం చేయవలసి వచ్చినపుడు దానిలో ఏం లోపం ఉన్నట్లుగా మీకనిపిస్తుంది?

"ఒక రైతు ఉండేవాడు. అతడు విపరీతంగా కష్టించి కుటుంబ పోషణ చేసేవాడు.

మెల్లమెల్లగా అతని పిల్లలు చదువుకోసాగారు. పెద్ద పెరిగి సొంత కాళ్ళపై నిలబడ్డారు. పిల్లలందరు మంచి బుద్ధిమంతులయ్యారు.

పిల్లలు తమ తల్లిదండ్రులను చాలా ప్రేమించేవారు. ఇలా వారంతా ఆనందగా జీవించసాగారు."

2) ఏదైనా వ్యక్తి పాత్రను రూపొందిస్తున్నపుడు ఏ అంశాలపై దృష్టి పెట్టాలి? ఉదా. ఒక పేద వృద్ధురాలు.

ఇంతకుముందు నేర్చుకొన్న నాటకాలకు సంబంధించిన భావనల ఆధారంగా ఆలోచించుటకు విద్యార్థులను ప్రోత్సహించండి.

నాటకంలోని సంఘర్షణ పాత్ర రూపకల్పనగురించి ఆలోచన, ఆహార్యం, హావభావాలు, స్వరం, శరీరభాష ఈ భావనలన్నింటిని పునర్విమర్శ చేసుకోండి.

## నాటకంను మనోరంజనాత్మకముగా తీర్చిదిద్దునట్టి కొన్ని అంశాలు

### 1. నేపథ్యం:

నాటకం ఎక్కడ జరుగుతుందో, దీనిని సూచించుటకు లేదా నాటకంలోని సంఘటన మరింత వాస్తవికంగా లేదా ప్రభావవంతగా కావడానికి వేదికపై ఏ రూపకల్పన చేయబడుతుందో దానిని నేపథ్యం అని అంటారు. దానికి 'నాటకం సెట్' అని వాడుకలో పదం కూడా ఉంది.



### 2. ఆహార్యం :



నాటకంలోని పాత్రధారులు ఎవరు, ఏ కాలంనాటి వారు, వారి ప్రత్యేకతలు, నాటకాన్ని ప్రదర్శించే శైలి వీటన్నింటిని గూర్చి ఆలోచించి నాటకంలోని పాత్రల ఆహార్యం (దుస్తులు) నిర్ణయింపబడుతుంది. ఉదా. చారిత్రాత్మక నాటకం అయినట్లయితే దానికి తగినట్లుగా ఆహార్యం పాటించడం.

### 3. అలంకరణ



ఏదైనా నాటకంలో పాత్రలయొక్క ఆహార్యాన్ని గూర్చి ఎలా ఆలోచిస్తారో, అదేవిధంగా పాత్రల వయసు, వారి ప్రత్యేకతలను దృష్టిలో పెట్టుకొని, వారి ముఖంపై అలంకరణ సామగ్రి, రంగులు అద్దబడతాయి. అలాగే వేదికపైనున్న లైట్ల వెలుతురులో కళాకారుల ముఖకవళికలు స్పష్టంగా ప్రస్ఫుటంగా కనబడుటకు కూడా ఇలా చేయబడుతుంది. దీనికి వాడుకలో ఉన్న పదం 'మేకప్' చేయడం. ఉదా. ఎవరైన వయసు మళ్ళిన వ్యక్తిని చూపవలిసి ఉన్నట్లయితే వెంట్రుకలు తెల్లగా చేయడం, బొగ్గు సహాయంతో కళ్ళక్రింద నల్లటి వలయాలు తయారు చేయడం మొదలైనవి.

## 4. లైటింగ్ వ్యవస్థ :



వేదికపై ఏదైనా భాగంవైపు దృష్టి నాకర్షించడానికి, ఏదైనా స్థలం సూచించడానికి, ఏదైనా సంఘటనను సూచించడానికి ప్రత్యేక రకమైన లైట్లు యోగ్యమైన రీతిలో ఉపయోగించబడతాయి. ఈ లైట్లు ఒకసారి వేదిక పైభాగంలో వేలాడతీయబడి ఉంటాయి. మరోసారి వేదికకు ప్రక్కన, ఓసారి కిందివైపున అమర్చబడి ఉంటాయి. ఉదా. రాత్రిసమయాన్ని చూపడానికి చాలాసార్లు నీలి లైటునుపయోగించే పద్ధతికలదు. ప్రతి లైటు కావలసినపుడు, కావలసిన విధంగా ఆన్-ఆఫ్ చేయు పనిని తగిన వ్యక్తికి అప్పజెప్పబడుతుంది.

## 5. నేపథ్య సంగీతం :



నాటకం ప్రభావంను పెంచడానికి చాలాసార్లు సంగీతం ఉపయోగించబడుతుంది. ఈ సంగీతం ఒకసారి పాత్రల యొక్క సంభాషణల వెనుక మంద్రస్థాయిలో మొదలవుతుంది. అప్పుడప్పుడు ఎలాంటి సంభాషణలు జరగకున్న హెచ్చుస్థాయిలో వినిపిస్తుంటుంది. ఉదా. హోరు గాలి, తుఫాను గాలులు వీస్తున్నపుడు ఆకులు ఎగురుచున్న శబ్దం వినిపించినట్లయితే తుఫాన్‌యొక్క భ్రాంతిని మరింత సమర్థవంతంగా సృష్టించవచ్చు.

### నాటకంలోని సృజనాత్మకత

ఏదైనా నాటకం ప్రదర్శిస్తున్నపుడు సాధారణంగా అనేక విషయాలను గూర్చి ఆలోచించబడుతుంది. నాటకంలోని సంఘటన ఎక్కడ జరుగుతుంది. నాటకం ఏ కాలంనాటిది. ఏదైన ఒక సందర్భం రోజులో ఏ సమయంలో జరుగుతుంది మొదలగునవి. స్థలం, కాలం, సమయం మొదలైన వాటిని సూచించడానికి వివిధ విషయాలు ఉపయోగింప బడతాయి. అందులో కొన్నింటిని మనం సంక్షిప్తంగా చూద్దాం. నాటకాన్ని రూపొందించడానికి స్థలం, కాలం, సమయం మొదలైన విషయాలు చూపించాల్సిందేనన్న నిర్భంధం ఏమిలేదని గుర్తుంచుకోవాలి.



## వివిధ స్థలాలు చూపుట:

చాలాసార్లు ఒక నాటకంలోని ఘట్టం వేర్వేరు చోట్ల జరుగుతుంటుంది. ఈ స్థలాలన్నింటిని చూపాలని ఏమి లేదు. కానీ వాటిని చూపించాలనుకొన్నపుడు మాత్రం కొన్ని యుక్తులు ఉపయోగించబడతాయి.

1. వేర్వేరు స్థలాలకై వేదికపై వేర్వేరు భాగాలు కేటాయించబడి ఉంటాయి. ఉదా. ఇల్లు, హోటల్ ఇలా రెండు స్థలాలున్నాయని అనుకోండి. వేదికపై ఒకమూల ఇల్లుగా కనిపించునట్లు, మరొక మూల హోటల్‌లాగ కనిపించునట్లుగా అలంకరించుట.

2. వేర్వేరు స్థలాలు చూపుటకై వేదికను భాగాలుగా కేటాయించకుండా వేదికపై అదే స్థలంలో తాత్కాలికంగా వస్తువులు, స్థలాన్ని సూచించే బోర్డు తీసుకవచ్చిపెడతారు. ఉదా. చిత్రంలో న్యాయస్థానాన్ని చూపే ప్రయత్నంచేయబడింది.
3. ఏదైన వస్తువులను, బోర్డులనుపయోగించకుండా కేవలం అభినయం ద్వారా, నేపథ్య సంగీతం ద్వారా ఏదైనా స్థలాన్ని చూపుట, ఉదా: పార్క్‌లో ఒక వ్యక్తి కూర్చోని ఉన్నాడు. దీనిని ఎలాంటి వస్తువులనుపయోగించకుండా కేవలం అతని అభినయంతో మరియు పార్కులో చుట్టు ప్రక్కల ఉండే వివిధ శబ్దాలనుపయోగించి చూపుట.



### కొంచెం గమ్మత్తు చేద్దాం

కింది స్థలాలను మీరు నాటకంలో ఎలా చూపుతారు?

అందుకు ఏమేమి ఉపయోగిస్తారో రాయండి.

1. ఎడారి
2. సముద్రతీరం
3. పొలం
4. పట్టణంలోని బస్‌స్టాప్

విద్యార్థులను సమూహాలుగా చేసి వారికి ఒక్కొక్క స్థలాన్నివ్వండి. నేపథ్యం, లైటింగ్ వ్యవస్థ, నేపథ్య సంగీతం ఈ మూడు అంశాలను గూర్చి ఆలోచించుటకు ప్రోత్సహించండి.

## వేర్వేరు కాలాలను చూపుట

చాలాసార్లు ఏదైన నాటకంలోని ఘట్టాలు, వేర్వేరు కాలాల్లో జరుగుతూ ఉంటాయి. కొన్ని ఘట్టాలు ప్రస్తుత కాలంలోనివైతే మరికొన్ని స్మృతి పథంలోనివై ఉంటాయి. కొన్ని పగటి వేళని అయితే మరికొన్ని రాత్రి వేళని ఉంటాయి. కొన్నేమో ఒకదాని తర్వాత ఒకటి జరుగుతుంటాయి. వేర్వేరు కాలాలు చూపించాల్సి వచ్చినపుడు కొన్ని యుక్తులుపయోగిస్తారు.



1. రెండు అంకాల (ఘట్టాల) మధ్య వేదికపైనున్న లైట్లన్నీ కొన్ని సెకన్లపాటు ఆర్పివేసి చీకటిగా చేసి ఒక అవకాశం తీసుకోవచ్చు. దీనిని బ్లాకవుట్ అని కూడా అంటారు.
2. కల లేదా స్మృతిపథంలోని కాలాన్ని చూపుటకు అప్పుడప్పుడు ఇతర రంగుల వెలుతురును వేదికపై ప్రసరింపజేయడం కూడా ఒక పద్ధతి.
3. వేదికపై ఒకే సమయంలో రెండు వేర్వేరు స్థలాల్లో సమిష్టిగా రెండు వేర్వేరు కాలాల్లోని సంఘటనలు ఒకదాని తర్వాత ఒకటి జరుగుతుండటం.
4. ఉదయం వేళను చూపుటకు గాఢమైన పసుపురంగు ప్రకాశంను రాత్రి వేళను సూచించడానికి తక్కువ ప్రకాశం ముఖ్యంగా నీలి రంగు ప్రకాశాన్ని ఉపయోగించుట.

## మానవ పాత్రలుగాకుండా ఇతర పాత్రలు పోషించుట:



నాటకంలో విషయాల వ్యాప్తి కేవలం మానవ ఇతివృత్తాల వరకే పరిమితంగాకుండా, సంఘర్షణగల ఏదైన కథను నాటకంగా రూపాంతరం చేయడం సాధ్యమే. మానవ పాత్రలు గాకుండా ఇతర పాత్రలను పోషించుటకు కొన్ని కింది మార్గాలుండవచ్చు –

1. ప్రత్యేకంగా ఏమి చేయకుండుట. సంభాషణలను బట్టి పాత్రపోషణ స్పష్టం అగుట.
2. జంతువులు, పక్షులు మొదలైన వాటి పాత్రలున్నచో అప్పుడప్పుడు వాటి శబ్దాలు చేయడం, వాటి లాగా హావభావాలు, శారీరకభాషను అభినయించడం లేదా వేషధారణ ద్వారా అలా సూచించడం.



పంచతంత్రంలోని కథలు మీరందరు చదివే ఉంటారు. పంచతంత్రంలోని కథలకు, ఇతర కథలకు మధ్య ఏమి భేదం కనిపించింది మీకు?

ఏదైనా ఒక కథను తీసుకోండి. మనం ఇంతకు ముందు చూసిన సంకల్పనలన్నింటి ఆధారంగా ఆ కథలను నాట్యీకరణ చేయండి. ప్రతీసమూహం ఒక కథను తీసుకొని, సమూహంలోని ప్రతి ఒక్కరు వేదికపైకి వచ్చి నాటకంలో ఏదైన పాత్రను అభినయించడం తప్పనిసరి. ఎన్నుకొన్న కథలో సమూహంలోని విద్యార్థుల సంఖ్యంత పాత్రలు లేనట్లయితే ఆదనంగా పాత్రలు చేర్చవచ్చు.

పంచతంత్రంలోని కథలను జ్ఞాపకం చేసుకొమ్మని విద్యార్థులకు చెప్పండి. విద్యార్థులు అవి చదవనట్లయితే ఏ కథలో మానవ పాత్రలు లేదా పశుపక్షాదులున్నాయో, అలాంటి ఏ కథనైనా తీసుకోవచ్చు.
6–8 మంది విద్యార్థుల సమూహాలు చేయండి. ప్రతిఒక్కరిని పంచతంత్రంలోని ఒక కథను ఎన్నుకోనీయండి. దానికోసం వారికి పుస్తకాలు అందుబాటులోనుంచండి.

విద్యార్థులను సమూహాలుగా చేయండి. ప్రతి సమూహానికి ఒక్కొక్క సంభాషణను పంచి ఇవ్వండి. విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నచో అవే సంభాషణలను ఒకటికంటె ఎక్కువ సమూహాలకివ్వండి.
సంభాషణ ఎక్కడ, ఎలా, ఎవరిమధ్య, ఎప్పుడు ఏసందర్భంలో జరుగుతుందో, దానిని ప్రతి సమూహం నిర్ణయించుకోనీయండి. దానినిబట్టి పాత్రల శరీరభాష, హావభావాలు, మొదలైనవి ఆలోచించి అభినయించుటకు ప్రోత్సహించండి. స్థలం, కాలం, సమయాన్ని బట్టి సమూహంలోని విద్యార్థులను నేపథ్యం, నేపథ్యసంగీతం మొదలైన వాటి గురించి ఆలోచించమని చెప్పండి.
అన్ని సమూహాలు సిద్ధం అయ్యాక, ప్రతి సమూహానికి ప్రదర్శించుటకు అవకాశం ఇవ్వండి. ప్రదర్శన అయ్యాక ఇతరసమూహాలు ఆ సంభాణషలు ఏ సందర్భంలో పలుకబడుచున్నవో చెప్పండి.

ప్రతి సమూహంలోని విద్యార్థులు ఇతర సమూహంలోని విద్యార్థుల ప్రదర్శనను జాగ్రత్తగా చూసి, దానిలోని తప్పులను వెతకకుండా అందులో ఏం నచ్చింది, ఏం నచ్చలేదు, ఎందుకు వీటిని వివరించాలి.

## సంభాషణల సందర్భాన్ని తెలుపుట

క్రింది కొన్ని సంభాషణలు ఇవ్వబడినవి. ఈ సంభాషణలు ఏరెండు పాత్రల మధ్య, ఎప్పుడు, ఎక్కడ జరుగుతుండవచ్చునో ఆలోచించి, దానినిబట్టి ప్రదర్శించాలి. సమూహంలోని కొందరు ప్రదర్శించాలి, మరికొందరు నేపథ్య సంగీతం, నేపథ్యం మొదలైనవి ఆలోచించాలి.

## 1వ సంభాషణ

1 : "నాకు మాత్రమే ఇలా జరగాలా!"

2 : "అలాకాదు, ప్రతి ఒక్కరికి ఇలాంటి అనుభవం ఎప్పుడో ఒకప్పుడు కలుగుతుంది"

1 : "కానీ నేను ఏం తక్కువ చేసాను? అయినా నాకెప్పుడు నిరాశే ఎదురవుతుంది!"

2 : "అయిందేదో అయిపోయింది, ఈ అనుభవం నుండి ఏం నేర్చుకోవాలో అది ఆలోచించు నువ్వు"

1 : "దాంతో బాధ తగ్గు తుందా?"

2 : "బాధ తగ్గదు, కానీ ముున్ముందు కలిగే బాధ నుండి బయటపడతావు.''

1 : "మళ్ళీ నేను దీంట్లో పడదలచుకోలేదు."

2 : "ఇలా కాళ్ళు, చేతులు ముడుచుకుని కూర్చుంటే ఎలా? కొంచెం ధైర్యంగా వుండు"

1 : "చెప్పడం చాలా సులభం!"

2 : "నిజమే నీవు అనేది ... కానీ వేరే ఏదయిన మార్గం ఉందా?"

1 : "సరే... నీకు కూడా ఎప్పుడో ఒకసారి ఇలాంటి అనుభవం వచ్చి ఉండవచ్చు కదా? అలాంటి సందర్భంలో నువ్వేంచేసావు?"

2 : "మళ్లీ కొత్తగా ప్రయత్నం చేసాను, నిరాశను నా దరికి చేరనీయ లేదు! ... నీవు కూడా ఇలా చేయాలని నా అభిప్రాయం"

1 : "ఔను. ప్రయత్నం అయితే చేయాల్సిందే.. సరే... మళ్ళీ మొత్తం కొత్తగా మొదలుపెడదాం."

## 2వ సంభాషణ

1 : "ఎన్ని గంటలయింది?"

2 : "12.00"

1 : "ఇంకా ఎందుకురాలేదు?"

2 : "ఔను.. ఆమెకెప్పుడు ఇంత ఆలస్యం కాలేదు"

1 : "ఇవాళరేపు ఏమి చెప్పరాకుంట ఉన్నది. అసలే వర్షాకాలం రోజులు ఆలస్యం కావచ్చు"

2 : "గత రెండు గంటల నుండి ఎదురు చూస్తున్నాం మనం. ఇలానే కూర్చోని ఉందామా?"

1 : "మరి కొంచెం సేపు ఆగుదాం – బహుశా వస్తుండొచ్చు."

2 : "నాకిప్పుడు ఎందుకో గుబులు అనిపిస్తుంది .."



1 : "ఎవరినయిన అడుగుదామా?"

2 : "ఎవరిని అడుగుదాం?"

1 : "అది నిజమే"

2 : "సమయం పాటించడం ఎందుకు కుదరదు? ప్రస్తుతం ఇదో అలవాటయిపోయింది"

1 : "ఔను.. గతంలో ఒకసారి ఆమె రావడం అకస్మాత్తుగా రద్దు చేసుకొంది"

2 : "తర్వాత?"

1 : "తర్వాత ఏంటి, ఆమె కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాం."

2 : "మనమేం అనడం లేదు కదా.. దాని పరిణామమే ఇది."

1 : "ఒక్క నిమిషం... శబ్దం వస్తుంది, వచ్చినట్లుంది."

### 3వ సంభాషణ



1 : "నేను అన్ని ఏర్పాట్లు పూర్తిచేసాను."

2 : "ఇదెక్కడ పెట్టాలి?"

1 : "ఆ మూలకు పెట్టండి."

2 : "దీనిని నిలువుగా పెట్టాలా, అడ్డంగానా?"

1 : "నిలువుగానే పెట్టండి. ఇబ్బంది ఉండదు."

2 : "ఇది మిగిలిన డబ్బు. తక్కువ డబ్బుతోనే మొత్తం సామాన్లు లభించాయి."

1 : "మంచిది, మనకు ముందుముందు పనికి వస్తుంది."

2 : "తాళంచెవులు కావలసి ఉండె. ఎక్కడ ఉండవచ్చు"

1 : "తాళం చెవులు ఏం అవసరం? నేను తెరుస్తాను కదా. "

2 : "మంచిది, అలా అయితే సరే, ఊరికే తగువెందుకు"

1 : "తగువు అనే ప్రశ్నకాదు... నాపై బాధ్యత ఉంది."

2 : "మేము కూడా బాధ్యతాయుతంగానే పని చేస్తాం."

1 : "అది మీ పనిలో కనబడవలసి ఉంటుంది"

2 : "మంచింది, పోట్లాడకండి, సమయానికి పని పూర్తికావాలి."

1 : "ఔనౌను"

2 : "అయ్యబాబోయ్! వేళయింది, పని పూర్తయిందా లేదా?"

1 : "నేను తయారుగా ఉన్నాను."

2 : "నేను కూడా."

### 4వ సంభాషణ

1 : "ఏముంది, ఆ చేతుల్లో?"

2 : "ఎక్కడ ఏమిటి? ఏమిలేదు"

1 : "ఏమి లేదా? మరి చేతులెందకు వెనుకకు దాచావ్?"

2 : "ఎక్కడ దాచాను, చేతులు వెనక్కి మడిచాను."

1 : "మరి ముందుకెందుకు చాచడం లేదు?"

2 : "నాపై నమ్మకం లేదా?"

1 : "దాచాల్సింది ఏమి లేదుగా? మరి చేతులు ముందుకు చాచడంలో అభ్యంతరం ఏమిటి?"

2 : "నేనేమి దాచడంలేదు, నేనేందుకు చాచాలి?"

1 : "ఇది మరీ బాగుంది.. ముందు నీవే దాగుడుమూతలు ఆడతావు, మళ్ళీ నిజాయితీ పరునిగా మొహం పెడతావు."

2 : "ఇకచాలు ఆపు... ఏమి దాచడం లేదని చెప్పాను గదా నేను!"

1 : "లేదు లేదు .. నాకే భ్రమ కలుగుతుండొచ్చు!"

2 : "కలుగుతుండవచ్చు"

1 : "విషయం మార్చవలసిన అవసరం లేదు"

1 : "చేతులు ముందుకు చాచకుంటే, నేనే అక్కడకు రావలసి వస్తుంది"

2 : "ఏమిటి పిచ్చితనం"

1 : "లేదు... ఇప్పుడు జరగాల్సిందే... నేనే రావలసివస్తుంది!"

2 : "వద్దు... వద్దు.. ఓరి భగవంతుడా... మెల్లిగా.."

1 : "అయ్యబాబోయ్! ఏమిటిది? ఇలాంటి రోజు చూడటానికేనా జీవించి ఉంది!"

## దర్శకుని పాత్ర



క్రిందటి ఉపక్రమాలలోని సంభాషణలను మీరు చూశారు. నిజానికి ఈ సంభాషణలు ఏ పాత్రలమధ్యనైనా, ఏస్థలంలోనైనా వేర్వేరు సందర్భాలలో జరుగుతుండవచ్చు. ఆ సంభాషణలు ఎవరిమధ్య జరుగుచున్నవి. ఎందుకు జరుగుచున్నవి? పాత్రలు ఎక్కడున్నాయి, ఏ కాలంలో ఉన్నాయి, ఇవన్నియు మీలో మీరు నిర్ణయించుకొని, ఆ సంభాషణలను చదివారు. అదే విధంగా ఎప్పుడయితే ఒక కథ, నాటకం లిఖిత రూపంలో ఉంటుందో అప్పుడు దానిని ప్రదర్శిస్తున్నపుడు ఆ లిఖిత నాటకం యొక్క అర్థాన్ని వెతికితీయడం, ప్రతీ సంభాషణ నుండి ఎలాంటి భావావేశాల ముద్ర వెలికి రావాలని ఆశిస్తున్నాము, వేదికపై సంఘటన ఎలా చూపించబడుతుంది, నాటికలో పాత్రలు ఎలా ప్రవర్తిస్తాయి, మాట్లాడుతాయి, ఏ ఘట్టం ఉన్నదున్నట్లుగా చూపాలి, ఏ ఘట్టాన్ని కొంచెం ఎక్కువ, తక్కువ చేయాల్సి ఉంటుంది, మార్చవలసి ఉంటుంది, ఇవన్నీ నిర్ణయించవలసిన అవసరముంటుంది. ఈ పని చేయవలసిన బాధ్యత ఒక ప్రత్యేక వ్యక్తిపై ఉంటుంది. అతనిని/ఆమెను దర్శకుడు/దర్శకురాలు అని అంటారు.

## వ్యాఖ్యాత

మీరు ఏదైనా కార్యక్రమంలో స్టేజ్‌పై, మైక్‌ముందు మాట్లాడిన అనుభవాన్ని ఎప్పుడైన పొందారా? మైక్ ముందు లేదా మైకు చేతిలో పట్టుకొని మాట్లాడుచున్నపుడు మీకెలా అనిపిస్తుంది?

మీరు చాలాసార్లు టి.వి.లో లేదా ప్రత్యక్షంగా పెద్ద స్టేజ్‌పై కొన్ని కార్యక్రమాలను గూర్చి ప్రకటన చేయుచున్న వాచకుడు/వాచకురాలిని చూసి ఉండవచ్చు. నిశ్చయించిన కార్యక్రమంలో ఒక కార్యక్రమం అయిన తర్వాత మరొక కార్యక్రమం ఏమిటో ప్రేక్షకులకు అర్థంకావడం తప్పని సరికాబట్టి దానికి సంబంధించి ఏ ప్రకటనయితే చేయబడుతుందో దానిని 'వ్యాఖ్యానం' అని అంటారు. వ్యాఖ్యానం చేయు వ్యక్తి అనగా 'వ్యాఖాత'. వ్యాఖ్యనం చేయడం కూడా ఇప్పుడు ఒక వృత్తి అయింది.

### కొంచెం గమ్మత్తు చేద్దాం

కాగితాన్ని చుట్టగా చుట్టి దానిని నోటిముందు పెట్టుకొని, తనపేరు చెప్పి తరగతిలోని మిత్రులు-మిత్రురాళ్ళకు, గురువులకు స్వాగతం పలుకు వ్యాఖ్యానం నమూనాను తరగతిలో ప్రదర్శించండి.

ఉదా. ''నమస్కారం నేను స్వరాజ్‌ను, ఈ రోజు ఇక్కడ చేరిన వారందరికి హృదయపూర్వకంగా స్వాగతం పలుకుచున్నాను"

## నృత్యం



నృత్యం ఓ విధమైన కళారూపం. దీనిలో ఏదైనా భావాన్ని వ్యక్తం చేయుటకు ఉద్దేశపూర్వకంగా ఎన్నకోబడిన అందమైన కదలికలు, క్రమముగా మరియు లయబద్ధమైన రీతిలో చేయబడతాయి. దీనిని మీరు గత సంవత్సరంలో చూసే ఉంటారు. ఈ సంవత్సరం మీరు నృత్యంలోని కొన్ని అంశాలు, సూక్ష్మాలు నేర్చుకోబోతున్నారు.

## నిత్య జీవితంలో నృత్యంతో గల సంబంధం

కొంచెం జ్ఞాపకం తెచ్చుకొని చూడండి. మీ నిత్యజీవితంలో నృత్యంతో లేదా నృత్యసదృశ కదలికలతో మీకు సంబంధం కలుగుతుందా? ఎప్పుడు కలుగుతుంది? క్రికెట్ మ్యాచ్ గెలిచాక సంతోషాన్ని వ్యక్తం చేయడానికి ఆటగాళ్ళు నృత్యంచేస్తారు. ఊరేగింపులో మీరు నృత్యం చేస్తారు. సినిమాలలో నృత్యం విడదీయరాని అంశంగా ఉంటుంది. స్నేహ సమ్మేళనం సమయంలో నృత్యాలు ప్రదర్శింపబడతాయి. ఏదైనా పాట వింటున్నపుడు కాలుతో దరువు వేస్తాం. చిన్నపిల్లలయొక్క ఆటబొమ్మల 'కీ' తిప్పినచో అది నృత్యం చేయడం మొదలగునవి. ఈ జాబితాలో మరికొన్నింటిని చేర్చవచ్చునా? జాబితాను చూస్తే నృత్యానికి మన జీవితంలోగల స్థానమును గూర్చి మీరు ఏమంటారు?

## మనం నృత్యం ఎందుకు చేస్తాం?

నృత్యానికి మానవ జీవితంలో విడదీయరాని స్థానం గలదు. మరీ ఆదిమమానవుల కాలంనుండి మానవ సంస్కృతిలో నృత్యం పెనవేసుకొని పోయినట్లుగా తెలుస్తుంది. స్పెయిన్‌లోని ఆదిమానవుల కాలంలోని చిత్రాలు కావచ్చు లేదా మధ్యప్రదేశ్‌లోని భీంబెట్కాలోని గుహలలోని చిత్రాలు కావచ్చు. ఆ కాలంలోని జీవన శైలిలోకూడా నృత్యానికి ముఖ్యమైన స్థానమున్నట్లుగా తెలుస్తుంది.





అలాగే కర్ణాటకలోనున్న బాదామిలో 6వ శతాబ్దంలోని మందిరాలలో, వేరుళ్ గుహలలో కూడా నటరాజు (నృత్యంచేసే శివుని) విగ్రహం చూడవచ్చు. నృత్యానికి మానవ జీవితంలో గల ప్రాముఖ్యత దీనిని బట్టి స్పష్టమవుతుంది.



నృత్యంచేసే తెగలకు దీనివల్ల ఉమ్మడిగా నివసించడం అలవాటు అయింది, సామాజిక నిబద్ధత పెరిగింది. ఇది వారికి విపరీత పరిస్థితులలోకూడా మనుగడ సాగించుటకు దోహదపడింది. అందువల్ల ఇలా నృత్యం చేసే తెగలు హిమయుగంలో కూడా జీవించగలిగాయి. దానిమూలంగానే నేడు నృత్యం, సంగీతాల సంప్రదాయాన్ని ప్రపంచమంతటా మనం చూడగలుగుతున్నామని కొంతమంది పరిశోధకులు భావిస్తున్నారు.

మన మెదడులోని కొన్ని ఆనందకేంద్రాలు ఉమ్మడిగా లయబద్ధంగా చేసే కదలికలతో ప్రేరేపితమవుతాయని కూడా కొంత మంది పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ఇంతే కాకుండా ఇతరులు ఉమ్మడిగా చేసే లయబద్ధకదలికలు చూడటం కూడా మన మెదడులో ఆనందకేంద్రాలు ప్రేరేపితమై మనం ఆనందానుభూతిని పొందుతాం.

నృత్యం వివిధ సందర్భాలలో చేయబడేదని చరిత్రను బట్టి తెలుస్తుంది. భాష అభివృద్ధి చెందుటకు ముందు స్త్రీ-పురుషుల మధ్య ఒకరినొకరు ఆకర్షించుకొనుటకు నృత్యాన్ని మాధ్యమంగా ఉపయోగించబడేది. పూర్వకాలంలో యుద్ధం సందర్భంగా కూడా నృత్యాలు జరిగేవి. నృత్యం చేసే యోధులలో శారీరక ఉత్సాహం, శౌర్యం పెరగడానికి నృత్యాలనుపయోగించేవారు. అదే విధంగా యుద్ధంలో విజయం సాధించిన మీదట ఆనందోత్సవం జరుపుకొనే సందర్భంలోకూడా నృత్యం చేయబడేది.





అదేవిధంగా బాగా పంటలు పండాలని, అలాగే బాగ పంటలు పండాక దేవునికి కృతజ్ఞతలు తెపలడానికికూడా నృత్యం చేయబడేది. పంజాబ్‌లోని భాంగ్డా అలాగే గిడ్డా ఇలాంటి సందర్భంలోనే చేయబడు నృత్యాలు. దేవలతను ప్రసన్నం చేసుకోవడానికి కూడా నృత్యాలు చేసే సంప్రదాయం ఉంది.

### కొన్ని జానపదనృత్య రకాలు.

9వ తరగతిలో మీరు భారతీయ శాస్త్రీయ నృత్యాల రకాలను చూశారు. ఇప్పుడు మనం మహారాష్ట్రలోని కొన్ని జానపదనృత్యాల రకాలను చూద్దాం.

జానపద నృత్యం అనగా ప్రత్యేక సముదాయంలోని ప్రజలు ప్రత్యేక సందర్భంలో ఒకటిగా చేరి చేసెడు నృత్యం. కొన్ని నృత్య రకాలను చూద్దాం.

### బాల్యా నృత్యం లేదా జాఖడి నృత్యం

ప్రాంతం : కొంకణ్ మరియు ముంబయి.



ఈ నృత్యం సాధారణంగా శ్రావణ మాసం నుండి దీపావళి వరకు గల కాలంలో ప్రదర్శించబడుతుంది. ఎందుకంటే ఈ కాలంలో అనేక పండుగలు ఉత్సవాలు ఉంటాయి. పుణె, ముంబయి, నాసిక్ లాంటి చోట్ల వినాయక నిమజ్జనం ఊరేగింపులో ఈ నృత్యాన్ని చూడవచ్చు. ఈ నృత్యం వలయాకారంగా చేరి చేయబడుతుంది. ఒకరిద్దరు గాయకులు, వాయిద్యకారులు మరియు కోరస్ పాడేవారు వలయం మధ్యభాగంలో కూర్చుంటారు. వారిచుట్టు నృత్యం చేసేవారుంటారు. వారికి ఒక కాలికి గజ్జెలు కట్టబడి వుంటాయి. ఒక కాలును గట్టిగా తాడిస్తూ నృత్యం చేయడం ఈ నృత్యం యొక్క ప్రత్యేకత.

### గిరిజన నృత్యం

గిరిజన నృత్యాలు బిల్లులు, కోరకు, ఠాకర్, వార్లీ, కాత్కరి, గోండులాంటి గిరిజన తెగలు పండుగలు ఉత్సవాలు మరియు

విషాదాల సందర్భంలో వివిధ రకాల నృత్యాలు చేస్తారు. ఈ నృత్యాలు వివిధ వాయిద్యాల పేర్లతో గుర్తించబడతాయి. ఉదా. డోలు నృత్యం, తంబోరి నృత్యం, తార్పానృత్యం మొదలైన నృత్యాలు గిరిజన ప్రజలు వలయాకారంగా నిలబడి నెమ్మదిగా లేదా వేగంగా చేస్తారు. ''నియమితకాల పవిత్రయాత్రా నృత్యం'' ఇది భిల్లుల తెగలో అంత్యవిధి సమయంలో చేయబడే నృత్యరకం.



## తార్పా నృత్యం



గిరిజన సమాజం యొక్క పండుగలు-ఉత్సవాలలో, శుభసందర్భాలలో దృష్టినాకర్షించే ఒక నృత్యముంటుంది. అదేంటంటే తార్పానృత్యం. వార్లీ సమాజం కళాప్రియులు, ఉత్సవప్రియులు, వార్లీ పేంటింగ్ ఎలాగైతే ప్రఖ్యాతి గాంచిందో అలాగే ఈ సమాజంలోని తార్పానృత్యం కూడా ప్రఖ్యాతి గాంచింది. శుభసందర్భాలలో, వివాహాది సమయాలలో అయితే తార్పా నృత్యవలయం ఏర్పరచబడుతుంది. కానీ కొండ ప్రాంతాలపైనున్న నేలపై ఎప్పుడయితే వరి నాట్లు వేస్తారో అప్పుడు తార్పా నృత్యోత్సవం జరుపుకొనబడుతుంది.

## గొల్లనృత్యం (ధన్‌గరీ గాజా)



ఈ నృత్యం మహారాష్ట్రలోని గొల్ల సమాజంచే చేయబడుతుంది. గొల్లలు ప్రకృతి ఒడిలో గడపడంచేత చాలా వరకు వారి పాటలు ప్రకృతికి సంబంధించినవిగా ఉంటాయి. అలాగే వారి కొన్ని పాటలు వారి దేవతల జన్మకథలకు సంబంధించినవయి ఉంటాయి. ఈ నృత్యం డోలుపై ప్రదర్శించబడుతుంది.

## కోళీ నృత్యం



ఇది కోళీ ప్రజల ప్రసిద్ధిగాంచిన నృత్యం. పండుగల రోజున మరియు వివాహ సందర్భంలో కోళీ స్త్రీ-పురుషులు సామూహికంగా నృత్యం చేస్తారు. కోళీ నృత్యంలోని తాళం, దరువు, పదవిన్యాసం చూడముచ్చటగా ఉంటుంది. కోళీగీతాలు కూడా మహారాష్ట్రలో అంతే ప్రసిద్ధి గాంచినవి.

## లేజిం



ఇది వీరరసయుక్త ప్రధానమైన నృత్య రకం. సభలు, ఊరేగింపులు, జాతర మొదలైన చోట్ల లేజిం నృత్యం చేయబడుతుంది. డోలు, ఘుంకా మరియు హలగీ తాళంపై ఈ నృత్యం ప్రదర్శింపబడుతుంది. లేజింలో వివిధరకాలైన నృత్యాలు వస్తాయి. అందులో ప్రత్యేక తాళబద్ధమైన కదలికలుంటాయి. ఇది వ్యాయామ రకంగా కూడా గుర్తించబడుతుంది. కొన్ని పాఠశాలల్లో శారీరక శిక్షణలో ఈ రకమైనవి చేర్చబడిఉంటాయి.

## జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యాల మధ్య బేధం.

గత సంవత్సరం మనం శాస్త్రీయ నృత్యాలను గూర్చి వివరాలు తెలుసుకొన్నాం, అయితే ఈ సంవత్సరం జానపద నృత్యాలను గూర్చి సమాచారాన్ని తెలుసుకొన్నాము. ఈ రెండు రకాలలో మీకు ఏమైనా బేధాలు కనిపిస్తున్నాయా? కనిపించినట్లయితే ఎలాంటి బేధాలు కనిపించాయి?

విద్యార్థులకు గత సంవత్సరం యొక్క పుస్తకాన్ని సందర్భంగా తీసుకొని బేధాలను గూర్చి స్వయంగా ఆలోచించుటకు ప్రవృత్తులను చేయండి. కింది అంశాల ఆధారంగా రెండింటిని గూర్చి ఆలోచించాలి. మూలము, నియమాలు, సమాజంలో స్థానం, పొందిన రాజాశ్రయం మొదలైనవి. వీటిగురించి మరింత సమాచారం ఇంటర్నెట్ నుండి వెదకవచ్చు.

నృత్యంలోని హావభావాలు, లయబద్ధ శరీర కదలికలు ఇవి నృత్యం యొక్క రెండు ముఖ్యమైన అంగాలు అని మీరు గత సంవత్సరం చూసారు. కానీ ఈ రెండు అంశాలు సహజంగా చేయడానికి మన మనసులోనున్న సంకోచం, భయాలు దూరం కావడం అత్యంత ముఖ్యం. అలాగే మన శరీరంపై, శరీర కదలికలపై నియంత్రణ కలిగియుండటానికై ఇవి అవసరం. కింది కొన్ని కృత్యాలు చేసి చూస్తే బాగుంటుంది.

### నృత్యంలోని హావభావాలు



మన ముఖంపై సరియైనటువంటి భావాలు చూపడానికి మనకు మన శరీరంపై నియంత్రణ ఉండటం చాలాముఖ్యం. కిందివి కొన్ని కదలికలు చేసి చూడండి -

- రెండు కనుబొమ్మలు ఎగరవేయడం.
- ఒక కనుబొమ్మ ఎగరవేయడం.
- నుదుటిపై అడ్డ గీతలు ఏర్పరుచుట. (ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయుట)
- నుదుటిపై నిలువు గీతలు ఏర్పరుచుట. (విసుగును వ్యక్తం చేయుట)
- ముక్కుపుటాలు ఉబ్బించటం.
- కళ్ళు అటుఇటు, పైకి కిందికి, గుండ్రంగా త్రిప్పడం.
- కళ్ళు విప్పార్చడం.
- మూతి త్రిప్పడం.

ప్రక్కనిచ్చిన హావభావాలు విద్యార్థులచే చేయించండి. ఆ తర్వాత ఇద్దరిద్దరు విద్యార్థులను సమూహంగా చేయండి. ప్రతి సమూహంలోంచి ఒకరు ముఖంపై కొన్ని హావభావాలు వ్యక్తం చేయాలి రెండవవారు ఆ హావభావాలను అనుకరించాలి. తర్వాత రెండవారు హావభావాలు ప్రదర్శించాలి. మొదటివారు అనుకరించాలి.

## కొంచెం గమ్మత్తు చేద్దాం



కొంతమంది విద్యార్థులు ఒక్కొక్కరు ముందుకు వచ్చి కిందనీయబడిన భావాలను కేవలం ముఖంపైన హావభావాలతో వ్యక్తం చేయాలి. ఇతరులు ఆ భావాలు వ్యక్తం చేస్తున్నపుడు ముఖంపై ఏ అవయవాల కదలికలు జరుగుచున్నాయో వాటిని నోటుపుస్తకంలో నమోదు చేయాలి.

కోపం, ద్వేషం, దయ, వాత్సల్యం, ఆనందం, దుఃఖం, శారీరక బాధ, ఓర్పు, అసహ్యం, భయం, ఆశ్చర్యం, కుతూహలం మొదలగునవి.

### నృత్యంలోని లయబద్ధ కదలికలు

పాశ్చాత్య నృత్యశైలిలోని ముఖ్యమైన అంశాలలో మూడు అంశాలు –

- స్థలం
- కాలం
- ఉత్సాహం

### స్థలం

నృత్యంలో కదలికలు చేస్తున్నపుడు స్థలం ఎలా ఉపయోగించ బడుతుంది? నృత్యం చేసే వ్యక్తి లయబద్ధ కదలికలు చేయుటకు లభ్యమైన స్థలాన్ని ఏ విధంగా ఉపయోగిస్తాడో అనునది నృత్య సౌందర్యాన్ని పెంచటంలో పెద్ద పాత్ర వహించును.

### చేసి చూడండి

- విద్యార్థులు తమ శరీరాన్ని ఉపయోగించి వివిధ ఆకారాలు చేసి చూడాలి. (వలయం, దీర్ఘచతురస్రం, త్రిభుజం) ఒక్కొక్కరు లేదా ముగ్గురు-నలుగురు విద్యార్థుల సమూహం కూడా ఇవి చేయవచ్చు.
- వేర్వేరు ఎత్తులు ఎగిరి క్రింద కూర్చుండుట.
- శరీరాన్ని వంచుట. (ముందుకు, వెనుకకు, ప్రక్కకు, వంకరగా, గోళాకారంగా తిరుగుట)
- చేతితో లేదా కాలుతో వివిధ రకాల కదలికలు చేస్తూ లభ్యమైన స్థలంలో ఇక్కడినుండి అక్కడకు తిరుగుట.

ఏవైనా పెద్ద విశాలమైన స్థలంలో, మైదానంలో లేదా సభాగృహంలో క్రింది ఉపక్రమాలు తీసుకోండి. ప్రతి విద్యార్థి ఉపక్రమంలో పాల్గొనుటకు ప్రవృత్తులను చేయండి. తన కదలికలు ఎన్నుకొనుటకు విద్యార్థులకు అవకాశమీయండి. ఒకసారి ఒకే విద్యార్థి లేదా సమూహంగా కృత్యం చేసినట్లు అయితే గందరగోళం కాదు.

## కాలం

నృత్యకదలికదలు ఎంతవేగంగా, నెమ్మదిగా జరుగుచున్నాయో లేదా ఏ తాళంపై జరుగుచున్నాయో, అనునవి కూడా నృత్యసౌందర్యం, భిన్నత్వం అర్థపూర్ణత్వం వీటిని పెంచడంలో ముఖ్య పాత్ర వహిస్తాయి.

### చేసి చూడండి

- విద్యార్థులు ఒకే నిర్దిష్టమైన కదలికను అత్యంత నెమ్మదిగా, నెమ్మదిగా, వేగంగా, అత్యంత వేగంగా చేసి చూడండి.
- ఇప్పుడు పై అన్ని కదలికలు ఒక చివరనుండి మరొక చివర వరకు వెళుతూ చేసి చూడండి.

ఏదైనా ఉత్సాహపూరిత సంగీతాన్ని మోగించండి. ప్రతి విద్యార్థి ఉపక్రమంలో పాల్గొనునట్లుగా ప్రవృత్తులను చేయండి. తమ కదలికలు ఎన్నుకొను అవకాశం విద్యార్థుల కీయండి. ఒకసారికి ఒకే విద్యార్థి లేదా సమూహంగా నృత్యం చేసినట్లయితే గందరగోళం కాదు.

## ఉత్సాహం

నృత్య కదలికలు అవసరానుగుణంగా ఎంత ఉత్సాహభరిత పద్ధతిలో లేదా మెల్లిగా చేయబడుతున్నాయో అనునది నృత్యసౌందర్యం, భిన్నత్వం, అర్థపూర్ణత్వం వీటిని పెంచడంలో పెద్దపాత్ర వహిస్తాయి.

### చేసి చూడండి

- విద్యార్థులు ఒకే నిర్ధిష్టమైన కదలికను అత్యంత ఉత్సాహభరిత పద్ధతిలో, అత్యంత నెమ్మదిగా చేయాలి.
- ఇప్పుడుపై అన్ని విషయాలు ఒక చివరనుండి మరొక చివరవరకు వెళుతూ చేసిచూడండి.

ఏదైనా ఉత్సాహపూరిత సంగీతాన్ని మోగించండి. ప్రతి విద్యార్థి ఉపక్రమంలో పాల్గొనునట్లుగా ప్రవృత్తులను చేయండి. తమ కదలికలు ఎన్నుకొను అవకాశం విద్యార్థుల కీయండి. ఒకసారికి ఒకే విద్యార్థి లేదా సమూహంగా నృత్యం చేసినట్లయితే గందరగోళం కాదు.

## పదండి అమలు చేద్దాం

ఇచ్చిన సంగీతంపై స్థలం, కాలం, ఉత్సాహం ఈ మూడింటిని గూర్చి ఆలోచించి నృత్యాన్ని కూర్చి దానిని ప్రదర్శించండి. ఇతరుల ప్రదర్శనను చూడండి. ప్రదర్శన అయ్యాక ప్రతి సమూహం యొక్క ప్రదర్శనను గూర్చి కింది అంశాల ఆధారంగా చర్చించండి –

- సంగీతానికి అనుగుణంగా నృత్యశైలి ఉన్నదా?
- సంగీతానికి అనుగుణంగా కదలికల వేగం ఉన్నదా?
- సంగీతానికి అనుగుణంగా సరియైన సందర్భంలో కదలికలు ఉత్సాహపూరితంగా లేదా మెల్లిగా చేయబడినవా!
- స్థల లభ్యతను సరియైన విధంగా ఉపయోగించుకొన్నట్లుగా కదలికలున్నాయా?

5-6 మంది విద్యార్థుల సమూహాన్ని తయారుచేయండి. ఒక సమూహం రెండవ సమూహం కోసం ఏదైనా ప్రత్యేక సంగీతాన్ని ఎంపిక చేయాలి. రెండవ సమూహం సంగీతాన్ని విని దానిని బట్టి స్థల లభ్యతను ఎలా ఉపయోగించుకోవాలో, కదలికల వేగం ఎలా ఉండాలో, వాటిలో ఎంత వైవిధ్యం ఉండాలో, అది ఉత్సాహభరితంగా ఉండాలో, మెల్లగా ఉండాలో అన్నది ఆలోచించి నృత్యదర్శకత్వం చేయండి.



సంగీతం

## కొంచెం గమ్మత్తు చేద్దాం

గత సంవత్సరమంతా మీకు నచ్చిన సంగీతం ఏది? ఆ సంగీతం మీకెందుకు నచ్చింది? కింది అంశాల ఆధారంగా చర్చించండి–

1. బాణీ
2. గానం
3. ఉపయోగించిన వాయిద్యాలు
4. తాళం
5. పాట పదాలు

తరగతిలోని విద్యార్థులతో చర్చించండి. విద్యార్థులు చెప్పిన ప్రతీ సంగీతం రకాలను గూర్చి ఇచ్చిన అంశాల ఆధారంగా చర్చించండి.

తొమ్మిదవ తరగతిలో మీరు సంగీతాన్ని గూర్చి కొంత ప్రాథమిక సమాచారాన్ని తెలుసుకొన్నారు. ఈ సంవత్సరం మనం భారతీయ తాళ వాయిద్యాలు, పాటల రకాలను గూర్చి మరింతగా తెలుసుకొందాం.

### భారతీయ వాయిద్యాలు

భారతీయ తాళ వాయిద్యాలు 4 రకాలు –

#### 1. తంతు వాయిద్యాలు

వేటిలో తీగల ద్వారా స్వరం నిర్మాణమవుతుందో వాటిని తంతు వాయిద్యాలు అని అంటారు. వీటిలో కూడా రెండు రకాలుంటాయి. తత వాయిద్యాలు మరియు వితత వాయిద్యాలు.

**తత వాయిద్యాలు :** ఈ వాయిద్యాలలో తీగలు ఇతర ఏదైన వస్తువుచే లేదా చేతితో మీటబడుతాయి. ఉదా. వీణ, సితార, తుంబురా, సరోద్ మొదలగునవి.

**వితత వాయిద్యాలు :** ఈ వాయిద్యాలలో తీగలను విల్లువంటి పరికరం సహాయంతో మీట బడతాయి. ఉదా. సారంగి, వయోలిన్ మొ.

#### 2. సుషిర వాయిద్యాలు.

ఏ వాయిద్యాలలో గాలి ఊదడంవలన లేదా గాలివలన నాదం నిర్మాణం అవుతుందో వాటిని సుషిర వాయిద్యాలు అని అంటారు. ఉదా. పిల్లనగ్రోవి, హార్మోనియం, సన్నాయి మొదలగునవి.

#### 3. అవనద్ధ వాయిద్యాలు.

చర్మంతో పైకప్పు మూసివేయబడిన తాళ వాయిద్యాలు ఈ ప్రకారంలోకి వస్తాయి. ఉదా. తబలా, మృదంగం, మద్దెల, డమరుకం మొదలైనవి.

#### 4. ఘన వాయిద్యాలు

ఈ వాయిద్యాలలో, తాడనం చేయడం వలన స్వరం నిర్మాణమవుతుంది. ఉదా. జలతరంగం, ఘటం మొదలైనవి.

#### కొంచెం గమ్మత్తు చేద్దాం

వివిధ రకాల 5 పాటలను వినండి. ఆ పాటలలో ఏయే రకాల వాయిద్యాలు ఉపయోగించబడినాయో, మీరు గుర్తించగలరా? సాధ్యమయినచో వాటిలోని వాయిద్యాల పేర్లను మీరు గుర్తించగలరా?

విద్యార్థులతో తరగతిలో చర్చించండి. ప్రతి పాటలో ఏరకమైన వాయిద్యాలు ఉపయోగించారు, వాటి పేర్లేమిటి, వాటిని గుర్తించడంలో విద్యార్థులకు సహాయం చేయండి. అన్ని వాయిద్యాల పేర్లు బహుశా గుర్తించలేకపోవచ్చు. అప్పుడు మార్గదర్శనం చేయండి.

### భూప్రదేశమునుబట్టి వాడుకలోని వాయిద్యాలు.

భారతదేశం ప్రచండమైన వైవిధ్యంతో కూడిన దేశం. ప్రతీ రాష్ట్రానికి తనదైనటువంటి ఒక సంస్కృతి ఉంది. అదే విధంగా ప్రతి రాష్ట్రానికి, ప్రాంతానికి తనదైన ప్రత్యేక సంప్రదాయ సంగీతం ఉంది. ఈ సంప్రదాయ సంగీతానికి ఉపయోగించే వాయిద్యాలు కూడా ప్రత్యేకమైనవి. ఉదా: మహారాష్ట్రలోని లావణీ రకానికి చెందిన పాటలో మద్దెల దరువు అత్యంత ముఖ్యమైనదిగా భావించబడుతుంది. దక్షిణాది సంగీతంలో మృదంగం లేదా ఘటం వీటికి ముఖ్యమైన స్థానముంటుంది. రాజస్థానీ సంగీతంలో సారంగీ, అల్గోజా అనే పేర్లుగల పిల్లనగ్రోవులు ముఖ్యంగా ఉపయోగించ బడుతాయి.

విద్యార్థులను సమూహాలుగా చేయండి. ప్రతి సమూహానికి ఒక్కొక్క ప్రాంతం పంచి ఇవ్వండి. ఆ ప్రాంతంలోని సంగీతాన్ని వినుటకు సమయాన్ని, సాధనాలను లభ్యమగునట్లు చూడండి. ప్రతి సమూహం పాటలు విని అందులో ఏయే వాయిద్యాలను ముఖ్యంగా ఉపయోగించారో దాని గురించి చర్చించవలెను.

ఇదే విధంగా ఇతర ప్రాంతాలలో ఉపయోగించబడే వాయిద్యాలను గూర్చి మీరేమైన చెప్పగలరా?

## కొంచెం గమ్మత్తు చేద్దాం



### స్వయంగా వాయిద్యాలను తయారు చేయుట.

మీ చుట్టుప్రక్కల అందుబాటులో నున్న డబ్బాలు, బాటిళ్ళు, తీగలు, రబ్బరు వీటినుపయోగించి మీరుకొన్ని వాయిద్యాలను తయారు చేయగలరా? వాటిలోనుండి కర్ణపేయమైన ధ్వని వెలువడాలి అనునది ముఖ్యం.

### ఆర్కెస్ట్రా వాయిద్య బృందం తయారు చేయుట.

మీరు తయారు చేసిన వాయిద్యాలనుపయోగించి ఒక ఆర్కెస్ట్రాను తయారుచేసి ఒక పాటకు బాణీ కూర్చండి.

విద్యార్థులను వారికి నచ్చినట్లుగా సమూహంగా లేదా ఒంటరిగానే పని చేయనీయండి. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి స్వంతంగా తయారు చేసిన వాయిద్యాల ప్రాత్యక్షికం చూపాలి.

విద్యార్థులను సమూహాలుగా చేయండి. ప్రతి సమూహం ఒక పాటకుబాణీ కూర్చాలని ఆశించడమైనది. ఆ పాటను స్నేహసమ్మేళనములో లేదా మీ తరగతిలో ప్రదర్శించండి.

### పాట

శాస్త్రీయ సంగీతంలో పాటలైతే గానం చేయబడుతాయో ఇలా పాటల యొక్క గానంలో అనేక రకాల రాగాలు ప్రచారంలో ఉన్నాయి. పాట రకాన్ని అర్థం చేసుకొనేముందు పాట ఎలా ఉండాలను దానికి సంబంధించి చాలా పూర్వంనుండే సంగీత విద్యాంసులు ఏం ప్రతిపాదించారో దాని గురించి మొదట ఆలోచిద్దాం. సంగీతం యొక్క ప్రధాన హేతువు మనసును రంజింపజేయటం కాబట్టి పాట రచనలో ఆ సామర్థ్యం ఉండాలి. ఆ దృష్టిలో ఆదర్శపాట లక్షణాలు ఏవి అన్నదానిని గురించి పాత సంగీత గ్రంథాలలో క్రింది శ్లోకం కనిపిస్తుంది.

**సుస్వరం, సురసం చైవ, మధురం మధురాక్షరం**

**సాలంకారం ప్రమాణం చ షడ్వర్యం గీత లక్షణం**

దీనర్థం, ఉత్తమ స్వరాలతో అలంకరింపబడిన, యోగ్యమైన రసాలను (భావాలను) పోషించునట్టి, మధురమైన అక్షరాలతో కూడిన, తీయని రాగ రచనలో కూర్చినట్టి, అలంకారయుక్తమైన, యోగ్యమైన లయలో ప్రమాణబద్ధం చేయబడిన పాటలకు ఇలా ఆరు లక్షణాలు ఉన్నాయి.



**కొంచెం ఆలోచించండి.**

FLUTTB

- మీరు విన్న ఏవేని మూడు పాటలు పై లక్షణాలు కలిగివున్నాయా?
- పాతకాలంలోని సంగీతం, ఈ కాలంలోని సంగీతాలమధ్య మీకు ఏమైనా బేధాలు కనబడుతున్నాయా? ఆలోచించండి.

## మూల్యాంకనం (ప్రాధాన్యత 20%)

| అభిలక్షణాలు | ఉత్తమం (చాలా బాగుంది) | సరియైనది (సంతృప్తికరం) | సరిగాలేదు (అసంతృప్తికరం) | మార్కులు |
|---|---|---|---|---|
| **నాట్యం**<br>సంభాషణలకు సందర్భాన్నిచ్చుట | సరియైన సందర్భాన్నిచ్చి ఆ విధంగా స్వరం, శరీర భాష మొదలైన వాటిని సరిగా ఉపయోగించారు. | సరియైన సందర్భానిచ్చారు కానీ స్వరం, శరీరభాష మొదలైనవాటిని సరియైన తీరులో ఉపయోగించ లేదు. | సందర్భం లేకుండా కేవలం వాక్యాలు పలికారు. | |
| **సంగీతం**<br>వాయిద్యాల నిర్మాణం | ధ్వని నిర్మాణం అయ్యే వాయిద్యాలు తయారు చేశారు. వాయిద్యాల నిర్మాణంలో కల్పనాశక్తి కనిపించిది. | వాయిద్యాలు నిర్మించారు కానీ వాటినుండి వెలువడే ధ్వని కర్ణపేయంగా లేదు. | వాయిద్యాలు తయారు చేయనే లేదు. | |
| **నృత్యం**<br>నృత్యప్రదర్శన | పాఠంలో ఇచ్చిన అభిలక్షణాల ఆధారంగా ఉత్సాహం, కాలం స్థలాలను సరియైన విధంగా ఉపయోగించుకొని నృత్యాన్ని ప్రదర్శించారు. | నాలుగింటికి రెండు అంశాల ఆధారంగా ప్రదర్శననిచ్చారు. | ఒకసారి మాత్రమే అభిలక్షణాలను ఉపయోగించి కేవలం కృత్యాన్ని పూర్తిచేశారు. | |


10వ తరగతి పరీక్షలు ముగిసాయి. ఫలితాలు వెలువడలేదు. అయిదుగురు వారికి ఇష్టమైన మామిడిచెట్టు క్రింద కూర్చొని ముచ్చటిస్తున్నారు.
నాకు చాలా దిగులనిపిస్తుంది. మనస్నేహమిప్పుడు చెదిరిపోతుంది. మనమందరం వేర్వేరు దిశలకు పోతాము... మనం కలవడం తగ్గిపోతుంది... సరదా అంతా ముగిసిపోయింది.
ఎందుకిలా నిరాశ పడతావు? దీనికి వ్యత్యయముగా మనమిపుడు నిజమైన ప్రపంచంలోకి ప్రవేశించబోతున్నాం.
ఔను... అందుకే ఉత్కంఠగాను ఉంది, బెంగగాను ఉంది. ఇకముందు ఏమైన ఇబ్బందులు ఎదురయితే ఎలా?
ఇబ్బందులు తప్పకుండా వస్తాయి... గుర్తుందా నీకు... ధైర్యధర్, ధైర్యశీలలు మనలను వదిలి వెళ్ళిపోవు చున్నప్పుడు కూడా మనకు ఇలానే అనిపించింది. కానీ మనం మన సమస్యలను పరిష్కరించుకొన్నామా... లేదా?
ఔను... ఇకముందు కూడా మన సమస్యలను మనమే పరిష్కరించుకోవలసి వస్తుంది. మనం ఈ రెండేళ్ళలో ఏం నేర్చుకొన్నామో అది మనవెంట ఎల్లప్పుడు ఉంటుంది. భావిజీవితంతో మనకు పనికొస్తుంది.
నాకొకటి బాగ అర్థమయింది.. సఫలీకృతులవలె మంచి పౌరులు గావడం, ఇతరులకు సహాయం చేయడం కూడా చాలాముఖ్యం.
అంతేగాక విలువల ఆధారంగా జీవించడం కూడా
ఎలాంటి సమస్య అయిన భయపడకుండా ఎదుర్కోవాలి.
ఒకసారి అపజయం ఎదురయితే అంతాముగిసినట్లు కాదు... ఎల్లప్పుడు మనం మళ్ళీ ప్రయత్నం చేయవచ్చు.
ఎవరికి తెలుసు... బహుశా సఫలీకృతులైన తర్వాత కూడా ఇలాగే ఒకరికొకరం కలుస్తు ఉందాం కొంటె తనం చేయడానికి....
అందరు నవ్వుతారు..

## సందర్భ పుస్తకాలు


1. ఆకృతులు – ఆభా భాగవత్
2. సంగీత శాస్త్ర పరిచయం – ఆనంద్ మ. గోడ్సే
3. సంగీత శాస్త్రం – డా. వసంతరావ్ రాజోపాధ్యే
4. సంగీత విశారద – వసంత్
5. 21వ శతాబ్దంలోని జీవన కౌశల్యాలపై పరిశోధన, అభివృద్ధి – శ్యామ్‌చి ఆయీ ఫౌండేషన్.
6. దేవనాగరి చిత్రాలు – విష్ణుపంత్ చించాల్‌కర్ గురూజీ
7. Discipline without tears – Rudolf Dreikurs
8. Positive Discipline – Jane Nelson
9. Superiority and social interest – Alfred Adler


## సందర్భం కోసం సంకేత స్థలాలు


1. www.safindia.org
2. http://mahacareermitra.in
3. http://ccrtindia.gov.in
4. http://ncert.nic.in
5. https://www.hindustantimes.com
6. https://www.elementsofdance.org
7. http://centurydancesport.com
8. http://www.nationalartsstandards.org
9. https://www.slideshare.net
10. www.marathiworld.com
11. http://majhamaharashtra.net
12. http://ketkardnyankosh.com


పుస్తకంలోని కొన్ని చిత్రాలు శైక్షణిక ఉపయోగానికై ఇంటర్నెట్ నుండి తీసుకొనబడినవి.

***














































- पाठ्यपुस्तक मंडळाची वैशिष्ट्यपूर्ण पाठ्येत्तर प्रकाशने.
- नामवंत लेखक, कवी, विचारवंत यांच्या साहित्याचा समावेश.
- शालेय स्तरावर पूरक वाचनासाठी उपयुक्त.

पुस्तक मागणीसाठी www.ebalbharati.in, www.balbharati.in संकेत स्थळावर भेट द्या.

**साहित्य पाठ्यपुस्तक मंडळाच्या विभागीय भांडारांमध्ये विक्रीसाठी उपलब्ध आहे.**

ebalbharati

विभागीय भांडारे संपर्क क्रमांक : पुणे - ☎ २५६५९४६५, कोल्हापूर- ☎ २४६८५७६, मुंबई (गोरेगाव) - ☎ २८७७१८४२, पनवेल - ☎ २७४६२६४६५, नाशिक - ☎ २३९१५११, औरंगाबाद - ☎ २३३२१७१, नागपूर - ☎ २५४७७१६/२५२३०७८, लातूर - ☎ २२०९३०, अमरावती - ☎ २५३०९६५

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-4.

स्व–विकास व कलारसास्वाद इयत्ता दहावी (तेलुगु)

₹ 63.00